# సింగరకొండ క్షేత్ర వైభవం



రచన :

**సందిరెడ్డి కొండలరావు**

**అఖిల్ పబ్లికేషన్స్**

కాకానిపాలెం, అద్దంకి.

# సింగరకొండ క్షేత్ర వైభవము

రచన : **సందిరెడ్డి కొండలరావు**

ప్రథమ ముద్రణ : 2005
ద్వితీయ ముద్రణ : 2006
తృతీయ ముద్రణ : 2009

ప్రతులు : 3000

వెల : 50/-

డిజైన్ & ప్రింటింగ్
**రియల్ ఇమేజ్**
యన్.వి. సురేంద్రరెడ్డి
ఏ.ఆర్.యన్. కాంప్లెక్స్,
కర్నూల్ రోడ్, ఒంగోలు.
సెల్ : 99485 17418

ప్రతులకు :
**అఖిల్ పబ్లికేషన్స్**
కాకానిపాలెం, అద్దంకి.
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్,
ఫోన్ : 9848 559 566
e-mail : gundlakamma@yahoo.com

# ముందుమాట

రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ప్రకాశం జిల్లాలోని అద్దంకి సమీపంలో వెలసిన శింగరకొండ క్షేత్రం కూడా ఒకటి. ఇది అతిప్రాచీన పుణ్యక్షేత్రంగాను గణనకెక్కింది. క్షేత్ర విశేషాల గురించి లభ్యమైన చారిత్రికాధారాలు అత్యల్పం. 'వార్త' పత్రికలో విలేఖరిగా నా పత్రికారచనా సంబంధమైన జీవితం మొదలయింది. పత్రికలో శింగరకొండ తిరునాళ్ళ సందర్భంగా వ్యాసం రాయాలని సంకల్పించి, అందుకోసం ప్రయత్నించినప్పుడు నాకు లభ్యమైన సమాచారం శూన్యం. అప్పుడే నా ప్రయత్నంలో పట్టుదలను జోడించాను. లభ్యమైన విషయాలను క్రోడీకరించి, 2005వ సం॥లో శింగరకొండ చరిత్ర గ్రంథాన్ని తొలిసారిగా ముద్రించడం జరిగింది. ఆ ప్రతులు, అదనపు సమాచారం సేకరించి ప్రచురించిన (2006 సం॥) ద్వితీయ ముద్రణ ప్రతులు అనతికాలంలోనే భక్తుల ఆదరణకు నోచుకున్నాయి.

ప్రతుల గురించి కొందరు వాకబు చేస్తున్నా మూడవ ముద్రణకు కొంతసమయం తీసుకున్నాను. సాధ్యమైనంత సమగ్ర సమాచారాన్ని పొందుపరచాలని భావించాను తెలియవచ్చినంత చారిత్రక విశేషాలను సమకూర్చుకోవడంతోబాటు క్షేత్రంలో కొలువై ఉన్న నృసింహస్వామి, ప్రసన్నాంజనేయస్వామి వార్లకు సంబంధించిన ఉత్సవాలు, సేవా అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల వివరాలను ఈ ముద్రణలో సమగ్రంగా చేర్చారు. ఆలయాభివృద్ధికై కృషి చేసిన భక్త మహాజనుల వివరాలు కూడా గ్రంథంలో పొందుపరిచాను.

ఇప్పటికీ ఈ పుస్తకం సమగ్రతకు ఆమడదూరంలోనే ఉంది. నా ప్రయత్నం కొనసాగుతూనే ఉంటుంది. నా ఈ ప్రయత్నంలో సాయం అందించిన వారు పలువురున్నారు.

నా ఈ గ్రంథంలో ప్రచురించుకొనేందుకు సందేశాలను పంపి నన్ను ఆశీర్వదించిన గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారికి, కేంద్రమానవ వనరుల శాఖా సహాయమంత్రి శ్రీమతి దగ్గుబాటి పురందరేశ్వరి గారికి, కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖా సహాయ మంత్రి శ్రీమతి పనబాక లక్ష్మీగారికి, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ గాదె వెంకటరెడ్డి గారికి, రాష్ట్ర గనులు భూగర్భ శాఖామంత్రి

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి గారికి, రాష్ట్ర సాంస్కృతిక మండలి మాజీ అధ్యక్షులు శ్రీ ధర్మవరపు సుబ్రహ్మణ్యం గారికి, అద్దంకి శాసనసభ్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి, పర్చూరు శాసనసభ్యులు శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారికి, ఒంగోలు దేవాదాయ సహాయ కమీషనర్ శ్రీ కె. శివకుమార్ గారికి, శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ ఇ. చంద్రశేఖర్ రెడ్డి గారికి, దేవస్థానం వేదపండితులు శ్రీ వంగల హరిశంకరావధాని గారికి, ఈ గ్రంథం పై సమీక్షలు అందించిన అద్దంకి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥ గాలి గుణశేఖర్ గారికి, రిటైర్డ్ ఆర్.జె.డి. డా॥ యు. దేవపాలన గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

మరియు సమాచార సేకరణలో నాకు సహకరించిన దేవస్థానం సిబ్బంది శ్రీ నలబోతుల వెంకన్నగారికి, పి.వి. రమణారావు గారికి, శ్రీనివాసరావు గారికి, నాగిరెడ్డి గారికి, అర్చకులు హనుమత్ ప్రసాద్, యస్.యస్. ఆచార్యులు గారికి పుస్తక రచనకు మొదట నాకు ప్రేరణనిచ్చిన శ్రీ యడ్లపల్లి భూషయ్య గారికి, శ్రీ బి.హెచ్. వీరారెడ్డి గారికి, వివిధ సామాజిక సత్రములబాధ్యులకు, ఇలపావులూరు సుబ్బారావు, గాడేపల్లి దివాకర్ దత్, మాదిరాజు వెంకట సుబ్బారావు, కార్టూన్లు గీసిన నా మిత్రుడు కోటపోతుల ఏడుకొండలు గారికి, నా మిత్రుడు జి. రవికుమార్, డేటా ఎంట్రీ చేసిన శివాని గ్రాఫిక్ శివపార్వతి గారికి, ఈ పుస్తకాన్ని అందంగా డిజైన్ చేసిన రియల్ ఇమేజ్ నల్లపరెడ్డి వెంకట సురేంద్రరెడ్డి గారికి, నాకు ప్రతినిత్యం తోడ్పాటును అందిస్తున్న నా అర్ధాంగి గాయత్రి మరియు ఈ పుస్తక ప్రచురణ కొరకు ప్రకటనలు ఇచ్చిన వదాన్యులకు, పాఠకులకు, ఈ మహాయజ్ఞంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నా ధన్యవాదములు తెలుపుకుంటున్నాను.

గ్రంథంలోని లోపాలను క్షమించి సహృదయంతో సూచించినట్లయితే భవిష్యత్ ముద్రణలో సవరించుకుంటానని విన్నవిస్తున్నాను. భక్తజనుల సలహాకై ప్రార్థిస్తున్నాను. విలువైన సమాచారం అందించగలిగితే సర్వదా కృతజ్ఞుడినై ఉంటాను.

నమస్సులతో...

**సందిరెడ్డి కొండలరావు**



**డా॥ వై.యస్. రాజశేఖర రెడ్డి**

**హైదరాబాదు**

**10.08.2009**

**ముఖ్యమంత్రి**
**ఆంధ్రప్రదేశ్**

## సందేశం

ప్రకాశంజిల్లా కాకానిపాలెం నుండి వెలువడే 'గుండ్లకమ్మ' మాసపత్రిక యాజమాన్యంవారు శింగరకొండలో వెలసిన శ్రీప్రసన్నాంజనేయస్వామి, శ్రీలక్ష్మీనృషింహస్వామివారి దేవస్థానముల క్షేత్రవైభవము, చరిత్ర, అభివృద్ధి, పూజావివరములు తదితర సమాచారంతో "శింగరకొండ క్షేత్రవైభవము" పేరుతో ప్రత్యేక సంచికను వెలువరిస్తున్నారని తెలిసి సంతోషిస్తున్నాను.

శింగరకొండ తిరునాళ్ల సందర్భంగా రాష్ట్రంనుండేగాకుండా పక్క రాష్ట్రాలనుండి వచ్చే అశేష భక్తజనులకు ఈ పుస్తకం ఉపయుక్తంగా వుండగలదని భావిస్తూ మీ కృషి విజయవంతమవ్వాలని ఆకాంక్షిస్తున్నాను.

(వై.ఎస్.రాజశేఖర రెడ్డి)

సందిరెడ్డి కొండలరావు,
సంపాదకులు




डी. पुरंदेश्वरी
D. PURANDESWARI

राज्य मंत्री
मानव संसाधन विकास
भारत सरकार
नई दिल्ली-110 115
MINISTER OF STATE FOR
HUMAN RESOURCE DEVELOPMENT
GOVERNMENT OF INDIA
NEW DELHI-110 115


## సందేశం

భక్తుల పాలిట కొంగు బంగారంగా, పిలిచిన పలికెడి దైవంగా మహర్షుల తపశ్శక్తులతో స్వామియే స్వయంగా ఆవిర్భవించిన క్షేత్ర మహిమలు కల్గిన దివ్య క్షేత్రం సింగరకొండ. నేను బాపట్ల పార్లమెంటు సభ్యురాలిగా గెలుపొందిన తదుపరి శ్రీ ప్రసన్నాంజనేయుని పాద చెంతన ఉన్న భవనాశి చెరువును రిజర్వాయర్‌గా మరియు పర్యాటక కేంద్రంగా రూపు దిద్దుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ 27 కోట్లు మంజూరుకు కృషి జరిగింది. "సింగరకొండ క్షేత్ర వైభవం" పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని వెలువరుస్తున్న రచయిత సందిరెడ్డి కొండలరావు గారికి అభినందనలు.

D. P.

( దగ్గుబాటి పురందరేశ్వరి )



PANABAKA LAKSHMI

MINISTER OF STATE FOR
TEXTILES & HANDLOOMS
GOVERNMENT OF INDIA
NEW DELHI - 110115

# సందేశము

సింగరకొండలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల క్షేత్ర మహిమపై ప్రత్యేక పుస్తకాన్ని వెలువరిచిన శ్రీ సందిరెడ్డి కొండలరావు గారికి అభినందనలు. నేను బాపట్ల పార్లమెంటు సభ్యురాలిగా పోటి చేసినందువల్ల శ్రీ స్వామి వార్లని దర్శించుకొనే మహద్భాగ్యం నాకు కల్గింది. శ్రీ స్వామి వార్ల ఆశీస్సులతోనే నేను పార్లమెంటు సభ్యురాలిగా గెలుపొంది మంత్రిగా బాధ్యతలు చేపట్టగలిగాను. ఈ క్షేత్ర అభివృద్ధికి నా సంపూర్ణ సహకారం అందిచగలను.

పనబాక లక్ష్మి

**BALINENI SRINIVASA REDDY (VASU)**
MINISTER FOR MINES & GEOLOGY,
HANDLOOMS & TEXTILES.

ROOM NO. 603.
6TH FLOOR, 'J' BLOCK,
A.P. SECRETARIAT,
PHONE : 040-23450579 (O)
040-23454667

HYDERABAD

DATE........................



# అభినందలు

ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, సింగరకొండలో దక్షణాభిముఖముగా వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామివారు మరియు శ్రీ లక్ష్మినరసింహస్వామి వార్ల దివ్యక్షేత్రం ప్రాముక్యత గురించి “సింగరకొండ క్షేత్రవైభవం” పేరుతో ప్రత్యేక గ్రంధాన్ని రచించిన రచయిత కొండలరావుకు అభినందనలు. ఈ గ్రంథం ద్వారా శ్రీ స్వామి వార్ల గురించి రాష్ట్ర ప్రజలందరకూ తెలుసుకొనేవిధంగా రచయిత చక్కని ప్రయోగం చేశారు. వారికి శ్రీ స్వామి వార్లు ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని కోరుకుంటూ....

బాలినేని శ్రీనివాసరెడ్డి



**GADE VENKATA REDDY**
MINISTER FOR ENDOWMENTS,
STAMPS AND REGISTRATION

Room No. 237A, D-Block,
A.P. Secretariat,
Phone : 040-23450556 (O)

HYDERABAD.

Date 24.08.09

## సందేశం

అఖిల్ పబ్లికేషన్స్ వారు "గుండ్లకమ్మ" మాస పత్రిక ద్వారా ప్రకాశం జిల్లా శింగరకొండలో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి మరియు శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వార్ల దివ్యక్షేత్ర వైభవమును ఆలయాల చరిత్ర, అభివృద్ధి పూజా వివరాలతో ప్రత్యేక పుస్తకంగా "శింగరకొండ క్షేత్ర వైభవము" పేరుతో శింగరకొండ తిరునాళ్ళ సంధర్భముగా ప్రచురించు చున్నారని తెలిసి మిక్కిలి సంతోషించుచున్నాను.

ఈ ప్రత్యేక సంచిక ద్వార ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యావన్మంది భక్తజనకోటికి శింగరకొండ క్షేత్ర మహిమను, వైభవాన్ని తెలుసుకొనే అవకాశము కల్పించుతున్న అఖిల్ పబ్లికేషన్ వారి యొక్క కృషి కడు అభినందనీయం. వీరి ప్రయత్నం సఫలీకృతం కావాలని అకాంక్షించు చున్నాను.

(గాదె వెంకట రెడ్డి)
24.8.2009.

టు :
ఎస్. కొండల రావు,
ఎడిటర్ & పబ్లిషర్,
గుండ్లకమ్మ మాస పత్రిక




**GOTTIPATI RAVIKUMAR (BUJJI)**
M.L.A.,
*224-ADDANKI Assembly Constituency*
Prakasam Dt.


Date : ..............................

## సందేశం

ఆంధ్రప్రదేశ్ లో గల ప్రఖ్యాత పుణ్య క్షేత్రాల్లో సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం ఒకటిగా విరాజిల్లుతున్నది. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆశీస్సులతో నేను శాసన సభ్యునిగా గెలిచిందని వెంటనే, ఆ క్షేత్రం అభివృద్ధి కొరకు టూరిజం వారి సహకారంతో భవనాసి చెరువులో శ్రీ ప్రసన్నాంజనేయుని విగ్రహం ఏర్పాటు, ఆధ్యాత్మికంగా, పర్యాటక క్షేత్రంగా తీర్చి దిద్దుటకు ప్రతిపాదించబడినది. ఈ క్షేత్ర విభవం పై ప్రత్యేక పుస్తకం "సింగరకొండ క్షేత్ర విభవం" రచించిన రచయిత శ్రీ సందిరెడ్డి కొండలరావు గారికి అభినందనలు

(గొట్టిపాటి రవికుమార్)


H.No. 5-13b, Pandaripuram, Chilakaluripet, Guntur District.




Dr. DAGGUBATI VENKATESWARA RAO
M.L.A
PARCHURU, PRAKASAM DIST

Plot No.65, Road No. 13,
8-2-674 2/B/4/29, Banjara Hills,
Hyderabad - 500 034 (AP),
✆ : 040-23398204, 08594-242434
Fax : 040-23394959


सत्यमेव जयते

ఈ ప్రాంతమందు శ్రీ శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి వారి క్షేత్రస్థానము అతిపురాతనము మరియు విశిష్ట ప్రాశస్త్యము కలిగినటువంటి క్షేత్రము. భక్తులకు కొంగు బంగారమైన ఈ క్షేత్రమహాత్మ్యమును వివరంగా తెలియజేయుచూ ఈ పుస్తక ప్రచురణ చేయుట అత్యంత ముదావహము.

గ్రంథకర్త శ్రీ సందిరెడ్డి కొండలరావు గారికి నా హృదయపూర్వక అభినందనలు

జై శ్రీ ఆంజనేయం

(సంతకం)
(దగ్గుబాటి వెంకటేశ్వరరావు)
శాసనసభ్యులు - పర్చూరు



**శ్రీ వై.వి. సుబ్బారెడ్డి**
**జూబ్లీహిల్స్, హైదరాబాద్.**

## అభినందలు

నాకు అత్యంత ఇష్టదైవములైన శ్రీ ప్రసన్నాంజనేయస్వామి మరియు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను గురించి "సింగరకొండ క్షేత్ర వైభవం" పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని రచించిన సీనియర్ జర్నలిస్ట్ శ్రీ సందిరెడ్డి కొండలరావు గారి అన్వేషణ, పరిశోధనా పఠిమను అందరూ శ్లాఘించవలసిందే. ఇందులో నాటి రాజులకాలం నుండి నేటి వరకు సింగరకొండ క్షేత్ర చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యాటక వైభవాన్ని గురించి ఎంతో విలువైన సమాచారాన్ని అందించారు.

రచయిత కొండలరావు ఈ క్షేత్రంపై వున్న భక్తి భావంతో ఎంతో విలువైన సమయాన్ని వెచ్చించి రానున్న తరాలవారికి కూడా శింగరకొండ క్షేత్ర వైభవాన్ని ఆవిష్కరించారు.

(వై. వి. సుబ్బారెడ్డి)




**డా॥ ధర్మవరపు సుబ్రహ్మణ్యం**
అధ్యక్షులు
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
కళాభవన్, హైదరాబాద్ - 500 004
ఫోన్ : (ఆ) +91-40-2321 4603
ఫ్యాక్స్ : (ఆ) +91-40-2321 4603

**Dr. Dharmavarapu Subrahmanyam**
Chairman
**Andhra Pradesh State Cultural Council**
Government of Andhra Pradesh
Kalabhavan, Hyderabad - 500 004
Ph : (O) +91-40-2321 4603
Fax : (O) +91-40-2321 4603


భక్తుల అభిష్టాలను తీరుస్తూ, హనుమంతుడు కొలువు తీరి ఉన్న ఈ క్షేత్రం గొప్ప హనుమత్ క్షేత్రంగా పేరుగాంచి ప్రజలలో సాటిలేని భక్తిని ఆధ్యాత్మిక ప్రవృత్తిని పెంపొందించే పవిత్ర పుణ్యక్షేత్రమైన సింగరకొండ గురించి "సింగరకొండ క్షేత్ర వైభవము" పేరుతో ప్రత్యేక గ్రంథాన్ని తీసుకు వచ్చిన రచయిత శ్రీ సందిరెడ్డి కొండలరావుకు ప్రత్యేక అభినందనలు.

భవదీయుడు,

(డా. ధర్మవరపు సుబ్రహ్మణ్యం)



# కె. శివకుమార్
సహాయకమీషనర్

దేవాదాయ శాఖ
రంగారాయుడు చెరువు వద్ద,
ఒంగోలు.

---

## సందేశము

ప్రకాశం జిల్లా అద్దంకి మండలం శింగరకొండ గ్రామములో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి మరియు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానముల ప్రత్యేకతను గురించి భక్తాగ్రేసరులకు, పామరులకు కూడా విశదముగా తెలియజేయు "సింగరకొండ క్షేత్ర సంకల్పంలో ఆలశ్రద్ధం వైభవం" అను గ్రంథమును ప్రచురించుటకు సాహసించిన వీరి కృషి ఎంతో అభినందనీయము. వీరి కృషికి, మా యొక్క ప్రయత్నమును,

సర్వదా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు ఆశీస్సులు ఉండగలవని వారిని ప్రార్థిస్తూ రచయిత వలసినదిగా శ్రీ సందిరెడ్డి కొండలరావు గారికి నా అభినందనలు.

కె. శివకుమార్

కె. శివకుమార్
సహాయ కమీషనరు.



ఫోన్ : 08593 - 223319

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానము

## సింగరకొండ,

చక్రాయపాలెం పోస్టు, అద్దంకి (మం), ప్రకాశం జిల్లా. పిన్ - 523 201.

లేఖ నెం. / / తేది. ..........................

<u>అభినందనలు</u>

శ్రీ సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి వారిని గూర్చిన సమగ్ర చరిత్ర శ్రీ యస్. కొండలరావుగారు ఎంతో శ్రమ కోర్చి వ్యయప్రయాసలతో, ఎందరెందరినో సంప్రదించి ఈ రూపములో వెలువరించటం ఎంతో ముదావహమయిన విషయము. ఈ పుస్తకము చదివిన వారందరికీ శ్రీ స్వామి వారి మరియు క్షేత్రమహాత్మ్యము చక్కగా తెలియగలదు. ఇంకనూ ఈ క్షేత్రానికి సంబంధించిన సమాచారమంతా ఈ పుస్తకంలో క్రోడీకరించటం వలన భక్తులు, సందర్శనాభిలాషులు మొ॥ వారికి ఎంతో ఉపయుక్తంగా ఉన్నది. ఈ రకంగా తమ సేవలందించిన శ్రీ యస్. కొండలరావు గారికి శ్రీ ఆంజనేయ స్వామి వారు చిరాయురారోగ్య ఐశ్వర్యభాగ్యములనిచ్చి సదాకాపాడు చుండగలందులకు ప్రార్థిస్తున్నాను.

**(ఈమని చంద్రశేఖరరెడ్డి)**
సహాయకమీషనరు మరియు
కార్యనిర్వహణాధికారి
శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానము,
సింగరకొండ.

నమామి ... మాతరం

వంగపల్లి శంకర వర్ధి
వేదపారాయణదార్

ఫోన్ : 08593 - 223319

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానము

సింగరకొండ,

చక్రాయపాలెం పోస్టు, అద్దంకి (మం), ప్రకాశం జిల్లా. పిన్ - 523 201.

లేఖ నెం. / /  తేది. 26 - 7 - 2009

## శుభకాంక్ష సందేశము

దక్షిణ భారతదేశములో ప్రముఖ
ఆంజనేయ క్షేత్రముగా దక్షిణ భారతము
ముగా నుండి, నెల్లూరు జిల్లా ...
... స్వామి ఉత్తర ...
దర్శనం పవిత్ర ...
ఉద్భవించిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి
సాక్షాత్ ... మహిమాన్విత ...
సింగరకొండ క్షేత్ర ... ప్రచురించు
... సంపూర్ణ ...
భక్తులకు ... విపుల
ముగా ... ప్రచారము చేస్తు
శ్రీ ప్రసన్నాంజనేయుని సంపూర్ణ అనుగ్రహం
పొందుతున్నారు కనుక శ్రీ సందిరెడ్డి కొండలరావు
శ్రీ ప్రసన్నాంజనేయుని కటాక్ష వీక్షణం పొంది
... వుండగలరని ఆశీర్వదిస్తూ ... భక్తి
... గ్రంథరాజమును చదివి భక్తులు
... ఆశీర్వదిస్తు

వంగపల్లి శంకర వర్ధి
వేదపారాయణదార్

# డా॥ గాలిగుణశేఖర్

ప్రిన్సిపల్,

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అద్దంకి.




## వాస్తవగ్రంధరూపాన్ని సంతరించుకుంది

ప్రఖ్యాత పుణ్యక్షేత్రం సింగరకొండ ప్రాముఖ్యతను వివరించే గ్రంధం ఇది. రచయిత శ్రీ సందిరెడ్డి కొండలరావు. ఈ రచనకు ప్రేరణ ఆయన పత్రికారచనా వ్యాసంగం. పత్రికా రచనలో విశ్లేషణాత్మక, వివరణాత్మక, పరిశోధనాత్మక ధోరణులు ఆ అనుభవ కారణంగానే చారిత్రికాధారాలు మృగ్యమైనా సింగరకొండ చరిత్రను వీలైనంతమేరకు విస్తృతంగా చెప్పడానికి ప్రయత్నించారు. ఆ ప్రయత్నంలో అందుబాటులో ఉన్న వివరాలను సేకరించి, ప్రచారంలో ఉన్న కథలను పేర్కొని సఫలీకృతులయ్యారు.

లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం, సింగరకొండ నరసింహాద్రి జన వ్యవహారంలో సింగరకొండగా వ్యాప్తి చెంది ఉండవచ్చు. కాని చరిత్రకందినంతమేర సంస్కృత నామ వ్యవహారం కన్పించడం లేదు. రచయిత పేర్కొన్నట్లు సింగనకొండ పిదప సింగరకొండగానే విస్తృతంగా వ్యవహరింపబడుతున్నది.

'శ్రీకృష్ణ లీలా తరంగాల'ను అనుగ్రహించిన సద్గురు శ్రీ నారాయణ తీర్థుల వారు తమకు కలిగిన పరిణామ శూలవ్యాధి నివారణార్థం ఈ క్షేత్రానికి విచ్చేసినట్లు ప్రతీతి. సింగరకొండలో కొంతకాలం నివసించి అక్కడి గుండికా (గుండ్లకమ్మ)నదీతీరంలోని నృసింహస్వామికి ప్రదక్షిణలు చేస్తూ తపస్సు చేసినప్పుడు ఆయన శూలవ్యాధి నయమయింది. ఆ సమయంలో సింగరకొండ ప్రాంత పరిసరాలలో నివసించిన 60 గ్రామాల వారికి 'శ్రీకృష్ణ లీలాతరంగాలను' బోధించారట. నారాయణ తీర్థుల వారి కాలం 17వ శతాబ్ధపు పూర్వార్థం అని పలువురి అభిప్రాయం. రెడ్డిరాజుల పాలనకు పూర్వం నుంచి కూడా నరసింహస్వామి క్షేత్రం ప్రసిద్ధిచెందినట్లు, అగస్త్యుడు సైతం స్వామి అనుగ్రహం పొందినట్లు జనశ్రుతి. పై అంశాలన్నీ క్షేత్ర ప్రాచీనతను

తెలియజేస్తున్నది.

లక్ష్మీ నరసింహస్వామి క్షేత్ర స్వామి అయినా ప్రముఖంగా నేడు ఆరాధింబడుతూ, భక్తుల పాలిట రక్షకునిగా, అభీష్ట ఫల ప్రధాతగా కీర్తిగాంచిన దేవుడు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి పరమ భగవతోత్తముడైన ఆంజనేయుడు పూజింపబడటం భక్తుల ఆజ్ఞను జవదాటని ఆ పరమేశ్వరుడికీ ఆనందమే కదా!

శిం(సిం)గరకొండ చరిత్రను గ్రంథ రూపంలో ఆవిష్కరించిన ఏకైక రచయిత శ్రీ కొండలరావు. నాలుగేళ్ళలోపే ఈ గ్రంధం మూడు ముద్రణలకు నోచుకోవడం విశేషం తొలి ముద్రణలో పొందుపరచిన సమాచారంలో తృప్తి పడక, మలి ముద్రణలతో సేకరించిన వివరాలనన్నింటినీ రచయిత సముచితంగా గ్రంథస్థం చేశారు. లభ్యమైన చారిత్రక విషయాలతోబాటు, అనుశ్రుతంగా వస్తున్న గాధలను క్రమపద్ధతిలో విపులీకరించారు. ఆలయంలో జరిగే నిత్యపూజా కార్యక్రమాలు, ఆర్జిత సేవలు వాటి సంబంధిత రుసుముల వివరాలు రచయిత పూర్తిగా అందించడం అభినందనీయం. ఆలయానికి విశేష సేవలందించిన అభివృద్ధికి తోడ్పడిన పెద్దలను పేర్కొనడం, వారి చిత్రాలను ముద్రించడం ముదావహం.

తొలి రెండు ముద్రణల వలెనే మూడవ ముద్రణ కూడా భక్తుల ఆదరాభిమానాలను చూరగొనడంలో ఎటువంటి సందేశం లేదు. వాటి కంటె మూడవ ముద్రణ అందాన్ని, వాస్తవ గ్రంథరూపాన్ని సంతరించుకుంది. ఆసక్తి గల యువకులు కనుక మున్ముందు కూడా తమ పరిశోధనను కొనసాగించి, సమగ్రత కోసం ప్రయత్నించగలరని ఆశిస్తున్నాను. శ్రీ ప్రసన్నాంజనేయస్వామి అనుగ్రహం వారికి సర్వదా ఉండాలని ప్రార్థిస్తున్నాను. 'గుండ్లకమ్మ' పత్రిక ప్రచురణకర్తగా, పత్రికారచనా పాటవంలో పరిణతికై నిరంతరకృషి సలపగలరని ఆకాంక్షిస్తున్నాను.

## డా॥ యు.దేవపాలన
రిటైర్డ్ ఆర్.జె.డి., అద్దంకి.




# అక్షరదర్పణంలో సింగరకొండ క్షేత్రం

'గుండ్లకమ్మ' నదీ తీరాన, పచ్చని పంట పొలాల పైరగాలుల మధ్య రూపుదిద్దుకొన్నది. అద్దంకి సీమ చారిత్రక నేపథ్యంతో, సాంస్కృతిక వారసత్వానికి కాణాచియై, పలుదేవాలయాలు, విభిన్న సంస్కృతులు, కవులు, కళాకారులకు నిలయమై దినదిన ప్రవర్ధమానమౌతున్న పట్టణం అద్దంకి. ఈ అద్దంకికి 5 కి.మీ. (వాయువ్య) దూరంలో సింగరకొండలో వెలసిన ప్రసన్నాంజనేయస్వామి కొండపై ఉగ్రనరసింహస్వామి సర్వధా, ప్రజలకు అభయహస్తాన్నిచ్చి కాపాడే దివ్యమూర్తులు. ముఖ్యంగా ప్రసన్నాంజనేయస్వామి క్షేత్రాన్ని గురించి తెలిపే చక్కని ప్రయత్నమే' 'ఈ గ్రంథం. ఒక్కమాటలో చెప్పాలంటే అక్షరం అనే చిన్న అద్దంలో సింగరకొండను చూపినాడు కొండలరావు. ఈ గ్రంథం మూడవ ముద్రణకు రావడం అభినందనీయం.

ఈ క్షేత్రంలో ఆయా సందర్భాల్లో వివిధ మహిమాన్విత సంఘటనలు తెలుపబడ్డాయి. రోగగ్రస్థులు, నిస్సంతులు, నిరుద్యోగులు స్వామి దయతో ఫలసిద్ధి పొందిన ఈ చిన్న క్షేత్రానికి తరతరాలుగ వస్తూ భక్తిపూరిత సేవలు, మొక్కుబళ్ళు తీర్చుకొనే గ్రామాల వివరాలున్నాయి.

ఈ గ్రంథానికి తమ అమూల్య సందేశాలనిచ్చి ప్రోత్సహించిన పెద్దలు శ్రీ వై.యస్.రాజశేఖర రెడ్డి, కేంద్రమంత్రులు శ్రీమతి పురంధరేశ్వరి, శ్రీమతి పనబాక లక్ష్మీ, శాసనసభ్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్, ఇతర అధికార, అనధికార ప్రముఖులు కొండలుకి ఇచ్చిన ప్రోత్సాహమే అతనికి కొండంత అండ. ఈ క్షేత్రాన్ని సందర్శించిన ప్రముఖులు వ్యక్తపరచిన అభిప్రాయాలును పొందుపరచడం క్షేత్ర యాజమాన్యాన్ని మరింత కొనియాడటమే.

క్రొత్తగ దర్శించుకొనే భక్తులను చేయిపట్టుకొని చూపించే విధంగా వివరాలున్నాయి. వివిధ సేవలు, ఆలయ వేళలు, ప్రసాదాలు, వార్షికోత్సవ సందర్భాలు, వీటికి రుసుములు పైగా ఇంటర్‌నెట్ సమాచారం.

పాలకమండలి ఛైర్మన్లుగా క్షేత్రాభివృద్ధికి పాటుబడిన కీ॥శే॥ మట్టుపల్లి నాగేశ్వరరావు గారి లాంటి వారి సేవలను ప్రస్తుతించడం జరిగింది. శ్రీ మట్టుపల్లి వారి హయాంలో నిర్మితమైన ప్రాకారముఖమంటపం, ధ్వజస్తంభ, దక్షిణ ఉత్తరరాజగోపురాలు నేటికీ తరువాతి తరముల వారికి ఆదర్శం కాదా! అలాగే శ్రీయుత వీరారెడ్డి, యడవల్లి భూషయ్య, శ్రీమతి నాగమణి గారి పేర్లు తరువాత వచ్చే పాలనాధికారులకు మార్గనిర్దేశం కాదా!


చిన్న అటెండర్లు మొదలుకొని మంగళవాద్యకారులు, ప్రసిద్ధ వేదపండితులు శ్రీవంగల హరిశంకావధాని, అర్చకులు ఈ గ్రంథంలో సముచిత స్థానాన్ని అలంకరించారు. క్షేత్రానికి సంబంధించి పలు చాయాచిత్రాలు ఎంతో ఆకర్షవంతంగ ఉన్నాయి.

శ్రీ నరసింహస్వామి క్షేత్రాన్ని గురించి కూడ క్లుప్తంగ ఉన్నా సముచిత సమాచారం ఉన్నది. ఆళ్వారుల విశేషాలు పొందుపరచడం శ్లాఘనీయం.

కృషికి, పట్టుదలకు, తెలుసుకోవాలనే తపనకు మారుపేరైన శ్రీ కొండలరావు చిన్న వయస్సులోనే 'మాతంగి' వ్యవస్థను గురించి వ్రాసిన వ్యాసానికి బహుప్రశంసలను పొందినాడు. అప్పటి నుండి అద్దంకిసీమ దరిమిలా గుండ్లకమ్మ పత్రికాధిపతిగ అనుభవాన్ని గడించినవాడు.

ఈ గ్రంథం మీ అందరి ఆదరాభిమానాలతో మరెన్నో ముద్రణలు పొందాలని ఈ రచయితకు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షిస్తూ..

# సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి చరిత్ర



ఆంధ్రదేశాన గల ప్రఖ్యాత పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా అద్దంకి మండలం శింగరకొండలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దివ్యక్షేత్రం విరాజిల్లుతున్నది. భక్తులపాలిట కొంగుబంగారంగా పిలిచిన పలికెడి దైవంగా మహర్షుల తపస్సు శక్తులతో స్వామియే స్వయంగా ఆవిర్భవించి క్షేత్ర మహిమలు కలిగిన దివ్యక్షేత్రం సింగరకొండ. కొండకోనలతో ప్రకృతి రమణీయతకు దర్పణం పడుతూ స్వామి వారి పాదచెంతన వున్న పవిత్ర భవనాశీ తటాకం చూసేవారికి చూడ ముచ్చట కలుగుతుంది.

ఈ దేవస్థానానికి సంబంధించిన చారిత్రక ఆధారాలు అంతగా లభించక పోయినప్పటికీ ఆలయ గరుడ స్తంభంపై క్రీ.శ. 1443 చెక్కబడిన శిలాశాసనం ను బట్టి ఈ ప్రాంతమంతయూ దేవరాయలనే ప్రభువు పరిపాలించినట్లు తెలుస్తుంది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి నెలవై ఉభయ దేవతా క్షేత్రమైన శింగరకొండ క్షేత్రంలో నరసింహుడే ప్రధాన దైవమని తెలుస్తున్నది. పేరు వినగానే నరసింహ క్షేత్రంగా భావన కలిగే ఈ క్షేత్రం శాసన, సాహిత్యాలలో ఎక్కడైనా సింహగిరి గా చెప్పబడిందో లేదో తెలియదు కానీ మొదట "సింగనకొండ" గా పిలువబడే ఈ క్షేత్రం కాలక్రమంలో "సింగరకొండ" గా మారి ఉండవచ్చు. ప్రధానంగా నరశింహ క్షేత్రమైనప్పటికీ కొన్ని శతాబ్దాలుగా నెలకొని భక్తుల అభీష్టాలను తీరుస్తున్న హనుమంతుడు కొలువుతీరి వున్న



ఈ క్షేత్రం గొప్ప హనుమక్షేత్రంగా పేరుగాంచింది. ప్రజలలో సాటిలేని భక్తిని ఆధ్యాత్మిక ప్రవృత్తిని పెంపొందించే పవిత్రక్షేత్రంగా విరాజిల్లుతుంది.

ఆంధ్రదేశంలోనే దక్షిణ ముఖంగా వుండే ప్రసన్నాంజనేయ దేవస్థానం ఇది. దేవతలు, మానవులచే తనే కాకుండా స్వయంభువుగా యిచ్చట అవతరించి భక్తుల అభీష్టాలు నెరవేరుస్తూ, నిత్యాభిషిక్తుడై, నిత్య వేదపారాయణాదులతో త్రికాలార్చన విశేషంగా అందుకుంటూ కొలువై ఉన్న స్వామి. ఆ అర్చనలు

**1) మూల వరుల అభిషేకం**

**2) మాధ్యాహ్నిక మహానైవేద్య పంచహారతులు**

**3) ప్రదోషకాలార్చన.**

చతుర్వేద మహాభారత, రామాయణ భాగవతాదులతో, నిత్యపరాకులతో, ఆధ్యాత్మిక భగవత్సంకీర్తనలతో ప్రసన్నాంజనేయ సన్నిధిలలో సంవత్సరానికి వేల సంఖ్యలో వివాహాదులు, నిత్యనాగవల్లీ దళార్చనలతో పొంగలి (పాయసాన్నం) గుడాన్నంతో స్వామి వారి సేవా కైకంర్యాలు జరుగుతూ, నిత్య కళ్యాణంగా విరాజిల్లుతూ ఆ ప్రసన్నాంజనేయ స్వామి ప్రసన్న వీక్షణాలతో భక్తులు తృప్తి చెందుచున్నారు.

ఒకసారి స్వామివారిని సేవించిన భక్తుడు ఆ చల్లని కరుణా కటాక్షవీక్షణలకు

పునఃదర్శన భాగ్యము కొరకు వచ్చుచూ ఈ క్షేత్రము గురించి పెద్దల వల్ల పరంపరగా తెలిసికొన్న కొన్ని విషయములను తెలుసుకుందాము.

1896 వ సంవత్సరంలో అప్పుడు శింగరకొండ మీద ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం కొండ మీద కొలువై మెట్ల మార్గంలో శనివారం శ్రీ స్వామి వారికి భక్తులచే పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రాచీన కాలంనుండి ఈ నృసింహ



స్వామిని వేంచేసి వుండుట విశేషముగా ఉత్తర, తూర్పు ద్వారములతో శ్రీ లక్ష్మీ అమ్మవారికి వామ భాగంలో నుండి ఆ నృసింహ స్వామిని దర్శించి, స్వామి వారికి కృపా కటాక్షాలను పొంది, శ్రీ అగస్త్యమహాముని సమీపంలో గుండికా నదిలో స్నానమాచరించి ఆ నదీ తీరంలో ఉన్న ఈశ్వరుని దర్శించి గుహ మార్గంలో సింగరాద్రి లో తపస్సు చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం పొందినట్లు తెలుస్తూన్నది. ఈ దేవస్థాన నిర్వహణకోసం మాన్యాలు అద్దంకి రెడ్డిరాజులు, చోళరాజులు శ్రీ కృష్ణదేవరాయలు మొదలగు వారు వారి పరిపాలనలో యిచ్చినట్లు శిలాశాసనాల ద్వారా తెలిస్తున్నది. వైష్ణవ క్షేత్రానికి వుండవలసిన ఆళ్వార్లు, (అష్టసంఖ్యలు) బలిపీఠాలతో కూడిన దివ్యక్షేత్ర పాలకుడిగా ఉండి ఈ క్షేత్రంలో

అప్పటికే ఉన్న ధ్వజస్తంభం శిధిలమై ఉన్నది. ఆ సమయంలో ఈ ప్రాంత ప్రజలు, భక్తులు ఆంధ్రదేశంలోనే లక్ష్మీనరసింహ ఉపాసాపరులు, వేద శాస్త్ర ఆగమ విద్వాంసులు, గృహ ప్రాంగణంలో శ్రీ నృసింహ స్వామిని ప్రతిష్టించుకొని నిత్యదేవతార్చన చేసే మహానీయులు శ్రీ మద్దంకి తాతాచార్యులు (తక్కెళ్ళపాడు) అయ్యంగారిగా ప్రసిద్దినొందిన, వీరి ప్రియమైన నృసింహునకు పునఃధ్వజదండ ప్రతిష్ఠాముహూర్తం నిర్ణయించి ఆ యంత్ర రజత, సువర్ణ యంత్రాలకు నృసింహ మూల మంత్రంతో అక్షరలక్షల జపమొనర్చి ధారాదత్తం



1930 ప్రాంతంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానం

చేసి వీరి ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రతిష్ఠ శుభముహూర్త సమయంలో అప్పటికి కొండ ఉత్తర భాగంలో నాగజెముడు గుట్టలతో, పిచ్చి ముళ్ళ చెట్లతో నిండిన చిట్టడవి మధ్యలో ఒక మహాపురుషుడు, సింధూర వర్ణంతో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి హారతి ఇస్తున్నపుడు కొండపై నున్న భక్తులు ధ్వజదండ ప్రతిష్టా కార్యక్రమంలో నిమగ్నమై, కొంతమంది ఆ దృశ్యాన్ని చూసి వడివడిగా పరుగెత్తి వచ్చి చూడగా మహాపురుషుడు అంతర్ధానమయ్యాడు. ఎదురుగా అంజలి రూపంలో ప్రసన్నాంజనేయ స్వామి చూసి తన్మయత్వం పొంది ఈ విషయాన్ని నలుదిశలా వ్యాపింపచేశారు.

సింగరకొండ దిగువ భాగంలో ఆంజనేయస్వామి వెలిసినట్లుగా తెలుసుకొని భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి ఆ దివ్యమూర్తిని దర్శించి పునీతులయ్యారు. ఒక

దివ్య ముహూర్త శుభసమయంలో శ్రీ లక్ష్మీ నరసింహ క్షేత్రంలో రామభక్తుడైన ఆంజనేయస్వామి ఈ విధంగా అవతరించి భక్తుల పాలిట కల్పవృక్షమై వారి, వారి కోర్కెలు నెరవేరుస్తూ దర్శించినవారికి చల్లని చూపులతో అనుగ్రహిస్తూ ఉండగా సమీప గ్రామస్థురాలైన ఆదెమ్మ అనే భక్తురాలు శ్రీ స్వామి వారిని దర్శించి పుట్టుకతో చూపులేని వారి మనువడిని అచ్చటికి తీసుకొని వచ్చి శ్రీ స్వామి వారి వద్ద ప్రతి నిత్యం ప్రదక్షిణ చేయించి స్వామి వారి సన్నిధిలో 11 సంవత్సరాలు ఉన్న తరువాత ఆ పిల్లవానికి చూపు రాగా మొట్టమొదటగా అచ్చట ఆమె ఒక సత్రం కట్టించినట్లు తెలుస్తున్నది.



1960 ప్రాంతంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానం

ఈ పదకొండు సంవత్సరాల కాలంలో పరిసర ప్రాంతం లోని కలవకూరు, గోపాలపురం, చక్రాయపాలెం, శింగరకొండపాలెం, అద్దంకి, కంభంపాడు, బొమ్మనంపాడు, వెంపరాల గ్రామములలోని భక్తులు స్వామి వారిని సేవించిన భక్తులకు దాహం తీరుస్తూ, పశువుల కాపరులకు పెద్ద పెద్ద బానలతో నీరు నిల్వ చేసి మంచినీటి వసతి కల్పించారు. శ్రీ స్వామి వారు వెలసిన నాటి నుండి నిత్యం క్రమం తప్పకుండా స్థల శుద్ధి ఆవుపేడతో కళ్ళాపి చల్లి చక్కని ముగ్గులు వేసేదని పరిసరములను పరిశుభ్రంగా ఉంచేదని తెలుస్తుంది. ఆ రోజులలో పరిసర ప్రాంతాలకు కూడలి అయిన శ్రీ స్వామి వద్ద చుట్టు ప్రక్కల గ్రామాలలో చోరులు తాము దొంగిలించిన వస్తువుల భాగపంపిణీ చేసుకునే వారని, వారిలో

భేదాభిప్రాయములు వచ్చినప్పుడు ఈమెను తీర్పు అడిగేవారని ఆమె వారికి ఈ పాపపు పనులు మానుకొని సక్రమ మార్గంలో ఉండమని చెప్పేదని ఒక చోరుడు మనస్సు మార్చుకొని తన వద్ద ఉన్న ద్రవ్యంతో పరిసర ప్రాంతములన్ని శుభ్రం చేసి జ్ఞానం పొంది స్వామి వారి భక్తునిగా శేష జీవితాన్ని అక్కడే గడిపేవాడని ఈ భక్తురాలి సలహా మీద ఒక బావి త్రవ్వించి, బాటసారులకు, భక్తులకు మంచినీరు లభ్యమయ్యేట్టు చేసినాడు. ఇప్పటికీ చిన్నబావిగా పేరు పొందిన కొండ దిగువ భాగాన గల మొట్టమొదటి బావి ఇదే. కాల క్రమంలో స్వామి వారి ఈశాన్య భాగంలో ఒక బావి ప్రకార మండపమునకు ఈశాన్య భాగంలో మరి ఒక్క బావి, స్వామి వారికి ఉత్తర భాగాన ప్రస్తుతం భవనాశిచెరువుతో ఉన్న రెండు బావులు భక్తుల సహాయంతో త్రవ్వించారు.

(1896) నుండి స్వామి వెలసిన నాటి నుండి విశేషంగా శని, మంగళ, ఆదివారాలలో భక్తులే స్వయంగా స్వామి వారిని తాకి అభిషేక, ఆకుపూజలు జరుపుకొనేవారు. దీర్ఘ రోగులు, సంతానార్థులు, భూతపిశాచ (దయ్యం) భయపీడితులు స్వామి వారి వద్ద మండల దీక్ష (40 రోజులు) తో ప్రతినిత్యం భవనాశి తటాకంలో స్నానమాచరించి ఒక్కపూట భోజన నియమాదులతో ప్రదక్షిణ చేసి  దీక్ష పూర్తి చేసికొని పూజచేయించుకొని విముక్తులై సంతోషంగా వెళ్ళేవారు. 1896 వ సంవత్సరం నుండి 1916 సంవత్సరం వరకు స్వామి వారికి ఏ విధమైన ఆచ్ఛాదన లేదు. 1916న అప్పటి బ్రిటీష్ వారి హయాంలో ఇచ్చట పూర్వం నుండి భవనాశి అనే నది ఉండేదని పరిసర పర్వత ప్రాంతమందలి వర్షపునీరు సమీపాన గల గుండికా నదిలోనికి నీరు వృథాగా పోతున్నదని పరిశీలించి ఒక తటాకం నిర్మించాలని సంకల్పించారు. ఆ తటాక నిర్మాణం కాంట్రాక్టు విజయవాడ నివాసి అయిన కమ్యూనిస్టు భావాలు గల నాస్తికునికి లభించింది.

1916 మే నెల నుండి చెరువు నిర్మాణం పనులు ప్రారంభమయింది. తొలి రోజు కూలీల సలహా మేరకు శ్రీ స్వామి వారి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించటానికికు మొదట తిరస్కరించినా, తదుపరి శ్రీ స్వామి వారి దివ్య రూపాన్ని దర్శించి నాకు ఈ కాంట్రాక్టులో అనుకున్న మేర లబ్ధిపొందిన యెడల నీకు నీడ ఏర్పాటు చేస్తానని మనసులో సంకల్పించుకున్నాడు. ఆ రోజు నుండి సుమారు 200 మంది కూలీలతో రెండు సంవత్సరాలపాటు  పని చేయించి తటాక నిర్మాణం పూర్తి చేశారు. ఆ శ్రామికులు స్వామి వారి పరిసర ప్రాంతాలలో తాత్కాలిక నివాసం ఏర్పాటుచేసుకొని ప్రతినిత్యం స్వామి

వారికి జరుపు భజన సంకీర్తనలతో పాలుపంచుకొని స్వామి యందు అచంచల భక్తి విశ్వాసాలతో ఉన్నారు.


ఆ నిర్మాణ కాలంలో ఎలాంటి యంత్ర పరికరాలు లేకపోయినా వాతావరణ అవరోధాలు వచ్చినా అతను అనుకున్న దానికన్నా తక్కువ కాలంలో తటాక నిర్మాణం పూర్తి చేసి లాభం చేకూర్చుకొని ముందు అనుకున్నట్లుగా తటాక నిర్మాణం పూర్తి అయిన వెంటనే ఆ శ్రామికులు, కాంట్రాక్టర్ ఎంతో ఉత్సాహంతో ఆ కాలంలో మాచర్ల ప్రాంతంలో లభ్యమైన 8+4 నాపరాళ్ళతో గోడలుగా అదే సైజురాళ్ళతో పై కప్పుగా జాయింట్లతో చెరువులో లభ్యమైన బంకమట్టితో దేవాలయ రూపం తెచ్చి తమ భక్తిని, కృతజ్ఞతను చాటుకున్నారు.

కాలక్రమంలో శ్రీ స్వామి వారి అనుగ్రహం పొందిన భక్తుల ద్వారా దశదిశలుగా వారు మరియు మొదలగువారు ఈ క్షేత్రాభివృద్ధికి తోడ్పడుచూ ఆనాటి రాజధాని చెన్నపట్నంకు వెళ్ళి రెవిన్యూ రికార్డులను పరిశీలించి రికార్డులలో లక్ష్మీనరసింహ నిర్మాణ వివరము లభ్యము కాక తిరిగి వచ్చినారు.

1960 ప్రాంతంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ దేవాలయాలను ప్రభుత్వ ఆధీనంలోనికి చేర్చుకొని కార్యనిర్వాహణాధికారి పరిపాలనలోనికి వచ్చింది. అప్పటికే కొన్ని వందల సంవత్సరాల నుండికొండపై దేవాలయంలో భాగవతుల వారు పాంచరాత్ర ఆగమంతో పూజా కైంకర్యాలను జరిపేవారు. 1980 వరకు ఒక శనివారం మాత్రమే మానవుల పూజ మహానైవేద్యం జరుగుచుండేది.

దిగువ భాగంలో ప్రసన్నాంజనేయ స్వామికి సుమారు 1950 నుండి శ్రీ అన్నవరపు సత్యనారాయణ గారిచే స్మార్తాగమం ప్రకారం పూజాకైంకర్యాలు జరుగేవి. 1978 వరకు దేవాలయం ముందు భాగ కొష్టము వలె ఉండెడిది. అప్పటి శాసనసభ్యులు కార్యనిర్వహణాధికారి దేవాలయ జీర్ణోద్ధరణ సంఘం అధ్యక్షులు మారెడ్డి వెంకటరెడ్డి గార్ల కృషితో ప్రభుత్వం వారు సర్వశ్రేయోనిధి నుండి ధనంతో సేకరించి దేవస్థానము వద్ద ఉన్న కొంత ధనముతో గర్భాలయం ప్రాచీన సాంప్రదాయంగా రాతికట్టుబడితో నిర్మింపజేసి ఆలయ శిఖర ప్రతిష్టాపన జరిపారు. ఆనాటి నుండి అర్చకుల నిత్య నైవేద్య అభిషేకాదులు జరుగుచున్నవి. 1981-84 మధ్యలో విశాలమైన 100×60 ముఖమండపం అప్పటి ధర్మకర్తల మండలి కార్యనిర్వాహణ అధికారి కృషితో నిర్మింపబడింది. 16.07.1983

నుండి నిత్యవేదపారాయణ కొరకై వేదపండితుని నియమించారు. 1984-87 ఈ క్షేత్రంలో విశేషంగా ప్రతినిత్యం పొంగలి చేసికొనే భక్తుల సౌకర్యార్ధమై 08.03.1992లో సుమారు 40పొయ్యిలతో పొంగలిశాలను ఏర్పాటు చేశారు. 1992-94 ఆంధ్రదేశంలోనే చాలా తక్కువగా కనపడుతున్న ప్రాకారమండప నిర్మాణం భక్తుల సహకార సంపత్తితో నిర్మించారు. దేవాలయానికి ఈ నిర్మాణం ఎంతో శోభచేకూర్చింది. 1984లో దాతల సహకారంతో స్వామి వారి ధ్వజదండ ప్రతిష్ఠ జరిగింది. 1999 లో సుమారు 8 లక్షల రూపాయల దేవస్థాన నిధులతో దక్షిణ రాజగోపుర నిర్మాణం కలశ ప్రతిష్ట వైభవంగా జరిగింది. నిత్య వేదపారాయణ కొరకై వేదపండితుని నియమించారు. 1984-87 ఈ క్షేత్రంలో



దేవస్థానం ఆర్చిగేటు

సంవత్సరానికి పదివందలకు పైగా జరుగు వివాహశుభకార్యాలు జరిగినవి. ఈ దేవాలయానికి నాలుగు దిక్కులలో రాజగోపురాలు ఉండటం ప్రాకార మండపం నిర్మింపచేయుటం ఆగమశాస్త్ర ప్రకారం అభిషేక, అర్చన, హారతి, వేదపారాయణాదులు, ప్రదోషకాలార్చనలు జరుగటం ఈ క్షేత్ర వైభవానికి నిదర్శనం.


వాస్తు ప్రకారంగా దక్షిణ నైరుతి దిక్కుగా ఎత్తైన పర్వతం, ఉత్తర ఈశాన్యంలో సువిశాలమైన భవనాశి తటాకం నిత్యమూ జలంతో నిండి ఉండటం విశేషం. ఈ క్షేత్రం లక్ష్మీనరసింహ క్షేత్రం అగుటచే దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతున్నది. ఈ

క్షేత్రంలో వదాన్యుల భక్తుల సహకారంతో మేదరమెట్ల సత్రం అని పిలువబడే వసతి గృహం, ద్వారకపాడు, దొడ్డవరం, చలప్పాలెం, అద్దంకి, నాగులపాడు, తిమ్మసముద్రం మొదలగు గ్రామస్తులు నిర్మించిన సత్రాలు భక్తుల వసతికై ఏర్పడ్డాయి. 1996 నుండి 2002 వరకు యడ్లవల్లి భూషయ్య కార్యనిర్వహణాధికారిగా స్వీయ పర్యవేక్షణ ప్రోత్సాహం నిరంతర కృషితో అప్పటి ధర్మకర్తల మండలి వారి సహకారంతో శాసనసభ్యుల ప్రోత్సాహంతో 30 గదుల మారుతీ భవన్ అనే వసతి గృహం నిర్మించి సింగరకొండ క్షేత్రానికే తలమానికంగా ఉండేవిధంగా నిర్మింపచేసి ఈ క్షత్రమునకు వచ్చు భక్తులకు చాలా వరకు వసతి సౌకర్యమును కల్పించినారు. వీరి శ్రద్ధతో దేవాలయ చాలా దూరము నుండి దేవాలయ ప్రాకార మండపము లోపలి భాగము మొత్తము శాశ్వతముగా ఫ్లోరింగ్ ఏర్పరచినారు. వీరి ప్రోత్సాహము కార్యశ్రద్ధ అనుసరించి అప్పటి దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు గారి ఉదార గుణంతో దామచర్ల ఆంజనేయులు, సక్కుబాయమ్మ అతిథి గృహం ఆధునిక వసతులతో 1999-2000 నిర్మింపజేసినారు. ఈ క్షేత్రాభివృద్ధికి ఎన్నో విధాలుగా సహకరించిన దాతలు, భక్తులు, అధికారులు, శాసనసభ్యులు, మంత్రివర్యులు, కార్యనిర్వాహణాధికారులు, ట్రస్టుబోర్డు సభ్యులు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి పరిపూర్ణ అనుగ్రహం పొందియున్నారు.



# దేవస్థానానికి చేరే మార్గాలు

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా అద్దంకి మండలం శింగరకొండ గ్రామంలో ఉన్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాదు పట్టణానికి అద్దంకి – నార్కెట్‌పల్లి రహదారిపై 278 కి.మీ. దూరంలో ఉన్నది. తమిళనాడు రాజధాని చెన్నై పట్టణానికి చెన్నై – కలకత్తా 5వ నెంబరు జాతీయ రహదారిలో మేదరమెట్ల మీదుగా 337కి.మీ దూరం కలిగివుంది.




**శింగరకొండకు బస్సు మార్గం :** ఒంగోలు నుండి వయా మేదరమెట్ల, అద్దంకి మీదుగా 42 కి.మీ. అద్దంకి నుండి ఉత్తరంగా 6 కి.మీ. నరసరావుపేట నుండి సంతమాగులూరు మీదుగా 50 కి.మీ. దర్శి నుండి ముండ్లమూరు మీదుగా 39 కి.మీ.,చిలకలూరిపేట నుండి వరపర్ల మీదుగా 50 కి.మీ., వినుకొండ నుండి వయా కొప్పెరపాడు మీదుగా 40 కి.మీ.

**రైలు మార్గం :** విజయవాడ – చెన్నై రైలు మార్గంలో గల ఒంగోలు రైల్వేస్టేషన్ నుండి 44 కిలోమీటర్లు

హుబ్లి – గుంటూరు రైలు మార్గంలో గల నరసరావుపేట రైల్వే స్టేషన్ నుండి 50 కిలోమీటర్లు.

**విమాన మార్గం :** గన్నవరం విమానశ్రయము నుండి 155 కి.మీ. రేణిగుంట విమానశ్రయము నుండి 250 కి.మీ.

# ఆలయ ప్రధాన మండపం



ప్రాంగణం మధ్యలో విశాలమైన ప్రధాన మండపంతో అలరారే ఆలయాన్ని చూస్తే అనిర్వచనీయమైన ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతాం. ఈ ప్రధాన ఆలయం 1989వ సంవత్సరంలో పునరుద్దరింపబడింది. ఎంతో విశాలంగా ఉన్న ప్రధాన మండపంలో ఉత్తరం వైపు దక్షణాభిముఖంగా స్వామి వారి గర్భాలయం, అంతరాలయం రాతితో నిర్మించబడ్డాయి. శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, వ్యాపారవేత్తలు శ్రీ వై.వి. సుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డిలు స్వామివారి అంతరాలయంలో గ్రానైట్‌ను పరిపించారు. ఆలయ విమానం శిల్పాలతో అలరారుతూ అలంకారయుక్తంగా ఉంది. గర్భాలయంలో ప్రసన్నవదనంతో ముకుళిత హస్తాలతో కొలువైన స్వామిని చూస్తే భక్తి పారవశ్యం కలుగుతుంది. ప్రధాన మండపం ఎదురుగా స్వామి వారికి అభిముఖంగా ఒక ఉష్ణమండపం నిర్మించబడింది. ఈ మండపంలో ఆంజనేయ స్వామి వాహనమైన ఒంటె నెలకొల్పబడింది. ఈ ఒంటె వాహనాన్ని హైదరాబాద్ నివాసి ఓయస్.ఆర్. ఆంజనేయులు సమర్పించారు.

# ధ్వజస్తంభం ప్రతిష్టతో దశ తిరిగిన అభివృద్ధి



ఆలయంలో ప్రధాన మండపానికి ఎదురుగా ఉష్ణమండపం ముందు 1984వ సంవత్సరంలో ఒంగోలు వాస్తవ్యులు దాతలు మేదరమెట్ల శంకరారెడ్డి గారి దంపతులు చేతుల మీదుగా ధ్వజస్తంభం ప్రతిష్టించబడింది. నాటి నుండి దేవాలయ అభివృద్ధి దాతల సహకారంతో శరవేగంగా జరుగుతూన్నది. ప్రతి ఏటా ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా త్రయాహ్నిక దీక్షతో మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలకు ప్రారంభ సూచికగా

వంశపారంపర్యంగా మేదరమెట్ల శంకరారెడ్డి దంపతులచే తొలిరోజు ధ్వజారోహణ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంతోనే మూడురోజుల తిరునాళ్ళ లాంఛనంగా ప్రారంభమౌతుంది.

# నలువైపులా గోపురాలు

## దక్షిణ రాజగోపురం



ఆలయానికి నలువైపులా నిర్మించబడ్డ గాలిగోపురాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఆలయానికి నాలుగు వైపులా ద్వారాలు ఉన్నప్పటికి స్వామి దక్షిణాభిముఖుడై ఉ ండటం చేత దక్షిణ ద్వారమే ప్రధాన ముఖ ద్వారంగా ఉంది. ఈ 5 అంతస్థుల రాజగోపురం 1992వ సంవత్సరంలో దేవస్థానం నిధులతో నిర్మించబడింది.

## ఉత్తర రాజగోపురం

వైకుంఠ ద్వారంగా పిలువబడే ఉత్తర ద్వార గోపురాన్ని ఒంగోలు వాస్తవ్యులు మేదరమెట్ల శంకరారెడ్డి దంపతులు దాతృత్వంతో 1995వ సంవత్సరంలో షుమారు 5



లక్షల రూపాయల వ్యయంతో నిర్మించారు. ప్రతి ఏటా ముక్కోటి ఏకాదశి పర్వదినం నాడు భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటారు. ఈ ద్వారాన్ని ఉత్తర గోపుర నిర్మాణ దాతలైన మేదరమెట్ల శంకరారెడ్డి దంపతులు ప్రతి ఏటా వంశపారంపర్యంగా తొలిత ప్రారంభిస్తారు.



**తూర్పు రాజగోపురం :**






ఆలయానికి తూర్పు గోపురాన్ని మేదరమెట్లకు చెందిన ప్రముఖ వైద్యులు, దాతలు అయిన దేవరపల్లి కోదండ రామిరెడ్డి దంపతులు షుమారు 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించారు.

# పశ్చిమ రాజగోపురం






ఆలయానికి పశ్చిమ గోపురాన్ని 1996వ సంవత్సరంలో దాత మేదరమెట్ల వాస్తవ్యులు యర్రం చినపోలిరెడ్డి దంపతులచే షుమారు 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడింది. ఈ గోపురం కలశ ప్రతిష్ట కార్యక్రమానికి యర్రం చినపోలిరెడ్డి దంపతులు, వారి కుమారులు వెంకట సుబ్బారెడ్డి, వీరభద్రారెడ్డితో పాటు వీరి బంధువులు ప్రస్తుత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర రెడ్డి దంపతులు, రాష్ట్ర మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి దంపతులు తదితరులు హాజరయ్యారు.

## అలంకార మండపం :

ఆలయ ప్రధాన ద్వారం వద్ద అలంకార మండపాన్ని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి సోదరుడు కెఎంసి కన్‌స్ట్రక్షన్ అధినేత మేకపాటి రాజారెడ్డి 1999వ సంవత్సరములో నిర్మించారు. అదే విధంగా శింగరకొండ ఆర్చ్‌గేటు వద్ద నుండి దేవస్థానం ముందుగా భవనాశి చెరువు వద్ద గల బస్‌స్టాప్ వరకు 1.8 కి.మీ దూరంను మేకపాటి రాజారెడ్డి గారి దాతృత్వంతో సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో అప్పటి వరకూ ఉన్న మట్టిరోడ్డును అంతర్జాతీయ ప్రమాణాలతో తారురోడ్డుగా మార్చారు.





### "సింగరకొండ క్షేత్ర వైభవం" గ్రంథ రచనలకు ఆధార గ్రంథములు

**ప్రకాశం జిల్లా దేవాలయ సర్వస్వం**

**శ్రీశైల ప్రభ**

**పరాశర సంహిత**

**సెన్సెస్ ఆఫ్ ఇండియా 1961**

**నెల్లూరు జిల్లా శాసనములు**

**ప్రకాశం జిల్లా దర్శనీయ స్థలములు**


**అద్దంకి చరిత్ర, మన సంస్కృతి**

**శ్రీ నారాయణతీర్థ సంక్షిప్త చరిత్ర**

# ఆలయ వేళలు - అర్జిత సేవలు

ప్రతిరోజు ఉదయం గం. 5-30 ల నుండి రాత్రి గం. 7-50 ని.ల వరకు ఆలయ ద్వారాలు తెరచివుంచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు. ఆలయంలో స్మార్తాగమ సంప్రదాయ రీతిలో పూజాదికాలు జరుపబడుతున్నాయి. నిత్యం ఉదయం గం. 6-00 నుండి గం. 7-00 వరకు స్వామి వారికి చేసే అభిషేకం విశేషంగా ఉంటుంది. భక్తులు రూ. 116/-లు రుసుము చెల్లించి తమ గోత్రనామాలతో ఈ అభిషేకాన్ని జరిపించుకోవచ్చు. భక్తుల సౌకర్యార్ధం దేవస్థానం శాశ్వత అభిషేకం పథకాన్ని కూడా నిర్వహిస్తుంది. ఈ పథకం క్రింద భక్తులు రూ. 2116/- లు చెల్లించి సంవత్సరంలో వారు కోరుకున్న ఒకరోజున శాశ్వతంగా వారి పేర ఈ అభిషేకాన్ని చేయించుకోవచ్చును. రోజూ మధ్యాహ్నం గం. 1-00 నుండి 1-30 వరకు స్వామి వారికి పంచహారతులు ఇస్తారు. ఈ హారతి దర్శనం కన్నుల పండుగగా ఉంటుంది. అయితే శనివారం, మంగళవారం, తిరునాళ్ళ, హనుమజ్జయంతి లాంటి రద్దీ రోజులలో మూల విరాట్‌కు ఆకుపూజలు చేయించుకొనే అవకాశం లేదు.

## నిత్యాభిషేకం :



శ్రీ ప్రసన్నాంజనేయుడు ఈ క్షేత్రంలో దక్షిణాభిముఖుడై స్వయంభువుగా వెలసిన విషయం జగద్విదితమే. ఆ స్వామికి ప్రతినిత్యం ఉదయం గం. 5-30 నుండి గం. 6-00 ల వరకు మంగళవాయిద్య పురస్సరంగా ప్రభాతసేవ తదుపరి ఆంధ్రదేశములోనే ఆంజనేయస్వామి దేవాలయాల్లో ఎచ్చటా కానరాని విశేషం ఈ క్షేత్రంలో కన్పిస్తుంది. ప్రతినిత్యం రుద్రాంశ సంభూతుడైన శ్రీ ఆంజనేయునికి రుద్రం మరియు శ్రీ స్వామివారికి అత్యంత

ప్రీతి అయిన రుగ్వేదంలో చెప్పబడిన మన్యుసూక్త పవమాన సూక్తాలతో శ్రీ సువర్చలా అమ్మవారికి ప్రీతికొరకు శ్రీ సూక్తం దేశసుభిక్షం కొరకు దశశాంతులతో నిత్యాభిషేకం జరుగుతుంది. ఈ క్షేత్రంలో సాంప్రదాయానుసార పంచామృతాభిషేకం చివరగా జరుగుతుంది. ఈ క్షేత్రంలో ప్రతినిత్యం దేవస్థానం వారి నిర్వహణలో వున్న గోశాల నుండి గోక్షీరం (పాలు), గోదధి (పెరుగు), గోఘృతం (నెయ్యి), మధు (తేనె), చక్కెర, పుష్పోదకం (పన్నీరు), గంధోదకం, బిల్వోదకం, రుద్రాభిషేకం, సువర్ణోదకం, అక్షతోదకాలతో శ్రీ స్వామివారికి పరిపూర్ణంగా ప్రతినిత్యం అభిషేకం జరుగుతుంది.

## పంచహారతి :

మధ్యాహ్నం 1 గంటకు శ్రీ స్వామివారికి పురుషసూక్త విధానంగా షోడశ ఉపచారపూజ, మహానివేదన, విశేషంగా పంచహారతులు (1) ఏక హారతి, (2) కుంభ హారతి, (3) నాగ హారతి, (4) చతుర్ధ హారతి, (5) పంచహారతి పూజలు చేసి అరగంట పాటు దేవస్థానాన్ని మూసి, తిరిగి రెండు గంటలకు దర్శన అవకాశం కల్పిస్తారు.

## ప్రదోషకాలార్చన :



ఆంధ్ర దేశంలో చాలా కొద్ది దేవస్థానాలలో సర్కారు పూజ, హారతులు అనే పేర్లతో శ్రీశైలంలో, విజయవాడ కనకదుర్గా అమ్మవారి దేవస్థానాలలో మరియు పెద్ద పెద్ద దేవస్థానాలలో జరిగే విధంగా ఈ దేవస్థానంలో నిత్యం ప్రదోషకాలార్చనగా శ్రీ స్వామివారికి పురుషసూక్త విధానంతో మన్యు పవమాన సూక్తాలతో శ్రీ స్వామి వారికి విశేష పూజ, మహాహారతి సర్వదేవతా మంత్రపుష్పం, పరాకులు (చతుర్వేదములు), భారత, భాగవత రామాయణాదుల శ్లోకాలు విశేషంగా శ్రీ స్వామివారి సంకీర్తన, భజనలతో ఆకుపూజలో పాల్గొను భక్తులందరతో ఈ పూజ జరుగుతుంది. పూజానంతరం హారతి,

తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుంది. ఈ ప్రదోషకాలార్చనలో వేద పారాయణదారుడు, అర్చకులు, పరిచారకులు అందరూ ప్రతినిత్యం పాల్గొని తదుపరి శ్రీ స్వామి వారి కవాట బంధనం (తలుపులు మూయుటం) చేయటం ఈ దేవస్థాన సాంప్రదాయం. దేవస్థానానికి కట్టడి (రుసుం) రు. 116/- లు చెల్లించి భక్తులు తమ గోత్రనామాలతో ప్రదోషకాల పూజలు జరిపించుకొనే అవకాశం దేవస్థానం వారు కల్పించారు. దేవస్థానానికి ఈ రెండు కార్యక్రమాల మంత్రబలంతో ఈ క్షేత్ర విశేషాభివృద్ధికి దోహదకారి అనటంలో అతిశయోక్తి లేదు.

## ఆకుపూజ :




దేవస్థానంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన తమలపాకులతో ప్రతినిత్యం భక్తులు ఆకుపూజ జరుపుకోవడం ఇక్కడి విశేషం. ప్రతిరోజు ఉదయం గం. 7-00 నుండి మధ్యాహ్నం గం. 12-30 ని.ల వరకు తిరిగి మధ్యాహ్నం గం. 2-00 లనుండి సా॥ 6-30 ని. ల వరకు రు. 116/-లు చెల్లించి మూలవిరాట్‌కు, రు. 50/-లు చెల్లించి స్వామి వారి పాదములకు ఆకుపూజ జరిపించుకొనవచ్చును. ఒక టిక్కెట్ పై దంపతులకు మాత్రమే ప్రవేశం కలదు.

## పల్లకి సేవ :

ప్రతి మంగళవారం, శనివారం సాయంత్రం గం. 6-00 లనుండి ఆంజనేయస్వామి, సువర్చలా దేవి ఉత్సవ మూర్తులను పల్లకిలో కొలువుంచి మన్యుసూక్త సహితంగా షోడశోపచారాలుగావించి తదుపరి మంగళవాయిద్యాలు, వేదస్వస్తితో భజన, సంకీర్తనలతో భక్తులు పల్లకిని భుజాలపై ఉంచుకొని అత్యంత భక్తిభావంతో ఆలయం చుట్టూ శ్రీ స్వామి వారికి ప్రీతిపాత్రమైన 5వ సంఖ్య ప్రకారం 5 ప్రదక్షిణలు చేసిన తదుపరి నివేదన, లఘుపూజ తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరుగుతుంది. భక్తులు అత్యంత తన్మయంతో స్వామివారి పల్లకి సేవలో పాల్గొని వారి జన్మతరింపచేసుకుంటారు. మండల దీక్షతో వారు కోరుకున్న కోర్కెలు నెరవేరడంతో భక్తులు

మొక్కుబడిగా ఈ పల్లకి సేవలో పాల్గొంటారు. ఈ పల్లకీ సేవా కార్యక్రమం దేవస్థానంలో 2006 జూన్ నుంచి ప్రారంభమైనది. బోడవాడ గ్రామానికి చెందిన కూనంనేని వేణుబాబు – ఉదయలక్ష్మి దంపతులు ఈ పల్లకీని దేవస్థానానికి సమర్పించారు.



## ప్రతిరోజు స్వామి వారికి జరిగే పూజలు

| | |
|---|---|
| ఉ.గం. 5–30 | : సుప్రభాతం, మంగళవాయిద్యం |
| ఉ.గం. 6.00 నుండి గం.7–00 వరకు | : రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం |
| ఉ.గం. 7–00 నుండి మ. గం. 12–00 వరకు | : దర్శనం, ఆకుపూజలు |
| మ. గం. 1–00 నుండి మ. గం. 1–30 వరకు | : పంచహారతి, మహానివేదన |
| మ. గం. 2–00 నుండి రా. 5–00 ని. వరకు | : ఆకుపూజ, అర్చన |
| రా. గం. 7–10 ని. నుండి రా. గం. 7–45 ని. వరకు | : ప్రదోషకాలార్చన మన్యుసూక్తం, ప్రమాణసూక్తం మహానీరాజనం, మంత్రపుష్పం పరాకులు |
| రా. గం. 7–50 ని.లకు | : దేవాలయం మూసివేత |

# ప్రతి సంవత్సరం దేవస్థానంలో జరిగే వార్షిక ఉత్సవాలు

**ఉగాది :** శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి అభిషేకం, ప్రసాదం పంపిణీ, సాయంత్రం ఆలయ ఆవరణలో పంచాంగ శ్రవణం జరుగును.

**శ్రీరామనవమి :** శ్రీరాముల వారి పూజ, ప్రసాదం వితరణ

**హనుమజ్జయంతి :** శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి జయంతి సందర్భంగా 13 మంది వేద పండితులచే మహాన్యాసక పూర్వక ఏకాదశి మన్యుసూక్త వారాభిషేకం, లక్ష తమలపాకుల పూజ, సుందరాకాండ పారాయణ, దేవి సప్తశతిపారాయణ జరుగును.

**శ్రావణమాసం :** ఈ మాసంలో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించి పూజలు నిర్వహిస్తారు. వివాహాలు, ఆకుపూజలు విశేష సంఖ్యలో జరుగును.

**కార్తీకమాసం :** కార్తీక శుద్ధ పౌర్ణమి, ఏకాదశి, నాగులచవితి, మహాశివరాత్రి పర్వదినాల్లో భక్తులు విశేషంగా వచ్చి ఆలయంలో లక్ష వత్తుల దీపారాధనలు చేస్తారు.

**ముక్కోటి ఏకాదశి :** తెల్లవారు ఝాము నుండి ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు ఆలయంలోకి ప్రవేశిస్తారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**సంక్రాంతి, కనుమ :** శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి గ్రామోత్సవం జరిగిన తరువాత ఇరువురి స్వాములకు ఆలయం ప్రక్కన గల భవనాశి తటాకంలో తెప్పోత్సవం జరుగును.

**బ్రహ్మోత్సవ తిరునాళ్ళ :** పాల్గుణ మాసంలో శుద్ధ త్రయోదశి, చతుర్ధశి, పౌర్ణమి మూడు రోజులు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారిని, శ్రీ లక్ష్మీనరశింహస్వామి వారికి విశేష ఉ త్సవాలు జరుగును.

## తిరునాళ్ళ ఉత్సవ కార్యక్రమములు

### పాల్గుణ శుద్ధ త్రయోదశి మొదటి రోజు

ఉ॥ గం.4-00ల నుండి గం. 5-00ల వరకు - మంగళ వాయిద్యము

గం. 5-00 ల నుండి గం. 5-30 ని.ల వరకు - శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి సుప్రభాతం

గం. 7-00 ల నుండి గం. 8-00 ల వరకు - ధ్వజదండ పతాక పూజ, ధ్వజదండపూజ ధ్వజ దండ పతాక ఆవిష్కరణ ఈ మూడు కార్యక్రమములు ధ్వజదండ దాత మేదరమెట్ల శంకరారెడ్డి దంపతులు గారిచే జరుపబడును.

**పాల్గుణ చతుర్ధశి రెండవరోజు**

ఉ॥ గం. 6-00 నుండి గం. 6-30 ని.ల వరకు - శ్రీ స్వామి వారికి ఋత్వికులు మరియు దేవస్థాన కార్యనిర్వహణాధికారులు, అతిధులు అర్చకులు, వేదపండితులచే దేవస్థాన ప్రాంగణమందు మంగళవాయిద్యం వేదస్వస్తి పురస్సరంగా ప్రదక్షణం.

6.30 నుండి

గణపతి పూజ, ఏకాదశ సంఖ్య ఋత్వికం లచే మహన్యాస పారాయణ సుందర కాండ పారాయణ, దేవి సప్త శతిపారాయణ ఆంజనేయ మూల మంత్ర అనుష్ఠానం, శ్రీ స్వామి వారికి ఏకాదశ వారమన్యసూక్త అభిషేకం మరియు దేవస్థాన సాంప్రదాయాను సారంగా శ్రీ స్వామి వారికి ఏకాదశ ద్రవ్యములతో మహాభిషేకం (ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పంచదార, ఫలరసం, గంధం, పుష్పోదకము, (పన్నీరు), గంధోదకం, భస్మోదకం (విభూది) బిల్వోదకం (మారేడుదళములు) సువర్ణోదకం (బంగారపు నీరు) రుద్రాక్షోదకం చివరిగా సీకాయ చూర్ణంతో శ్రీ స్వామి వారికి మంగళ స్నానంతో ఈ మహాభిషేక కార్యక్రమం పూర్తి అవుతుంది.

తదుపరి శ్రీ స్వామి వారికి పంచ పుష్పాలతో మహాదివ్యాలంకారం చేసి తదుపరి నాగవల్లి దళార్చన (ఆకుపూజ) మహానివేదన, హారతి, మంత్ర పుష్పం ఏకాదశ రుత్వికులచే జరుగును. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దాతలకు దేవస్థాన అర్చక బృందం, వేదపండితులుచే మహదాశీర్వచనం చేయబడును.

సాయంత్రం గం. 7-00 నుండి గం. 7-50 ని.ల వరకూ -

విశేష ప్రదోషకాలార్చన తదుపరి

రాత్రి గం. 10-00 ల నుండి 12-00 వరకు

నవ విధ పుష్పాలు, పుష్పముల నాగవల్లి దళమాల, తులసి మాలతో మహా వైభవంగా శ్రీ స్వామి వారికి అలంకరణ కార్యక్రమం అర్చక శ్రేష్ఠులచే జరుపబడును.

**పల్గుణ శుద్ధ పౌర్ణమి తిరునాళ్ళరోజు 3వ రోజు :**

ఉదయం గం. 4-00 ల నుండి గం. 5-00 వరకు

మంగళ వాయిద్యాలు దేవస్థాన ఆస్థాన విద్యాంసులచే జరుపబడును.

గం. 5-00 నుండి గం. 5-30 ని. వరకూ :

శ్రీ స్వామి వారికి పంచసూక్తులతో అర్చన, హారతి, మంత్రపుష్పం దేవస్థానం ఆవరణలో జరుగుతుంది.

గం. 5-30 ని. ల నుండి స్వామి వారి దివ్యదర్శనం ప్రారంభం

మరునాడు సా॥ గం. 5-30 ని.లకు వరకూ అనగా 36 గంటల పాటు నిర్విరామంగా స్వామి వారి దర్శనం మరియు పూజా మండపంలో ఆకుపూజలు జరుపబడును. సంవత్సరం మొత్తం మీద ఈ ఒక్కరోజే శ్రీ స్వామివారి నిర్విరామంగా దర్శనం లభిస్తుంది.

4వ రోజు ఉదయం : గం. 5-30 ని.ల నుండి గం. 6-00 వరకు మంగళవాయిద్యములు

గం. 6-00 ల నుండి గం. 7-00 వరకూ నిత్యాభిషేకం

గం. 7-00 లకు మంగళ వాయిద్యములచే ధ్వజ పతాక అవరోహణ, నవగ్రహ మండపారాధనతో ఉత్సవం ముగింపు జరుగును.

## సింగరకొండ తిరునాళ్ళ

ఫాల్గుణ మాసం పౌర్ణమి పర్వదినం, తిరునాళ్ల ఒక ఉత్సాహం, ఒక ఉల్లాసం. ఇది రంగుల హోళీ,రసరమ్యహేళి. పురోహితుల పవిత్ర మంత్ర అక్షర పూజా పుష్పాలతో సుగంధ బంధురమైన క్షేత్రం. కోరికలు తీర్చిన దైవానికి మెక్కుబళ్ళు సమర్పణలకోసం, బస్సులు, ఆటోలు, ట్రాక్టర్స్ వాహనాలు ఏవైనా కాలినడకనైనా గమ్యస్థానం శింగరకొండ.

దేవుడి దర్శనార్థమైన విచ్చేసిన విశిష్ట అతిథుల రక్షణలో తలమునకలౌత్ను రక్షక భట శ్రేణులు. రేపటి వార్తలకోసం తిరునాళ్ళను రికార్డు చేసుకొనుచున్న విలేకర్లు. వైద్య ఆరోగ్య శాఖా. పౌరసంబంధ శాఖా, రక్షకభటులు శాఖా, దేవాదాయ శాఖాల, సమన్వయ కృషి స్వచ్ఛంద సంస్థల సేవా తత్పరత ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రశాంతయుతమైన వాతావరణాన్ని చేకూర్చుతాయి.

హృదయాన్ని ద్రవింపజేసే భక్తి పూరిత హరికథలు, శ్రీకృష్ణ లీలా తరంగిణులు. నరాలతో భాస్వరాలు నింపే జానపద కోలాటాలు భజనలు. ప్రసిద్ధ కళాకారుల పౌరాణిక నాటక ప్రదర్శనలు ఏకపాత్రాభినయములు. పున్నమి వెన్నెల సోనల్ని విద్యుద్దీపాలుగా

మార్చి, వాటిని దండలుగా మార్చి, ప్రభలమీద అమర్చి, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పరచి ఒకరికంటే ఒకరు తమ ప్రభ గొప్పగా ఉండేందుకు పోటీ పడతారు. చిన్న బండ్లకు పొట్టేళ్ళను పూన్చిన చిట్టిపొట్టి ప్రభలు, మైకులు జోరు, డప్పులు హోరు సరేసరి. బంధత్వాల బంధాలతో కులాల అనుబంధాలతో నిర్వహణలు సాగిననూ తమ వద్దకు వచ్చినవారు ఎవరైనా సరే కడుపు నింపే అన్నదాన సత్రాలు ఈ తిరునాళ్ళ సమయంలో ఘుమఘుమలాడు తుంటాయి. చిన్న చిన్న షామ్యానాల క్రింద ఏక్ దిన్ కా సుల్తాన్‌లాగా వెలసిన మినీ మెస్‌లు. స్త్రీల అలంకరణ



సామాగ్రి, స్త్రీలనే గాక యువకులను కూడా ఆకర్షిస్తుంటుంది. బేరాలు సాగేకొలది, మండెల తరిగేకొలది తిపిగా నవ్వుకుంటున్న చెఱుకు గడల రైతన్నలు. స్వామిదయవల్ల ఈ ఒక్కపూట

వానపడకుండా ఉంటే నాలుగు డబ్బులు కళగా చూడవచ్చుని అంగళ్ళవారి అంగలార్పులు.

కొమ్ములకు ఎరుపు రంగు, చివరిలో కప్పెలు, నోసట పసుపుకుంకాలు, ముఖపట్టెడ, అద్దల బొడ్డువారు, వీపుల ఉలెన్ కుచ్చులు, చెండుకు రంగు తాళ్ళు, మెడలో గోపల్లె గంటలు, ఊపరానికి చెండు,కాళ్ళకు గజ్జెలతో ముందు వెనుక బాజా భజంత్రీలు మ్రోగుతుండగా అందంగా హుందగా దేవుడు దర్శనానికి వచ్చిన రైతు బాంధవులు వృషభ రాజులు. నడిచే కుంకుమ బస్తాలులాగా కొండ దిగి వస్తున్న గొర్రెలు మందలు.

పెద్దవాళ్ళుకూడా కాసేపు పసివాళ్ళై సరదాగా ఊదుతున్న పీకల శబ్దాలు. రంగుల రాట్నాల గుర్రాలపై పిల్లల కేరింతలు మెచ్చుకోళ్ళు. పై నుంచి క్రిందకి వాలుతున్న రాట్నంపై నవవదంపతుల హత్తుకోళ్ళు. దేవుడు కళ్ళుకప్పి అయినా బూత్ డాన్స్‌లును చూడకుండా ఇళ్ళకు పోయేదిలేదని మొండికేస్తున్న యువకులు. ఇంత వెలుగుల మాటునాకూడా చీకటిని వెతుకుతున్న రసిక హృదయాలు. చాటుమాటు పేకాటలు చేతివాటాలు, లాటరీ మోసాల దెబ్బకు జేబులు ఖాళీఅయిన కొందరు తేలు కుట్టిన దొంగలు. జేబు దొంగలు కత్తిరించిన సంగతికూడా తెలియక నోళ్ళుతెరుచుకొని మ్యాజిక్ షోలలో లీనమైన అయాయకులు. ఇక్కడ ఎవరి లోకం వారిదే, ఎవరి బాధ వారిదే.



**ఆలయనమూనాను దేవస్థానమునకు బహూకరించిన రచయిత కొండలరావు**

తిరునాళ్ళ వేడుకలో మైమరిచిన రాత్రి పౌర్ణమి చందమామయ్య అట్లాగే ఆగిపోతే బాగుండునని ఆశిస్తారు. కానీ కాలం అగదు. కదా, జాబిలి పడమటికి




**రచయిత కొండలరావు సమర్పణలో శింగరకొండ క్షేత్రవైభవం విడియోసిడి క్లాప్ కొడుతున్న దృశ్యం**

జారేపోతుంది. తూర్పు పటం మళ్ళా ఏడు రంగులై విరుస్తుంది. ప్రజలు ఇళ్ళకు చేరుకొంటారు. తిరునాళ్ళ వెళ్లిపోతుంది. కాని అకొండా కోన, ఆలాగే ఆనింగి, ఆభవనాశి ఇంకా జనం కొసం మరెంతో ఆనందం కోసం ఏడాదిదాకా నిరీక్షస్తూనే ఉంటాయి. ఆంజనేయస్వామి ప్రసన్నుడై ప్రజలను ఆశీర్వదిస్తూనే ఉంటాడు.



**రచయిత కొండలరావు సమర్పణలో శింగరకొండ క్షేత్రవైభవం విడియోసిడి ఆవిష్కరణ**



# గతంలో శ్రీ స్వామి వారికి మీసాలు వుండేవా?

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి అలంకరణలో 1980 వరకూ మీసాలు వుండేవి. అప్పటి రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు ఎన్. యతి రాజారావు మద్దిపాడు గ్రామంలో మోపర్తి పున్నయ్య చౌదరి షష్టి పూర్తి మహోత్సవాలకు విచ్చేసిన సందర్భముగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవ స్థానాన్ని సందర్శించారు. ఆయన ఆలయంలో స్వామి వారిని దర్శనం చేసుకొని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి అలంకరణలో మీసం ఉండడాన్ని గమనించి పూజారులను ప్రశ్నించారు. ప్రసన్నాంజనేయ స్వామి వారి రూపానికి మీసం ఉండకూడదని వెంటనే మీసం తొలగించవలసినదిగా మంత్రి యతిరాజారావు పూజారులను ఆదేశించారు. అప్పటి నుండి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి మీసం లేకుండా అలంకారం జరుగుతున్నది.

# స్వామి వారి సన్నిధిలో 40 రోజుల మండల దీక్ష

ప్రతినిత్యం మండల దీక్షతో భక్తులు స్వామి వారికి ప్రదక్షిణములు చేయుచూ సంతానం లేనివారికి సంతానం, రోగులకు రోగ విముక్తి, గాలి ధూళి సోకినవారు వాటి నుండి విముక్తి, అంతర్గత, బహిర్గత శత్రు పరాజయం, సకలాభీష్ట సిద్ధి పొంది శ్రీ స్వామి వారి కృపకు అనుగ్రహ పాత్రులవుతున్నారు.

మండల దీక్ష చేయు భక్తులు ప్రతినిత్యం 40 రోజులు క్రింది నియమాలు పాటించాలి.

1. తెల్లవారు ఝామున 4 గంటలకే లేచి చెరువు లేదా బావి వద్ద స్నానం చేయాలి.
2. తడి బట్టలతో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ప్రాంగణం చుట్టూ ప్రతిరోజూ 108 ప్రదక్షిణాలు చేయాలి.
3. రోజుకు ఒక్కపూట మాత్రమే భోజనం చేయాలి.
4. నేలమీదనే నిద్రించాలి.
5. బ్రహ్మచర్యం పాటించాలి.
6. 40 రోజులపాటు పొలిమేర దాటకూడదు



కార్తీకమాసం, హనుమజ్జయంతి ఈ దీక్షలను భక్తులు ఏక్కువగా స్వీకరిస్తారు. స్వామి వారికి ఇప్పటి వరకు కొన్ని వేల మంది మండల దీక్ష చేసి స్వామి వారి అనుగ్రహం పొందారు. ఇంకా స్వామి వారిని మొక్కుకున్న కోర్కెలు నెరవేరిన వారు తడిబట్టలతో అంగ ప్రదక్షిణలు కూడా చేస్తున్నారు. భక్తులు ఈ దీక్షను ఎంత నిష్టగా ఆచరిస్తే అంత ఫలితం దక్కుతుంది.

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దివ్య మహిమలు

మహర్షుల తపస్సు శక్తులతో స్వామియే స్వయంగా ఆవిర్భవించి క్షేత్ర మహిమలు కలిగిన దివ్యక్షేత్రమైన శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి క్షేత్రం ఎంతో మహిమాన్విత స్థలంగా ప్రసిద్ధి చెందింది. శ్రీ స్వామి వారి వైభవం వారి భక్తుల కోరికలను ఈడేరుస్తూ వారి వారి బాధలను నివారిస్తూ రామాయణంలో ప్రస్తావించినట్లు దక్షిణాభిముఖంగా ఉన్న శ్రీ స్వామివారిని సేవిస్తే అంతర్గత, బహిర్గత శత్రువులను నివారిస్తూ కొన్నివేల కుటుంబాలకు ఇలవేల్పుగా వుంటున్నారు. సంతానం లేని వారు, సంతానం కలిగితే వారి సంతానానికి ఆంజనేయులు, అంజమ్మ, హనుమంతరావు, హనుమత్ ప్రసాద్, చిరంజీవులుగా నామకరణం చేసుకుంటున్నారు. వ్యాపార సంస్థలవారు తమ సంస్థలకు ఈ స్వామి వారి పేరు పెట్టుకొని అభివృద్ధి చెందుతున్నారు. ఈ క్షేత్రంలో మండల దీక్ష చేసిన వారికి సర్వరోగాలు నివారణ అయ్యాయి.

**వాటిలో కొన్ని సంఘటనలు :**

★ 1899వ సంవత్సరంలో బొమ్మనంపాడు గ్రామానికి చెందిన ఆదెమ్మ అనే భక్తురాలు పుట్టుకతో చూపులేని తన మనుమడిని స్వామి వారి వద్దకు తీసుకొని వచ్చి ప్రతినిత్యం ప్రదక్షిణ చేయిస్తూ స్వామి వారి సన్నిధిలో 11 సం॥లు ఉన్న తరువాత ఆ పిల్లవానికి చూపు వచ్చినట్లు ఇతిహ్యాం. అందుకు ఆదెమ్మ స్వామివారికి కృతజ్ఞతగా ఒక సత్రం కట్టించింది.



★ 1910వ సంవత్సరంలో పేరమ్మ అనే భక్తురాలు స్వామి వారికి సేవ చేయుగా తాను కోరిన కోర్కెలు నెరవేరడంతో స్వామి వారి చెంతనే నిత్యం సేవ చేస్తూ ఆలయం చుట్టూ 10 మర్రిచెట్లను నాటింది. వాటిలో సగం చెట్లు పడిపోగా ప్రస్తుతం 5 మర్రిచెట్లు ఉన్నాయి. స్వామి వారిపై పేరమ్మ తనకున్న భక్తికి నిదర్శనంగా చనిపోయిన తరువాత తన శవాన్ని స్వామి వారికి

ఎదురుగా సమాధి చేయవలసినదిగా తన తోటి భక్తులను వేడుకొన్నది. ఆ పేరమ్మ మరణానంతరం 1916లో ఆమె కోరిక ప్రకారం భక్తులు ఆమె సమాధిని స్వామి వారికి ఎదురుగా ఉన్న ప్రాంతంలో సమాధి కట్టించారు. తరువాత దేవస్థానం పునరుద్దరణ సమయంలో అధికారులు పేరమ్మ సమాధిని పడగొట్టి త్రవ్వి ఆస్థలంలో ప్రాకార మండపాన్ని నిర్మించారు. ప్రస్తుతం భక్తులు ఆకుపూజ చేసే స్థలం క్రిందనే గతంలో పేరమ్మ సమాధి ఉండేది.

★ ముండ్లమూరు మండలం కంభంపాడు గ్రామానికి చెందిన సూర్యనారాయణ దంపతులకు వివాహమై 18 సంవత్సరాల వరకు సంతానం లేకపోవడంతో నిరాశ చెంది శ్రీ స్వామి వారికి ప్రదక్షిణలు చేయడంతో వారికి సంతానం కలిగింది.

★ నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి చెందిన ఒక భక్తునికి నయంకాని జబ్బు వచ్చి నివారణ కొరకు ఎన్నో పట్టణాలలో పెద్ద పెద్ద హాస్పిటల్స్ చుట్టూ తిరిగినా డాక్టర్లు నయంకాదని చెప్పి పంపించారు. చివరికి అతను స్వామి వారి వద్దకు వచ్చి ప్రదక్షిణలు చేయడంతో అతనికి జబ్బు నయమయింది.

★ అమ్మనబ్రోలు గ్రామ వాస్తవ్యులు రామయ్య తమ మనుమడికి పోలియో వ్యాధి వచ్చినందు వలన ఆ పిల్లవాడిని భుజముల మీద ఎక్కించుకొని 11 సంవత్సరములు ఈ క్షేత్రంలో ప్రదక్షిణలు చేశారు. ఆ పోలియో వ్యాధిగ్రస్థుడు 12వ సంవత్సరంలో నడిచి ఇంటికి వెళ్ళాడు. ఇది ప్రత్యక్ష నిదర్శనం.

★ ఇటీవల 6 నెలల క్రితం దర్శి గ్రామానికి చెందిన 15 ఏళ్ళ బాలునికి మాట పూర్తిగా పడిపోయింది. స్థానిక వైద్యులు బెంగుళూరులోని వైద్యశాలలో చూపించమని సిఫార్సు చేశారు. దాంతో బాలుడు, బాలుని తండ్రీ ఇద్దరూ బెంగుళూరు వెళ్ళేందుకు ప్రయాణమై అద్దంకి వచ్చారు. అద్దంకిలో కొంచెం సేపు ఒంగోలు బస్సుకోసం నిలబడ్డారు. ఈ సమయంలో వారికి శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి వారి క్షేత్రం గురించి తెలిసి స్వామి వారిని దర్శించి బెంగుళూరు వెళదామనుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకొన్న కొన్ని నిముషాల్లోనే ఆ బాలునికి తిరిగి మాటలు వచ్చాయి. తండ్రీ కొడుకులు సంభ్రమాశ్చర్యాలతో స్వామి వారి మహిమ వలనే మాటలు వచ్చాయనుకొని తిరిగి స్వగ్రామమైన దర్శికి చేరుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే కొన్ని వేల సంఘటనలు స్వామి వారి మహిమలను తెలియజేస్తున్నాయి.

**ముప్పై ఏళ్ళనుండి ప్రతి రోజు శ్రీ స్వామి వారిని దర్శించుకొంటున్న నాగరత్తమ్మ :**



బల్లికురవ మండలం, కొమ్మినేనివారిపాలెంకు చెందిన కొమ్మినేని నాగరత్తమ్మ భక్తురాలు 30 ఏళ్ళ క్రితం శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి నాటి నుండి నేటి వరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం శ్రీ స్వామి వారిని దర్శించుకొని పునీతులవుతున్నది. నాగరత్తమ్మకు వివాహము అయిన కొద్ది సంవత్సరాలకు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ తొలిసారిగా 1979లో శ్రీ స్వామి వారి క్షేత్రానికి విచ్చేశారు. రామమందిరం, మేదరమెట్ల సత్రంలలో నివశిస్తూ ప్రతిరోజూ శ్రీ స్వామి వారిని దర్శించుకొని భవనాశి చెరువు నుండి బిందెతో నీళ్ళు తెచ్చి విగ్రహాన్ని శుభ్రపరచి పూజలు చేసన్తూ ఉండేది. దాంతో కొంతకాలానికి ఆమెకు పూర్తి ఆరోగ్యం చేకూరడంతో స్వంత గ్రామంలో ఆస్థులను, బంధువులను వదిలి ఈ క్షేత్రంలోనే ఉంటూ ప్రతిరోజు ఉదయాన్నే ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఉంది. అంతేకాకుండా దేవస్థానంలోని అన్నదాన మండపము నిర్మాణమునకు రు. 40,000/- లు విరాళము కూడా ఇచ్చినది.

**సాధువుగా మారిన హుస్సేన్ :**

ముస్లిం అయిన షేక్ లాలాహుస్సేన్ శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారిని దర్శించుకొని పునీతులై సాధువుగా మారి నిత్యం శ్రీ స్వామి వారికి పూజలు చేస్తూ పరమపదించిన సాధువు వృత్తాంతం ఇది. 1940లో వరంగల్ జిల్లా వాయిలాల్ గ్రామానికి చెందిన షేక్ లాలా హుస్సేన్ తన 16వ ఏటా తెలంగాణ రజాకార్ల బాధలు తట్టుకోలేక అక్కడ నుండి సంచారం చేస్తూ శింగరకొండ క్షేత్రానికి చేరుకున్నారు. ఆ తరుణంలో అక్కడ నాంజేడు గుట్టలలో ఉన్న వీరాంజనేయస్వామి వారి విగ్రహాన్ని (ప్రస్తుతం భక్తాంజనేయస్వామి వారి విగ్రహం) తెచ్చి శుభ్రపరచి మట్టి చెట్టు క్రింద ఉంచి నిత్యం

పూజిస్తూ ఉండేవాడు. కొంతకాలానికి భక్తుల విరాళాలతో శ్రీ స్వామి వారికి చిన్న గుడిని కట్టించి అందులో స్వామి వారిని ప్రతిష్టించాడు. అప్పటి నుండి హుస్సేన్ స్వామి వారి సన్నిధిలో ఉంటూ నిత్యం పూజిస్తూ వచ్చిన భక్తుల కోరిక మేరకు పుజాధికాలు చేస్తూ ఉండేవాడు. ఎవరూ అతనిని ముస్లిం అనే బేదభావంతో చూసే వారు కాదు. ఈ ప్రాంత ప్రజలకు అతను ఆప్తుడయ్యాడు. భక్తులందరి చేత అతను సాధువుగా పిలిపించుకుంటూ సాధువుగా మారిపోయాడు. కొంతకాలానికి సాధువు ఈ ప్రాంతంలోనే కూకట్లపల్లి గ్రామానికి చెందిన దూదేకుల కులానికి చెందిన అమ్మాయిని వివాహం చేసుకొని సత్రాలలో నివశిస్తూ చుట్టుప్రక్కల వ్యవసాయ భూములలో కూలిపని చేసుకుంటూ నిత్యం స్వామి వారి పాదభక్తుడై జీవిస్తూ నలుగురు సంతానాన్ని పొందాడు. కొంతకాలానికి పూర్ణాయుష్కుడై సాధువు కాలధర్మం చెందాడు. అతని సంతానం అంజమ్మ, అంజావళి, నరసింహారావు, హిమాంబి నేటికి ఈ క్షేత్రంలో పూజాద్రవ్యముల కొట్టు పెట్టుకొని జీవిస్తూ నిత్యం స్వామి వారి అనుగ్రహం పొందుతున్నారు.

**హనుమత్ దీక్ష :**



గుంటూరు జిల్లా, రొంపిచర్ల మండలం, అన్నవరప్పాడు గ్రామానికి చెందిన భక్తుడు ముడియాల తిరుపతి రెడ్డి గత సంవత్సరం నిష్ఠతో శ్రీ స్వామి వారి హనుమత్ దీక్ష తీసుకొని 41 రోజులు దేవస్థానములోనే ఉంటూ ప్రతిరోజూ ప్రదక్షిణలు చేసి దీక్షను పూర్తి చేశారు. దీక్షను పూర్తి చేసుకొని గ్రామములోకి వెళ్ళేసరికి తన కుమారునికి ఉద్యోగం వచ్చినట్లు వార్త తెలిసింది. తన కుమారుడు మొదటి నెల జీతాన్ని శ్రీ స్వామి వారి అన్నదానమునకు విరాళముగా ఇచ్చారు. ఈ సంవత్సరంకూడా

రొంపిచర్ల మండలం, వీరవట్నం నివాసి మేదరమెట్ల ఆదినారాయణతో కలసి తిరుపతి రెడ్డి హనుమత్ దీక్ష తీసుకొని నిష్ఠతో ఆలయంలో ఉన్నారు. ఈ దీక్షలో ఉండగానే తన కుమారునికి పదోన్నతి కలిగి మంచి జీతంతో థాయ్‌లాండ్ దేశమునకు వెళ్ళనున్నట్లు వార్త తెలిసింది.

**సింగరాద్రి శ్రీ ప్రసన్నాంజనేయ కృప కరుణాకటాక్ష వీక్షణం పొందిన బాలుని వృత్తాంతం :**

ఈ బాలుని స్వస్థలం శింగరాద్రికి ఉత్తర దిశగా అద్దంకి సీమను అనుకొనివున్న కుండిన సీమలో చేరిన ప్రకాశం జిల్లా, బల్లికురవ మండలం, వైదన గ్రామం.అతడి వంశం సనాతన ధర్మానుష్టానులై వేద పండితుల వంశం. వీరి తాత, ముత్తాతలు అగ్నిష్టోమ యాగం చేసి సోమయాజులు అనే బిరుదు పొంది ప్రతి నిత్యం ఉభయవేళలా అగ్ని హోత్రంతో విద్యార్థులకు వేదా ధ్యయనం అభ్యసింపచేస్తూ ఈ గ్రామ పరిసరాలు వేద ఘోషతో విరాజిల్లుతూ ఉండేది వీరి కుటుంబం. అతడి తాతగారు 1952 ప్రాంతమున ఆవూరి అప్పటి గ్రామ కరణం గారి ఆహ్వానం పురస్కరించు కొని మొట్ట మొదటిగా శ్రీ ప్రసన్నాంజ నేయ క్షేత్ర సందర్శనం మొక్కుబడి ప్రభతో కాలి నడకన స్వామిని దర్శించి అర్చించి పునీతులై వారి అనుగ్రహంతో సత్సంతాన సౌభాగ్యం కలిగి వారి పుత్రులకు అప్పటికి ఆరు తరాల నుండి వంశపారంపర్యంగా వచ్చే వేద విద్యని అభ్యసింపచేస్తూ సుమారు 1962 నుండి స్వామి వద్ద జరుగు విశేష అభిషేక నాగవల్లి దళ లక్ష అర్చన ఆలయశిఖర ప్రతిష్ట నూతన దేవాలయ శంఖుస్థాపన అప్పట్లో వార్షికంగా జరుపబడు ఘటాభిషేకాలు ఇతర వైవిధ్య కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.ఈ బాలుని తండ్రి ఈ క్షేత్రానికి వారి 5వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం కాలినడకన స్వామి వారి తిరునాళ్ళ ఉత్సవాలలో పాల్గొని స్వామివారి అనుగ్రహంతో వేదాధ్యయనం చేయుచుండెడివారు. స్వామి వారి కృపతో 1980లో వీరి వేదాధ్యయనం పూర్తయి వేద పరీక్షలలో ఉత్తీర్ణుడై



దేశ, రాష్ట్ర జిల్లా స్థాయిలలో ప్రథమ శ్రేణిలో యోగ్యతా పత్రాలు పొంది మన రాష్ట్ర సరిహద్దు సూళ్ళూరుపేట చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానంలో 1982 నుండి నిత్య వేదపారాయణుడిగా చేరి సేవ చేసే సందర్భంలో వీరికి స్వప్నంలో శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి వారు కన్పించారు. వీరు ఆశ్చర్యచకితులై స్వామి వారి దర్శనార్థం శింగరకొండ వెళదామని నిర్ణయించుకొన్నారు. కానీ దైవలీల ఆ మరుసటి రోజు వారి నాన్నగారు వీరికి లేఖ వ్రాసినారు. దాని సారాంశం చదువుకొని వీరు ఆశ్చర్యమునకు లోనైనారు. శింగరకొండ శ్రీ స్వామి వారికి సేవ చేయు భాగ్యం కల్పించినది ఆ స్వామేనని వీరి ప్రగాఢ విశ్వాసం.

**స్వామి వారి నిదర్శనములు :**

ఈ బాలుని తాత, నాయనమ్మలు శ్రీ స్వామి వారి వద్ద నిద్రచేయవలసివచ్చిన సందర్భంలో శ్రీ స్వామి వారిని దర్శించుకొని నిద్రచేసి తిరిగి వెళ్తున్నప్పుడు భవనాశి చెరువు అలుగు ఉధృతమై మధ్యలో వరద వచ్చి సమీప గ్రామస్తుల సహాయంతో అవతలి ఒడ్డుకు క్షేమంగా చేరారు. స్వామి వారి అనుగ్రహమే వారి ప్రాణాలను రక్షించింది. ఆ రోజున అలుగులో రెండు పశువులు, ఒక మనిషి కొట్టుకొని పోయిన సంఘటన ఆ ప్రాంత ప్రజలకు గుర్తుండే ఉంటుంది.



ఈ బాలుని తండ్రికి 1980లో వివాహమై ఆ తదుపరి 1983 నుండి 1990 వరకు శ్రీ స్వామి వారి సన్నిధిలో నివసిస్తూ కొన్ని దివ్యానుభూతులను పొందారు. గతంలో భారతదేశ స్థాయిలో ఓ పరీక్షలో ఉత్తీర్ణతకు రెండు

మార్లు హాజరైనప్పటికీ విజయం చేకూరలేదు. శ్రీ స్వామి వారి అనుగ్రహంతో 1984లో 20 మంది విద్యార్థులలో వీరు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై అత్యుతమ యోగ్యతా పత్రాన్ని పొందారు. 1986లో క్రోధన నామ సంవత్సర మాఘ బహుళ చవితి ఆదివారం 27.02.1986 రాత్రి శింగరకొండ క్షేత్రములోని వసతి గృహంలో నివసిస్తున్న రోజులలో ఈ బాలుని తల్లి నవమాసాల గర్భిణి. తల్లి ప్రసవ వేదనతో రాత్రి 11 గంటలకు చాలా కష్టపడింది. ప్రక్కనే నివసిస్తున్న అర్చకుల భార్యలు చిట్కా వైద్యం చేసినప్పటికీ ప్రసవ వేదన తగ్గలేదు. ఈ ప్రాంతమంతా నిర్జనంగా ఉండి, ఎలాంటి వైద్య సౌకర్యాలు లేనటువంటి రోజులవి. ప్రక్కనే ఉన్న దేవస్థాన కార్యనిర్వహణాధికారి అద్దంకిలో నివాసముంటున్న అప్పటి ధర్మకర్తల మండలి ఛైర్మన్ వారి వ్యాపార సంస్థకు ఫోన్ చేసి అద్దంకి నుండి జీపును తెప్పించారు. కానీ అప్పటికే ఈ క్షేత్రంలో నివసిస్తున్న మహిళలు చేరి తల్లి పురుడు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. అద్దంకి తీసుకువెళ్ళేందుకు వీలు కాదని చెప్పారు. వెంటనే మంత్రసాని కొరకు ప్రక్క గ్రామమైన చక్రాయపాలెం వెళ్ళి గోవిందమ్మ అనే మంత్రసానిని అర్ధరాత్రి 12 గంటలకు తీసుకొనివచ్చారు. విచిత్రంగా 15 ని॥లలోనే సుఖప్రసవమై బాలుడు జన్మించాడు. ఈ పుత్రోదయంతో తండ్రి తప్ప ఎవ్వరూ పరిసర ప్రాంతాల్లో లేరు. ప్రసవించి 45 ని॥లు అయినప్పటికీ తల్లికి మాయపడలేదు. పిల్లవానికి బొడ్డు కోయలేదు. దీనితో తండ్రి ఆందోళన పడినాడు. సమయం గడిస్తే తల్లి ప్రాణానికే ముప్పు వస్తుందని భయపడినాడు. అప్పుడు తండ్రి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దివ్య సన్నిధికి వెళ్ళి 11 సార్లు ప్రదక్షిణ చేసి స్వామీ! నీవే నాకు దిక్కు అంటూ ఇంటికి వచ్చేసరికి కొంచెం దూరంగా బాలుని ఏడుపు వినపడుతున్నది. ఇది నిజమా, కలా అనుకొనుచూ బాలునికి సమీపంలోనికి వెళ్ళే సరికి తల్లికి మాయపడటం, పిల్లవానికి బొడ్డుకోయడం జరిగి నీళ్ళు పోస్తున్నారు. మంత్రసాని, సుశీలమ్మ అనే మహిళలు మాట్లాడుతూ పెద్ద గండం గడిచింది. ఇది ఆ స్వామి వారి మహిమకు ప్రత్యక్ష నిదర్శనమని ఆనందభరితులై చెప్పారు.

తరువాత 11వ రోజున బాలుని తాత గారు పిల్లవానికి ఆంజనేయులు అని పేరుపెట్టారు. ఆ రోజు నుండి ఆ బాలునికి అన్నప్రాసన, అక్షరాభ్యాసం మొదలగు అన్నీ కార్యక్రమాలు శ్రీ స్వామివారి సమక్షంలోనే జరిగాయి. ఈ పిల్లవానికి శాస్త్రబద్ధముగా గర్భాష్టములో ఉపనయనం చేసి వారి 7 తరాలుగా జరిగినట్లు వేదాన్ని అభ్యసింపజేసి ప్రముఖ శైవ క్షేత్రంలో నిత్యవేద పారాయణం చేయుచున్నారు.

# ఉచిత ప్రసాద పంపిణీ పథకము

దేవస్థానంలో 21.03.2004 ఉగాది పర్వదినం నాటి నుండి భక్తులకు ఉచిత ప్రసాద పంపిణీ పథకం అమలు జరుగుతున్నది. ఈ పథకం క్రింద ప్రతిరోజు భక్తులకు స్వామి వారి దర్శనానంతరం ఉచితంగా ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుంది. పులిహోర కెజి రూ . 75/-,దద్ధోజనం కేజి రూ. 80/-, పొంగలి రూ. 100/-లు, అప్పములు కేజీ రూ. 100/-లు చొప్పున దాతలు ఇచ్చిన దాత కోరిన ఒక రోజున భక్తులకు ప్రసాదం పంపిణీ చేయబడును. దాత పేరు ఆ రోజున బోర్డుపై వ్రాయబడును. దాతకు పంపిణీ రోజున ఉచిత దర్శనం కల్పించబడును. దాత హాజరు కానిచో వారికి స్వామి వారి గంగసింధూరం, పటికబెల్లం పోస్టు ద్వారా పంపబడును.

శాశ్వత ఉచిత ప్రసాద పంపిణీ పథకం క్రింద కేజి పులిహోర రూ. 2250/-లు, దద్దోజనం రూ. 2400/-లు, పొంగలి రూ. 3,000/-లు, అప్పములు రూ. 3000/-లు చొప్పున దాతలు ఇచ్చిన, ప్రతి సంవత్సరం దాత కోరిన ఒక రోజున దాత పేరు మీద భక్తులకు ప్రసాదం పంపిణీ చేయబడును. దాతపేరు ఆ రోజున బోర్డుపై వ్రాయబడును. దాతకు ఉచిత దర్శనం కల్పించబడును. దాత హాజరు కానిచో వారికి స్వామి వారి గంగసింధూరం, పటికబెల్లం పోస్టు ద్వారా పంపబడును.



## శాశ్వత అన్నదాన పథకం:

అన్నం పరబ్రహ్మస్వరూపం. అన్ని దానాలలోకి అన్నదానమే గొప్పది. ఇతర దానాలు ఎన్ని చేసినా తృప్తి ఉండదు. కడుపు నిండా భోజనం పెడితే తిన్నవారు తృప్తి చెందడమే కాక 'అన్నదాత సుఖీభవ' అని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తారు. కనపడని భగవంతుని కనిపించే ప్రత్యక్ష రూపమే అన్నదాన పథకం.

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం లో ప్రతి నిత్యం శాశ్వత అన్నదాన పథకం అమలవుతున్నది. 2001వ సంవత్సరం మే నెల 17వ తేదీన హనుమత్ జయంతి రోజున అప్పటి కార్యనిర్వహణాధికారి యడ్లవల్లి భూషయ్య కృషితో అప్పటి శాసనసభ్యుడు డా॥ బాచిన చెంచుగరటయ్య అన్నదాన పథకాన్నిప్రారంభించారు. ఈ పథకం క్రింద రూ. 1116/-లు ఆపైన ఇచ్చిన దాతల సొమ్మును బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వాటిపై వచ్చు వడ్డీని అన్నదాన పథకానికి వినియోగిస్తారు. రూ. (10,116/-లు ఆపైన ఇచ్చిన దాతల సొమ్మును బ్యాంకులో డిపాజిట్ చేసి వాటిపై వచ్చు వడ్డీతో ప్రతి ఏటా సం॥లో దాత కోరిన ఒక రోజు దాత పేరు మీదుగా అన్నదానం చేస్తారు.) దాత పేరు దేవస్థానం బోర్డుపై వ్రాయబడుతుంది. దాతలకు అన్నదానం రోజున ఉచిత దర్శనంతోపాటు పూజ, దేవస్థానం వారు ఏర్పాటు చేస్తారు. దాతల విరాళాల సంఖ్య ఇంకా పెరిగితే మరింత మంది భక్తులకు అన్నదానం కల్పించబడుతుంది. ప్రతి నిత్యం దేవస్థానంలో



స్వామి వారిని దర్శించుకునేందుకు 12-30 గంటలకు క్యూలో ఉన్న భక్తులకు దేవస్థానం వారు టిక్కెట్లను ఇస్తారు. అనంతరం మధ్యాహ్నం గం. 1-00 కు దేవస్థానంనకు తూర్పున గల అన్నదానమండపంలో అన్నదానం జరుగుతుంది. భోజనంలో అన్నం, సాంబారు, ఒక కూర, ఒక పచ్చడి, మజ్జిగ ఏర్పాటు చేస్తారు. ఇప్పటి వరకు రు.10,116/-లు విరాళం ఇచ్చిన దాతల సంఖ్య 31 మార్చి 2009 వరకు అన్నదాన పథకంలో నిల్వ ఉన్నమొత్తం రు. 26,16,041 /-.

31.03.2008 నుండి దేవస్థానంలో నిత్యాన్నదాన పథకం ప్రారంభించ బడింది.దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీమతి యం.యల్. నాగమణి మరియు అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వై.వి.భద్రారెడ్డి గారిచే ఈ పథకం ప్రారంభించబడింది. ప్రతి శని, మంగళవారాలలో 80 మంది భక్తులకు ఆదివారం 40 మంది భక్తులకు మిగిలిన రోజులలో 20 మంది భక్తులకు అన్నదానం జరుగుతున్నది.తాత్కాలిక అన్నదాన పథకానికి విరాళాలు ఇవ్వదలచినవారు రు. 10/-ల నుండి ఎంతైనా నగదునిచ్చి రశీదు పొందవచ్చు. ఈ నగదును బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో ఉంచబడదు. రు.2116/-లు విరాళాలు ఇచ్చిన దాతపేరుతో వారు కోరిన ఒక రోజున 80 మంది భక్తులకు అన్నదానం జరుపబడును. శాశ్వత అన్నదానము కొరకు ప్రముఖ నాయకులు వై.వి. సుబ్బారెడ్డి - స్వర్ణలత దంపతులు 2,08,000/- విరాళం ఇచ్చి యున్నారు.

## అన్నదాన మండపం :

దేవస్థానం ఆవరణలో ప్రస్తుతం ఉన్న కళ్యాణ మండపం పైన అన్నదాన మండపం నిర్మాణం జరగనున్నది. ఈ మండప నిర్మాణం కొరకు కొంగపాడు వాస్తవ్యులు నన్రా హనుమంతరావు రు.1,50,000/-, కొమ్మినేనివారిపాలెం నకు చెందిన నాగరత్తమ్మ రు.40,000/-, జాగర్లమూడి సాంబశివరావు రు.50,000/-లు, విజయవాడకు చెందిన బి. శ్రీనివాసరావు రూ.20,000/- ఇచ్చారు.

## సువర్చలా సదనం (గార్డెన్)



ఆలయానికి పడమర వైపున దేవస్థానం వారు సువర్చలా సదనం ఏర్పాటుచేశారు. సదనం మధ్యలో శ్రీ స్వామి వారి విగ్రహం ఉంది. చుట్టూ అందమైన పూలమొక్కలు, వాటర్ ఫౌంటేన్, లైటింగ్ ఉంది.

చూడముచ్చటగా వుండే ఈ సదనం భక్తులు కూర్చోనేందుకు ఆహ్లాద కరంగా ఉంటుంది. అంతే కాకుండా దేవస్థానం నుండి ఆర్చిగేటు వరకు రోడ్డుకి ఇరువైపులా మొక్కలను నాటి పెంచుతున్నారు. దామచర్ల ఆంజనేయులు అతిథి



గృహం వద్ద కూడా ఉద్యానవనాన్ని పెంచు తున్నారు. దేవస్థానానికి తూర్పున శ్రీ భక్తాంజనేయస్వామి, ఉత్తరాన అందమైన ఉద్యానవనాన్ని దేవస్థానం వారు నెలకొల్పారు. ఈ ఉద్యానవనాలలో అనేకరకాలైన ఫల వృక్షాలు ఉన్నాయి.అందులో నేరేడు, సీతాఫలం, జామ, చీమచింత, దానిమ్మ, బత్తాయి, నిమ్మ, నారింజ, పనస, మామిడి, ఉసిరి చెట్లతో పాటు పూల మొక్కలైన సువర్ణ గన్నేరు, గులాబి, మందార, నందివర్ధనం, గరుడ వర్ధనం, పారిజాతం మొదలైన అనేక రకములైన పూల మొక్కలు అందంగా భక్తులను ఆకర్షిస్తున్నాయి.

## శ్రీగోకులం (గోశాల)

**గోభిర్వ ప్రైశ్చవేదైశ్చ సతీభిరి సత్యవాది భిః ।**
**అలు బ్ధైర్దాన శీలశ్చ సప్తభిర్ధార్యతే మహీ ॥**



గోవులు, బ్రాహ్మణులు, వేదములు, పతివ్రతలు, సత్యవ్రతులు, లోభ రహితులు, దాన శీలురు ఈ ఏడుగురు చేతను ఈ లోకము ఉద్ధరించబడుతున్నదని భావం. అనగా గోవులు ఈ లోక చక్రమునకు

మూలమై వర్ధిల్లుచున్నవి. పూర్వం దేవతలు ఆకలిగొని బ్రహ్మను ప్రార్థింపగా వారికాతడు అద్భుతమోసగెను. అందుండి సురభి ఉద్భవించెను. ఆ సురభి సంతానమే గోవులై లోకమున వర్ధిల్లు చున్నవి. పరమేశ్వరుని దృష్టి పడుట వలన కొన్ని నల్లనివిగా మారినవి. అవే కపిల గోవులందురు. ఇవి అత్యంత శ్రేష్ఠమైనవి మరియు పవిత్రమైనవి. గోవునకు ప్రదక్షిణం చేసిన భూమికి ప్రదక్షిణం చేసినంత పుణ్యమని కొనియాడుదురు. గోమాతను మనము నిత్యము పూజింపవలసియున్నది.

దేవాదాయ కమీషనర్ ఉత్తర్వుల మేరకు దేవస్థానానికి ఉత్తరం వైపున భక్తాంజనేయస్వామి వారి ఆలయానికి దక్షిణం వైపుగా 2008 సెప్టెంబరులో శ్రీగోకులం (గోశాల) నిర్మింపబడినది. అద్దంకికి చెందిన రావూరి రంగయ్య గోశాల నిర్మించి ఇచ్చారు. గోశాల కొరకు నేతివారిపాలెంనకు చెందిన గట్టుపల్లి వెంకటరామయ్య ఒక పెయ్యదూడను, దర్శికి చెందిన మురకొండ సింగయ్య ఆవు, దూడను, గోశాల నిర్వహణ పూర్తిగా దేవస్థానం వారు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో గోవుల సంరక్షణ కోసం శాశ్వత నిధిని దేవస్థానంవారు ఏర్పాటుచేశారు. గోసంరక్షణ నిధికోసం భక్తులు నగదు రూపంలో కాని, గ్రాసం రూపంలో గాని విరాళములు సమర్పించవలసినదిగా దేవస్థానం వారు కోరుతున్నారు. ఈ విరాళములను "గో సంరక్షణ నిధి" పేరిట డి.డి. లేదా చెక్కులను కార్యనిర్వాహణాధికారి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానం వారి పేరిట పంపవలసినదిగా కోరుతున్నారు.

## తులసి వనం :



తులసిని లక్ష్మి స్వరూపంగా ఆరాధించి పూజిస్తారు. ప్రతి ఇంటిలోను తులసి మొక్కను పెంచడం మన సాంప్రదాయంగా వస్తున్నది. దేవస్థానమునకు తూర్పువైపున దేవస్థానం ఆధ్వర్యంలో తులసి వనం ఏర్పాటు చేయబడింది. ఈ తులసి వనంను అందంగా పెంచుతున్నారు. దేవస్థానములో ముఖ్య పర్వదినములలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి అలంకారంగా ఈ తులసి వనంలోని ఆకుతో తులసి మాలలు వేస్తారు.

# ఇద్దరు స్వాముల నిలయం





సీతాదేవి శోకాన్ని పోగొట్టి, లక్ష్మణుని ప్రాణాలను నిలిపి, శ్రీరాముని కష్టాలను గట్టెక్కించి లోకానికి రామరాజ్య భాగ్యాన్ని కల్పించిన శక్తి సంపన్నుడు ఆంజనేయుడు. అనన్య సామాన్యుడైన ఈ స్వామి మహిమలు ఇతడిని చరితార్థునిగా చేసి, ఈయన చరిత్రను నిత్యపారాయణార్హం చేశాయి. అందుకే ఆంజనేయస్వామి ఆలయాలు లేని ఊర్లు మనకు ఎక్కడో కాని కనపడవు. సాధారణంగా ప్రతి ఊరిలోనూ మనకు ఆంజనేయుని ఆలయమో, విగ్రహమో దర్శనమిస్తూనే ఉంటాయి. ఈ విధంగా అశేష భక్తుల ఆరాధనలను అందుకుంటున్న ఈ స్వామి ప్రసన్నాంజనేయునిగా కొలువు తీరిన క్షేత్రమే శింగరకొండ. ప్రహ్లాదవరదుడైన నారసింహునికీ నిలయమైన ఈ క్షేత్రం ఇరు దేవతలకు నెలవై ఇద్దరు స్వాముల నిలయంగా ప్రసిద్ధి చెందినది.

# డొనేషన్ స్కీమ్స్

| రేటు రూ. | పథకం పేరు | వివరములు |
|---|---|---|
| 2,116 | శాశ్వత అభిషేకం | ప్రతి సంవత్సరం దాత సం॥లో కోరిన ఒక రోజు వారిపేరుతో స్వామి వారి మూల విరాట్‌కు అభిషేకం జరుగుతుంది. ఇద్దరికి మాత్రమే ప్రవేశం. |
| 10,116 | శాశ్వత అన్నదానం | దాత విరాళంపై వచ్చు వడ్డీతో ప్రతి సంవత్సరం దాత కోరిన రోజున వారిపేరుతో అన్నదానం జరుపబడును. ఆ రోజున దాతపేరు బోర్డుపై వ్రాయబడును. |
| 1,116 | అన్నదానం | దాత విరాళంపై వచ్చు వడ్డీతో ప్రతి రోజు భక్తులకు అన్నదానం జరుగును. |

**శాశ్వత ఉచిత ప్రసాదం**

| | | |
|---|---|---|
| 2,250 | పులిహోర | దాత ఇచ్చిన విరాళంపై వచ్చు వడ్డీతో ప్రతి సం॥లో ఒకరోజు |
| 2,400 | దద్దోజనం | దాత కోరిన రోజున వారి పేరుతో ప్రసాదం పంపిణీ |
| 3,000 | పొంగలి | చేయబడును. దాత పేరు ఆ రోజు బోర్డుపై వ్రాయబడును |
| 3,000 | అప్పములు | |

**ఉచిత ప్రసాదం**

| | | |
|---|---|---|
| 75 | 1 కేజీ పులిహోర | దాత కోరిన ఒక రోజున ప్రసాదం |
| 80 | 1 కేజీ దద్దోజనం | భక్తులకు పంపిణీ చేయబడును |
| 100 | 1 కేజీ పొంగలి | దాత పేరు ఆ రోజు బోర్డుపై వ్రాయబడును |
| 100 | 1 కేజీ అప్పములు | ఉచిత ప్రసాదం దాతలకు పంపిణీ రోజున ఉచిత దర్శనం కల్పించబడును. |

డబ్బు చెల్లించే దాతలు తమ పూర్తి చిరునామా దంపతుల పేర్లు, గోత్రం, ఏ పథకానికి డబ్బు పంపుతున్నది వివరాలతో "శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం, శింగరకొండ" పేరుతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ఆంధ్రాబ్యాంకు. అద్దంకి శాఖలలో చెల్లేవిధంగా డి.డి.లు పంపాలి.

# నిత్యం మంగళ వాయిద్యాలు

శింగరకొండ క్షేత్రంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వార్ల క్షేత్రంలో నిత్యం జరిగే పూజా కార్యక్రమాల్లో మంగళవాయిద్యాలు మ్రోగుతాయి. దేవాలయానికి జరిగే తిరునాళ్ళ నృసింహ జయంతి, హనుమజ్జయంతి, వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి ఉత్తర ద్వార దర్శన ఉత్సవానికి, కనుమ పండుగ సందర్భంగా జరుగే ఉత్సవాలకు మరియు సం॥ము పొడవునా జరిగే వేలాది వివాహాలకు మంగళ వాయిద్యాలను ప్రముఖ నాదస్వర కచ్చేరి షేక్ ల్లాసాహేబ్ ఐదవ కుమారుడు షేక్ మీరాసాహేబ్, డోలు వాయిద్యం షేక్ పెద్ద మస్తాన్ సాహేబ్‌లు 1954 సంవత్సరము నుండి 2001 స్వామి వారి క్షేత్రంలో వివిధ కార్యక్రమాలకు వాయిద్యం గావించారు. ప్రస్తుతం 1996 నుండి నూతనంగా ప్రతి శనివారం ప్రభాత కాలంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వద్ద మంగళవాయిద్యాలు 2003 వరకూ వీరు మంచి ప్రఖ్యాతులు గాంచారు. ఈ క్షేత్రానికి వచ్చే విఐపిలచే వీరు పలు సన్మానాలు, ప్రశంసలు పొందారు. 2003 నుండి ప్రతి నిత్యం ఉదయం సాయంత్రం ప్రస్తుతం షేక్ మీరా సాహేబ్ నాదస్వరం, షేక్ పెద్ద మస్తాన్, షేక్ అల్లీసాహేబ్, షేక్ పీరు సాహేబ్, షేక్ గుంటూరు సాహేబ్‌లు దేవస్థానంలో మంగళవాయిద్యాలు వాయిస్తూ స్వామి వారికి సేవలు చేస్తున్నారు.



# కేశఖండన శాల

దేవస్థానానికి ఎడమవైపున భవనాశి చెరువు ప్రక్కన కేశఖండనశాల ఉన్నది. మొక్కుకున్న భక్తులు ఇక్కడ స్వామివారికి తలనీలాలు సమర్పించుకుంటారు. అద్దంకి, వెంపరాల, శింగరకొండపాలెం, కలవకూరు గ్రామాలలోని సుమారు 15 మంది క్షురకులు ప్రతిరోజు కేశఖండన శాలలో ఉంటారు. తలనీలాలు తీయించుకొనేందుకు దేవస్థానం



వారు టిక్కెట్లు రూ. 10 లు వసూలు చేస్తారు. సంవత్సరానికి షుమారు 25 వేల టిక్కెట్లు అమ్ముడుపోతాయి. వెంట్రుకలు వేలం ద్వారా దేవస్థానానికి ఏడాదికి షుమారు రు. 7,35,000/-లు ఆదాయం వస్తుంది. అదే విధంగా పిల్లలకు చెవిపోగులు కూడా ఇక్కడే కుడతారు. చెవిపోగులు కుట్టించుకొనేందుకు రూ. 5/-లు, దేవస్థానం వారు వసూలు చేస్తారు. ప్రతి సంవత్సరం షుమారు 500 మంది చెవిపోగులు కుట్టించుకుంటారు. ఒంగోలు మండలం, వెంగముక్కపాలెం గ్రామానికి చెందిన దాతలు ఇలవల రామిరెడ్డి కుమారులు హనుమారెడ్డి ఇలవల కృష్ణారెడ్డి కుమారులు వెంకటస్వామి రెడ్డి, ఇలవల వెంకారెడ్డి కుమారుడు లక్ష్మీనరసింహారెడ్డి సుమారు 2 లక్షల రూపాయల వ్యయంతో సొంతంగా శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం పడమర వైపున కళ్యాణ కట్టను నిర్మిస్తున్నారు.

## పొంగలి షెడ్డు



దేవస్థానానికి తూర్పువైపున 1989వ సం॥లో అప్పటి ఆలయ ఛైర్మన్ మాదిరాజు వెంకట సుబ్బారావు హయాంలో దేవస్థానం నిధులతో పొంగలి షెడ్డు నిర్మింపబడింది. ఇందులో 64 పొయ్యిలు ఉన్నాయి. అందులో 32 పొయ్యిలకు గ్యాస్ సిలెండర్లను బిగించి కనీస చార్జీలు వసూలు చేస్తున్నారు. భక్తులు ఇక్కడ ప్రతినిత్యం పొంగలి పెట్టుకొని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి నైవేద్యం సమర్పించుకుంటారు.

## కళ్యాణ మండపం




శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి ఆనుకొని తూర్పు వైపున 1984వ సంవత్సరంలో అప్పటి ఆలయ ఛైర్మన్ మట్టుపల్లి నాగేశ్వరరావు హయంలో దేవస్థానం నిధులతో కళ్యాణ మండపం నిర్మించారు. ఇక్కడ ప్రతి సంవత్సరం షుమారు వెయ్యి వివాహాలు జరుగుతాయి. ఒక్కొక్క వివాహానికి దేవస్థానం వారు రూ. 200/–టిక్కెట్టు వసూలు చేసి, ప్రతి సంవత్సరం తేదీల వారీగా జరిగే వివాహాలను రిజిష్టర్ నమోదు చేస్తారు. వివాహం చేసుకొనే వారికి బ్రాహ్మణులు, డోలు సన్నాయి వారు కూడా ఇక్కడ ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. ముహూర్తాలతో సంబంధం లేకుండా నిత్యం ఇక్కడ వివాహాలు జరుగుతూంటాయి. 24.08.2008 వ సంవత్సరంలో ఒకే రోజు ఒకే ముహూర్తాన ఈ కళ్యాణ మండపంలో 113 వివాహాలు జరిగాయి.

## వాటర్ ట్యాంక్ మరియు టాయిలెట్ బ్లాక్



జన్మభూమి పథకం క్రింద 1998 వ సంవత్సరంలో వాటర్ ట్యాంక్ మరియు శానిటరీ బ్లాక్ (మరుగుదొడ్ల) ను దేవస్థానం వారు నిర్మించారు.

కొండపై 60 వేల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను నిర్మించడం వలన నిత్యం భక్తులకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా ఉంది. భక్తుల మరుగుదొడ్ల అవసరాలు తీర్చేందుకు దేవస్థానంకు తూర్పున కొండదిగువన శానిటరీ బ్లాక్ ఉన్నది.

## భవనాశి స్నానఘట్టం




శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి పాదసమీపంలో ఉన్న పవిత్ర భవనాశి తటాకంలో నిత్యంభక్తులు స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకుంటారు. సుమారు 800 ఎకరాల విస్తీర్ణం గల భవనాశి చెరువును 1918వ సం॥లో నిర్మించారు. నాటి నుండి భవనాశి నిత్యం నీటితో కళకళలాడుతూ ఉన్నది. ప్రతి రోజూ వేకువ ఝామునే మండల దీక్షాపరులు భవనాశిలో స్నానమాచరించి తడి బట్టలతో స్వామి వారికి ప్రదక్షిణలు చేస్తారు. భవనాశి చెరువును అభివృద్ధి చేసి పర్యాటకులను కూడా ఆకర్షించేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ వారు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. చెరువు మధ్యలో డిస్నీల్యాండ్‌ను ఏర్పాటు చేసి మరపడవల ద్వారా పర్యాటకులను అక్కడకు చేరుకొనేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భవనాశి



చెరువుకు తూర్పువైపున షుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన ఎత్తిపోతల పథకం క్రింద 3600 ఎకరాలకు సాగునీరు అందుతున్నది. పడమరవైపున సాగర్ కాలువల ద్వారా 6 గ్రామాలలోని 5 వేల ఎకరాలకు సాగునీరు అందు తున్నది. అంతేకాకుండా చెరువు పై ఆధారపడి సుమారు 200 మంది జాలర్లు జీవిస్తున్నారు. నిత్యం తనలో స్నానమాచరిస్తున్న భక్తకోటి జనులకు పవిత్ర భవనాశి మోక్షమార్గాన్ని కల్పిస్తుందని భక్తుల నమ్మకం.

భవనాశి చెరువును రిజర్వాయర్‌గా మార్చి భక్తులకు ఆహ్లాదపరిచేందుకు రైతులకు సాగునీరు అందించేందుకు కేంద్ర మానవ వనరుల శాఖ సహాయమంత్రి శ్రీమతి దగ్గుబాటి పురంధరేశ్వరి కృషితో 27 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు శంఖుస్థాపన చేశారు. పనులు శరవేగంగా జరుగుతున్నాయి.


**స్వామి వారి ఆభరణాలు**

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి భక్తులు అనేక మంది బంగారు, వెండి ఆభరణాలను సమర్పించారు. స్వామి వారికి బంగారు నామాలు, వెండి కవచం, కిరీటం, సూర్యప్రభ, వెండిపాదాలు, మకరతోరణం, కర్ణపత్రాలు, సర్వాంగములు ఉన్నాయి. ఇంకా పూజలకు కావలసిన వెండి బిందె, వింద్యావరలు, కళ్లు, వెండి పంచలోహ హారాలు ఇతర వస్తువులు అనేకం ఉన్నాయి. ఇటీవల టి.అగ్రహారంనకు చెందిన రామినేని రాజేంద్రప్రసాద్ స్వామి వారికి వెండి మకరతోరణం సమర్పించారు. నాగులపాడు గ్రామానికి చెందిన బోడెంపూడి ఆంజనేయులు స్వామి వారి గర్భగుడికి ఇత్తడి ద్వారశాఖలు సమర్పించారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి భక్తులు ఆకుపూజలు నిర్వహించేందుకు పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని గతంలో దేవస్థానంలో ఉద్యోగిగా పనిచేసి ప్రస్తుతం కోటప్పకొండ దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తున్న పోలవరపు చంద్రశేఖర్, ప్రమీల దంపతులు సమర్పించారు.

## హనుమత్ వ్రత మండపం

ఆలయంలో నిత్యం వ్రతములు, పూజలు నిర్వహించేందుకు హనుమత్ వ్రత మండపం నిర్మాణం జరగనున్నది. ఈ నిర్మాణం కొరకు నాగులపాడు గ్రామమునకు చెందిన యన్.ఆర్.ఒ.బోడెంపూడి ఆంజనేయవరప్రసాద్ రు. 85,000/-లు విరాళంగా ఇచ్చారు.

# ఇంటర్నెట్‌లో శ్రీ ప్రసన్నాంజనేస్వామి వారి దేవస్థానం




విశ్వవ్యాపితమైన ఇంటర్ నెట్ లో శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం గురించిన పూర్తి సమాచారంతో సైట్ ఏర్పాటు చేయడంతో స్వామి వారిని గురించిన సమాచారాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలుసుకొనేందుకు భక్తులకు అవకాశం కలిగింది. అద్దంకి మండలం, నాగులపాడు గ్రామానికి చెందిన బోడెంపూడి ఆంజనేయవరప్రసాద్ స్వామిపై ఉన్న భక్తితో ఈ వెబ్‌సైట్‌ను తయారు చేశారు. ముంబయిలోని టాటా కన్సల్టెన్సీలో ఉద్యోగం చేస్తున్న ఆంజనేయవరప్రసాద్ సంక్రాంతి పర్వదినం రోజున శ్రీ స్వామి వారిని దర్శించుకొని మనస్సులో స్వామి వారికి ఏదో ఒకటి చేయాలని సంకల్పించుకున్నాడు. వెంటనే స్వామి వారిని గురించి విశ్వవ్యాప్తంగా భక్తులకు సమాచారం అందించాలని సంకల్పించారు. స్వంత ఖర్చులతో స్వామి వారి పేరు మీద ఇంటర్నెట్‌లో సైట్‌ను రిజిష్టర్ చేయించారు.

www.singara konda.com పేరుతో ఇంటెర్నెట్‌లో దేవస్థానం, స్వామి వారిని గురించి పూర్తి సమాచారం, ఫోటోలను పొందుపరచారు. ఈ సైట్‌ని స్వామి వారి 50వ వార్షిక తిరునాళ్ళరోజున ప్రారంభించారు. అంతేకాకుండా దేవస్థానం పేరు మీద ఒక ఈమెయిల్‌ను కూడా ఏర్పాడు చేశారు. ఈ సదుపాయం ద్వారా ప్రపంచంలో ఎక్కడినుండైనా భక్తులు తమ అభిప్రాయా లను, డొనేషన్లను పంపవచ్చు. దేవస్థానంలో లభించే సౌకర్యా లను eosingarakonda @ yahoo.com మెయిల్ ద్వారా భక్తులు పొందవచ్చు.



**టి.టి.డి. వారి నిధులతో 58 లక్షలతో కళ్యాణ మండపము మరియు 50 లక్షలతో 30 గదుల వసతి సముదాయ నిర్మాణము జరుగుతుంది.**



**సింగరకొండ క్షేత్రంలో ఒకే రోజు ఒకే ముహూర్తాన 113 వివాహాలు జరిగాయి.**

# పర్యాటక క్షేత్రంగా సింగరకొండ

సింగరకొండ పుణ్యక్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ కృషి చేస్తున్నారు. ముందుగా టూరిజం వారి సహకారంతో భవనాశి చెరువు మధ్యలో ఐలాండ్ చేసి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి 30 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలును సిద్ధం చేశారు. ఐలాండ్ వద్దకు వెళ్ళేందుకు మరబోట్లును కూడా ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా అద్దంకి - నార్కెట్‌పల్లి రహదారికి రెండు వైపుల కలిసే విధంగా దేవస్థానం ముందు రోడ్డు డబుల్ రోడ్డుగా మార్చేందుకు కూడా శాసనసభ్యులు రవికుమార్ కృషి చేస్తున్నారు.


భవనాసి చెరువులో ఆంజనేయస్వామి విగ్రహం నమూనా

# దేవస్థానం వాస్తు

వాస్తు ఆగమన శాస్త్రం ప్రకారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి క్షేత్రం ఉత్తర ఈశాన్య దిశగా సువిశాలమైన భవనాశి తటాకం నిత్యం నీటితో ఉండటం ఈ క్షేత్రం ప్రత్యేకత. దక్షిణ నైరుతీ దిశగా కొండ వుండటం, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి మూల విరాట్‌కు ప్రతినిత్యం అభిషేకాలు పూజలు జరగడం విశేషం.

ప్రతినిత్యం ఇక్కడ వేద పారాయణం జరుగుతుంది.



# హనుమంతుడు విశ్రమించిన చోటు

హనుమంతుడు సీతాన్వేషణ సమయంలో ఈ శింగరకొండలో కొద్దిసేపు విశ్రమించాడని చెబుతారు. కాబట్టి ఇక్కడ ఆలయంలో స్వామి దక్షిణ ముఖంగా కొలువై ఉన్నాడని అంటారు. ఇలాంటి ఆలయాలు చాలా అరుదుగా కనిపిస్తాయి. అదే ఇక్కడి విశేషం. ఈ స్వామిని పూజించడం వలన శత్రు సమూహాన్ని సులభంగా జయించవచ్చునని, సర్వకార్యసిద్ధి లభిస్తుందని అంటారు. దక్షణముఖముగా నుండి శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించి సేవించినచో భక్తులకు అంతర్గత, బహిర్గత శత్రువులను జయించి స్వామి అనుగ్రహం పొందగలరని సుందరాకాండలో తెలుపబడింది.

# "అద్దంకి సీమ" లో శింగరకొండ క్షేత్రం

శింగరకొండ క్షేత్రం అద్దంకికి సమీపంలో ఉన్నది. అద్దంకి ఎంతో చారిత్రక

ప్రాధాన్యం గల ప్రాంతం. ఆంధ్రప్రదేశ్‌లో కాకతీయ సామ్రాజ్యాన్ని తురుష్కులు ఆక్రమించుకున్న తరువాత దక్షిణ తీరాంధ్రలో ప్రోలయవేమారెడ్డి స్వతంత్రించి తురుష్కులను కృష్ణానది దక్షిణభాగం నుండి తరిమివేసి క్రీ॥శ 1324లో అద్దంకిని రాజధానిగా చేసుకొని రెడ్డి రాజ్యాన్ని స్థాపించాడు. క్రీ॥శ॥ 1424 వరకు అద్దంకి వీరి రాజధానిగా కొనసాగింది. తరువాత వేమారెడ్డి కుమారుడైన అనపోతారెడ్డి రాజధానిని అద్దంకి నుండి కొండవీడుకు మార్చాడు.




## హనుమంతుని నవ రూపాలు

ప్రాకార మండపంలో దక్షిణ భాగాన గోడ లోపలి వైపు హనుమంతుని తొమ్మిది రూపాలుగా చెప్పబడే ప్రసన్నాంజనేయ స్వామి, వీరాంజనేయస్వామి, వింశతిభుజ ఆంజనేయస్వామి (20 చేతులతో), పంచముఖ ఆంజనేయస్వామి (ఐదు ముఖాలతో), అష్టాదశ భుజ ఆంజనేయస్వామి (32 చేతులతో), వామనాకార ఆంజనేయస్వామి చిత్రీకరించబడ్డారు. అదే విధంగా ప్రాకారపు పశ్చిమ గోడకు సుందరాకాండ చిత్రీకరించబడి ఉన్నాయి. ఈ చిత్రాలన్నీ ఎంతో కళాత్మకంగా కనిపిస్తాయి. ఇవి అప్పటి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మరియు అసిస్టెంట్ కమీషనర్ జిఆర్‌కె ఆనంద్ కుమార్ హయంలో చిత్రీకరించబడ్డాయి.

# దేవస్థానాన్ని సందర్శించిన ప్రముఖులు

రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన దేవస్థానాలలో ఒకటైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానాన్ని పీఠాధిపతులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, రాష్ట్రస్థాయి న్యాయమూర్తులు, ఐఏయస్, ఐపిఎస్ అధికార్లు, ప్రముఖ సినీ నటులు ఎంతో మంది సందర్శించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

**డా॥ మర్రి చెన్నారెడ్డి :**



1979 వ సంవత్సరంలో అప్పటి రాష్ట్రముఖ్యమంత్రి డా॥ మర్రి చెన్నారెడ్డి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అప్పటి అద్దంకి శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి ఆహ్వానం మేరకు దేవస్థానం పునరుద్ధరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి 13.04.1979లో శంఖుస్థాపన చేశారు.

**కంచిపీఠాధిపతి విజయేంద్ర సరస్వతి :**



1994 వ సంవత్సరంలో కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారిని దర్శించి స్వయంగా స్వామి వారికి ప్రదోషకాలార్చన పూజ చేశారు. స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన గంగ సింధూరం వర్ణంలో ఉన్న పట్టు శాలువాను విజయేంద్ర సరస్వతి సమర్పించారు.

**శృంగేరి జగద్గురువులు :** జగద్గురువు శంకరాచార్య శృంగేరి పీఠాధిపతులు ఈ క్షేత్రాన్ని దర్శించి స్వామి వారికి స్వయంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిపై ధ్యానశ్లోకాన్ని రచించి అర్చక స్వాములకు ఇచ్చారు. నాటి నుండి నేటి వరకు ప్రతిరోజు అదే ధ్యాన శ్లోకం దేవస్థానంలో పారాయణం జరుగుతున్నది. పూజానంతరం జగద్గురువులు

దేవస్థానం ప్రక్కన గల కళ్యాణ మండపంలో ధార్మికోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దివ్యక్షేత్రంగా దినదినాభివృద్ధి చెందుతుందని ఆశీర్వదించారు.

**ప్రభుదత్త బ్రహ్మచారి :** కాశీ పట్టణ నివాసులు, పండితులు ప్రభుదత్త బ్రహ్మచారి శ్రీ స్వామి వారిని దర్శించి పూజలు నిర్వహించారు.

**జ్యోతిష్య సిద్ధాంతి :** ఈ ప్రాంతంలో ప్రముఖ జ్యోతిష్యశాస్త్ర పండితునిగా ప్రసిద్ధిచెందిన తక్కెళ్ళపాడు అయ్యవార్ల జ్యోతిష్య గురువు కొప్పరం గ్రామస్తులు చింతలపాటి వీర నీలకంఠా కుటుంబరాయ సిద్ధాంతి శింగరకొండలో వేంచేసిన శ్రీ ప్రసన్నాంజనేయస్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల దివ్యక్షేత్రాన్ని దర్శించారు. వీరు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారిపై సుప్రభాతం, ప్రపత్తి, మంగళ అష్టకరములు రచించి స్వామి వారికి సమర్పించారు. ఆనాటి ఒంగోలు దేవాదాయశాఖ అసిస్టెంటు కమీషనర్ జి. అనంతనారాయణ, అప్పటి దేవస్థానం ఛైర్మన్ మాదిరాజు వెంకటసుబ్బారావు ఆ గీతాలను పుస్తక రూపంలో ప్రింటు చేయించారు.

**నారా చంద్రబాబునాయుడు :**

భక్తులపాలిటి కొంగుబంగారం కోరిన కోర్కెలు తీర్చే శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానాన్ని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో 1996 నుండి వరుసగా నాలుగు సార్లు సందర్శించడం విశేషం. 1996లో తొలిసారిగా పార్లమెంటు ఎన్నికల ప్రచారం సందర్భంగా 10.04.1996న చంద్రబాబు స్వామి వారిని దర్శించుకొన్నారు. మార్టూరు అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా



ముండ్లమూరు ప్రచారానికి వెళుతూ 26.02.1997న రెండవసారి చంద్రబాబు స్వామి

వారిని దర్శించుకున్నారు. మూడవసారి పార్లమెంటు మధ్యంతర ఎన్నికల సందర్భంగా 13.02.1998న చంద్రబాబు హెలికాప్టర్‌లో శింగరకొండవచ్చి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాల్గవ సారి ప్రతిపక్ష నేత హోదాలో అద్దంకి ఏరువాక యాత్ర సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు.

**జి.యం.సి. బాలయోగి :**



అప్పటి లోక్‌సభ స్పీకర్ జి.యం.సి. బాలయోగి రెండుసార్లు స్వామి వారి క్షేత్రాన్ని దర్శించారు. మార్టూరు ఉప ఎన్నికల ప్రచారం నిమిత్తం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖామంత్రి హోదాలో బాలయోగి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారిని దర్శించుకొని తన మనసులోని కోరికను స్వామి వారికి చెప్పుకున్నారు. స్వామి వారిని వేడుకొన్న కోర్కెలు నెరవేరడంతో లోక్‌సభ స్పీకర్‌గా ఢిల్లీలో తీరికలేకుండా బిజీగా ఉన్నప్పటికీ స్వామి వారిపై కృతజ్ఞతగా రెండవసారి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయపూజారులతో మాట్లాడుతూ మొదటిసారి వచ్చినప్పుడు తాను కోరుకున్న కోర్కెలు నెరవేరాయని, అందువలనే రెండవసారి స్వామి వారిని దర్శించుకున్నట్లు స్వయంగా వెల్లడించారు.

**డా॥ వై.యస్.రాజశేఖర్ రెడ్డి :**



రాష్ట్ర ముఖ్యమంత్రిగా డా॥ వై.యస్. రాజశేఖర్ రెడ్డి మూడుసార్లు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిసారిగా పార్లమెంటు సభ్యుని హోదాలో ఆలయంలో మేదరమెట్లకు చెందిన



యర్రం చినపోలిరెడ్డి నిర్మించిన పడమర రాజగోపురం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాజశేఖర రెడ్డి సతీసమేతంగా విచ్చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి రాజశేఖర రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రం చినపోలిరెడ్డి కుటుంబసభ్యులుతోపాటు ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, నరసరావుపేట శాసనసభ్యులు కాసు వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెండవసారి రాష్ట్ర ప్రతిపక్షనాయకుని హోదాలో జనచైతన్య యాత్రలో భాగంగా అద్దంకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి శింగరకొండలో స్వామి వారిని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. మూడవ సారి ముఖ్యమంత్రి హోదాలో భవనాశి చెరువు రిజర్వాయర్ నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా శ్రీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**మంత్రులు :**

కేంద్ర మంత్రి శ్రీమతి దగ్గుబాటి పురంధ్రేశ్వరి, పనబాక లక్ష్మి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు యతి రాజారావు, దామచర్ల ఆంజనేయులు, మోపిదేవి వెంకట రమణ, కాసు కృష్ణారెడ్డి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, కోడెల శివప్రసాద్, నెట్టెం రఘురాం,



కొణిజేటి రోశయ్య, జి.వి. శేషు, నెదురుమల్లి జనార్ధనరెడ్డి, రాజ్యలక్ష్మిలతో పాటు లెక్కకు మించిన మంత్రులు, జిల్లాలోని అందరు శాసనసభ్యులు, రాష్ట్ర నలుమూలలకు చెందిన శాసనసభ్యులు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు తదితర ఎంతోమంది ప్రజాప్రతి నిధులు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.



**ఐ.ఏ.ఎస్., ఐ.పి.యస్., అధికారులు :**



శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి క్షేత్రాన్ని ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకూ పనిచేసిన అందరు జిల్లా కలెక్టర్లు ఎస్పీలు సందర్శించారు. జిల్లాకు ఏ అధికారి బదిలీపై వచ్చినా ముందుగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్న తరువాతే విధులలోకి హాజరవుతారు. జిల్లా కలెక్టర్లు ఉదయలక్ష్మి, కృష్ణబాబు, దేవానంద్, ఎస్పీ మహేష్‌చంద్ర లడ్హా, ఐ.పి.ఎస్.,



అధికారి కె.ఆర్.ఎం. కిషోర్‌కుమార్‌లతో పాటు రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్న వివిధ ప్రభుత్వ శాఖల సీనియర్ ఐ.ఏ.యస్., ఐ.పి.యస్., అధికారులు ఉన్నత వ్యాపార వేత్తలు శ్రీ స్వామివారిని దర్శించు కున్నారు.

**న్యాయమూర్తులు :** జిల్లా న్యాయమూర్తులతోపాటు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టీస్ స్వామి, జస్టీస్ సోమశేఖర్ ఇంకా ఎంతోమంది న్యాయమూర్తులు, ప్రముఖ న్యాయవాదులు శ్రీ స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

**సినీనటులు :**

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానాన్ని ప్రముఖ సినీనటులు ఎంతోమంది దర్శించారు. సినీనటులు సుత్తివేలు, కోట శ్రీనివాసరావు, శ్రీహరి, గుండు హనుమంతరావు, ఏవియస్, జయంలలిత, గిరిబాబు, నర్రా వెంకటేశ్వరరావు, ధర్మవరపు సుబ్రమణ్యం, సురేష్, ఐరెన్‌లెగ్ శాస్త్రి, ఫైటింగ్ మాస్టర్ రాజు, చలపతిరావు, కొల్లా అశోక్ కుమార్ తదితర సినీనటులు స్వామి వారిని దర్శించుకున్నారు. హాస్యనటులు ధర్మవరపు సుబ్రహ్మణ్యం 'ఛల్ మోహనరంగా' సీరియల్‌ను దేవస్థానంలోనే ప్రారంభించారు. 'మంచిని పెంచాలి' సినిమాలో శింగరకొండ తిరునాళ్ళ ఉత్సవాలను షూటింగ్‌చేసి చూపించారు. ఇటీవల గోవాడకు చెందిన సినీ దర్శకులు చౌదరి దర్శకత్వంలో 'చిలిపి కృష్ణుడు' సినిమా ఇక్కడే పూర్తిచేసుకొని విడుదలైంది.





గూగుల్ శాటిలైట్ ద్వారా సింగరకొండ క్షేత్రము, భవనాసి చెరువు, గోపాలపురం చిత్రాలు



# దేవస్థానం ప్రాంగణంలో ఇతర ఆలయాలు

**గణపతి ఆలయం :**



ఆలయ ప్రాంగణంలో ప్రధాన ఆలయానికి నైరుతిలో తూర్పు ముఖంగా గణపతి ఆలయం ఉంది. దాతలు యలమంచలి రామలింగారెడ్డి దాతృత్వంతో 1999లో గణపతి ఆలయం పునరుద్ధరించబడింది. భక్తులు నిత్యం స్వామి వారికి పూజలు నిర్వహిస్తుంటారు. హిందూ సాంప్రదాయం ప్రకారం భక్తులు, తాము చేపట్టిన కార్యాలు ఎలాంటి ఆటంకాలు కల్పించకుండా నిర్విఘ్నంగా జరపమని వేడుకొంటూ మొదటగా గణపతిని పూజిస్తారు. వినాయక చవితి, మొదలైనవి అన్ని పర్వదినాలలో ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దేవస్థానంలో జరుగేవార్షిక బ్రహ్మోత్సవాలు గణపతి పూజతోనే ప్రారంభమవుతాయి.

**శ్రీ సుబ్రమణ్యేశ్వర ఆలయం**



దేవస్థానానికి ఆగ్నేయంలో ఉత్తర ముఖంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం ఉంది. ప్రాంగణంలో మూలన రావిచెట్టు క్రింద ప్రతిష్ఠించబడిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి చుండూరి హరగోపాల్ దంపతులు వెండి ఆభరణాలను చేయించి ఇచ్చారు. రావిచెట్టుకు ఎలాంటి ఆటంకం లేకుండా చెట్టు మొదలు ఆలయంలో వుండేటట్లు ఆలయం కట్టబడింది. కాన చూపరులకు ఈ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలోనే రావిచెట్టు ఉన్నట్టుగా శాఖోపశాఖలుగా ఆలయంపై గొడుగులా విస్తరించినట్లు కనిపిస్తుంది. ఈ దేవతామూర్తికి ప్రతిరోజు భక్తులు పూజాధికాలు నిర్వహిస్తున్నారు.

భక్తులు ప్రసన్నాంజనేయస్వామిని దర్శించిన తరువాత సంతానార్థులు శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామిని దర్శించుకుంటారు. ఇచ్చట సుప్రమణ్య షష్టి ప్రతి ఆది మంగళవారాలలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరుగును.

## భక్తాంజనేయ స్వామి దేవస్థానం



క్షేత్రంలోని ప్రధాన ఆలయానికి ఎడమవైపు తూర్పు ముఖంగా మరో ఆంజనేయుని ఆలయం ఉంది. ఈ ఆలయంలో స్వామి భక్తాంజనేయుడుగా దర్శనమిస్తాడు. సుమారు 1945 ప్రాంతంలో దూదేకుల కులానికి చెందిన షేక్ సాదు అనే భక్తుడు మొదట భక్తాంజనేయస్వామి ఆలయాన్ని రాతితో నిర్మింపజేశాడు. అప్పటి నుండి స్వామి వారికి భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. కానీ ప్రస్తుతం ఈ దేవస్థానం పూర్తిగా శిధిలంకావడంతో దేవస్థానం దాతల సహాయంతో సుమారు 7 లక్షల రూపాయల వ్యయంతో పశ్చిమ ముఖంగా దేవస్థానం, ముఖమండపం పునఃనిర్మాణం జరిగినది. ఇక్కడ నిత్యం ధూప,దీప, నైవేద్యం, అర్చనలు జరుగుతుంటాయి.



## శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానం



శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి క్షేత్రానికి పడమర వైపుగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి వెళ్లే మెట్ల మార్గానికి కుడివైపుగా శ్రీరామనామ జపసేవాశ్రమం ఉన్నది. ఈ దేవస్థానంలో శ్రీ హనుమత్ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి కొలువుదీరి ఉన్నాడు. ఇచ్చట నిత్యనైవేద్యాలు పూజలు విశేషంగా జరుగుతాయి.

## శ్రీ గాయత్రీ అమ్మవారి దేవస్థానం :



శింగరకొండలో శ్రీ గాయత్రీ అమ్మవారి దేవస్థానం భక్తుల విరాళాలతో 2006 లో టెక్కం గురవయ్య సారథ్యంలో నిర్మించారు. ఈ ఆలయంలో గణపతి, అన్నపూర్ణమ్మ విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు. ఇక్కడ 108 రోజులు గాయత్రి మంత్ర జప యజ్ఞం జరిగింది. ధ్వజస్థంభం, శిఖర కలశ ప్రతిష్ఠ జరిగింది. దసరా నవరాత్రులతో పాటు అన్నీ పర్వదినాలలో ప్రత్యేక పూజలు శ్రీ అమ్మవారికి జరుగుతుంటాయి.

## శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం :



శ్రీ ప్రసన్నాంజనేయుస్వామి వారి దేవస్థానానికి వెళ్ళే దారిలో మొదటగా ఆర్చ్ గేటు ప్రక్కగా శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయం అన్నీ హంగులతో విశాలమైన ప్రదేశంలో నిర్మాణం జరుగుచున్నది. శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధర్వర్యంలో 19 మంది సభ్యులతో సుమారు య.1-00 విస్తీర్ణంలో దాతలు, భక్తుల సహకారంతో 1.5 కోట్ల వ్యయంతో 12.12.2008 న శంఖుస్థాపన చేసుకొని శరవేగంగా ఆలయం నిర్మాణం జరుగుచున్నది. ఈ ప్రాంగణంలో అయ్యప్పస్వామితో పాటు వినాయకుని గుడి,

మాలికాపురి రత్తమ్మ గుడిని కూడా నిర్మిస్తున్నారు. నిత్యం అయ్యప్పస్వామి దీక్షలు చేసుకునే వారికి అన్నీ సౌకర్యాలను కల్పిస్తూ, అన్నదానం కూడా ఏర్పాటు చేయనున్నారు. భక్తుల అన్నదానం కొరకు శాశ్వత అన్నదాన కమిటీ కూడా ఏర్పాటు కానున్నది. కాకాని రాధాకృష్ణమూర్తి, బద్దుల రామాంజనేయులు, తన్నీరు వీరరాఘవులు ఆధ్వర్యంలో పవిత్రీకృతమైన ఈ దేవాలయ నిర్మాణం త్వరలో పూర్తి చేసుకొని విగ్రహ ప్రతిష్ఠ జరగనున్నది. ఆలయ వివరములు కావలసినవారు 9392074759, 9848709890, 9908781018 నెంబర్లకు సంప్రదించగలరు.

## శ్రీ పోలేరమ్మ వారి దేవస్థానము

శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి దేవస్థానము గాట్ రోడ్డుకి ఎదురుగా పురాతనమునందు ఉన్న గ్రామ దేవత పోలేరమ్మ వారు నిత్యం భక్తులచే పూజలందుకుంటున్నది. ప్రతి ఆది, మంగళ శ్రావణ మాసం, కార్తీక మాసం తదితర పుణ్య దినాలలో సమీప సింగరకొండపాలెం గ్రామస్తులతో పాటు భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. సంతానం లేని వారు, గాలి, భూత, ప్రేతాల నుండి బాధించబడేవారు అమ్మవారిని దర్శించుకున్నట్లయితే వారికి పూర్తిగా నయమై సుఖ సంతోషాలతో జీవిస్తారు. ఈ ఏడాది ప్రముఖ సినీ నటులు కొల్లా అశోక్ కుమార్ సుమారు రూ. 4 లక్షల సొంత ఖర్చుతో ఆలయాన్ని పున:నిర్మించారు. వీరు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయమునకు స్టెయిన్‌లెస్ స్టీలుతో క్యూ లైన్లను కూడా నిర్మించారు.



# దేవస్థానంలో పూజా టిక్కెట్ల వివరములు

| పూజ | రేటు | ప్రవేశం | సమయం |
|---|---|---|---|
| మూలవిరాట్ అభిషేకం | రు.116/- | ఇద్దరికి | ఉ.గం.6-00 లనుండి ఉ. 7-00 |
| మూలవిరాట్‌కు ఆకుపూజ | రు. 116/- | ఇద్దరికి | ఉ. గం. 7-30 నుండి సా॥ 6-30 |
| ప్రదోషకాలార్చన | రు. 116/- | ఇద్దరికి | రా. గం. 7-10 నుండి ఉ. 7-45 |
| పంచహారతి | రు. 30/- | ఇద్దరికి | మ.గం.1.00 నుండి 1.30 |
| ఆకుపూజ | రు. 50/- | ఇద్దరికి | ఉ. 7.30 నుండి మ. 12.30 |
| | | | మ. గం. 2.30 నుండి సా. 6.30 |
| వాహనపూజ | రు. 20/- | ద్విచక్రవాహనాలకు | |
| వాహనపూజ | రు. 50/- | 4 చక్రాల వాహనాలకు | |
| వాహనపూజ | రు. 100/- | 6 చక్రాల వాహనాలకు | |
| ఉపనయనం | రు. 58/- | | |
| అన్నప్రాశన | రు. 25/- | | |
| వివాహాలు | రు. 200/- | | |
| కేశఖండన | రు. 10/- | | |
| చెవిపోగులు | రు. 5/- | | |
| లడ్డు | రు. 5/- | | |
| పులిహోర | రు. 5/- | | |
| గంగసింధూరం డబ్బా | రు. 5/- | | |
| స్వామివారి పాకెట్ ఫోటో | రు. 2/- | | |
| వెండి డాలర్ | రు. | | |
| రాగి డాలర్ | రు. | | |



# భక్తులకు వసతి సౌకర్యాలు

రాష్ట్రం నలుమూలల నుండి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారిని దర్శించుకొనే భక్తులకు దేవస్థానం వారు శింగరకొండలోనే అన్ని వసతి సౌకర్యాలును కల్పిస్తున్నారు. భక్తులు వుండేందుకు వసతి గదులు, మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు ఆహ్లాదం కొరకు గార్డెన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు.

## మారుతి భవన్



భక్తుల విరాళాలు, దేవస్థానం వారి నిధులతో ఆలయానికి ఎదురుగా కొండ దిగువ భాగాన సుమారు 40 లక్షల వ్యయంతో 30 గదులు మారుతీ భవన్ వసతి సముదాయాన్ని నిర్మించారు. ఒక్కోగదికి రు. 1,25,000/- ఇచ్చిన దాత పేరు మీదుగా గది నిర్మాణం జరిగింది. దాతకి సంవత్సరంలో 90 రోజులు ఒక గది ఉచితంగా ఇవ్వబడును. గది నిర్మాణానికి రూ. 25000/-లు చెల్లించిన దాతలకు సంవత్సరంలో 18 రోజులు గది ఉచితంగా ఇవ్వబడును. ప్రతి గదిలో డబల్‌కాట్ బెడ్, అటాచ్‌డ్‌బాత్‌రూమ్స్, మంచినీరు, ఫర్నిచరు సౌకర్యం ఉంది. మారుతీ భవన్‌కు ముందు ఇరువైపులా పూలమొక్కలు, గడ్డిమైదానంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఒక్కొక్కగదికి రోజుకు రూ. 200/-లు, ఏసి గదికి రూ. 400/- చొప్పున దేవస్థానం వారు వసూలు చేస్తున్నారు. గదులు కావలసినవారు

దేవస్థానం కార్యాలయంలో సంప్రదించవచ్చు లేదా దేవస్థానం వారి ఫోను 08593 - 223319 ద్వారా ముందుగానే రిజర్వు చేసుకొనవచ్చు.

## దామచర్ల ఆంజనేయులు - సక్కుబాయమ్మ విఐపి అతిథి గృహం



మాజీ మంత్రివర్యులు దామచర్ల ఆంజనేయులు సక్కుబాయమ్మ దంపతులు మరియు దేవస్థానం వారు శింగరకొండలో మారుతీ భవన్‌కు తూర్పువైపున అన్ని వసతులతో విఐపి అతిథి గృహాన్ని నిర్మించారు. ఈ అతిథి గృహం నిర్మాణానికి మొత్తం 12 లక్షల రూపాయల వ్యయం కాగా సగం దామచర్ల ఆంజనేయులు మిగతా దేవస్థానం వారు భరించారు. దేవస్థానం అధీనంలో ఉన్న ఈ అతిథి గృహంలో మొత్తం నాలుగు సూట్‌లు ఉన్నవి. ప్రతి సూట్‌లో విశాలమైన గదులు, ఎటాచ్‌డ్ బాత్‌రూమ్స్, వెయిటింగ్ హాలు, ఎ.సి., నీటి సౌకర్యం ఉన్నది. ఒక్కొక్క సూటుకు రోజుకు రు. 300/- లు ఎసి సూట్ రు. 500/-లు చొప్పున దేవస్థానం వారు వసూలు చేస్తున్నారు. కావలసిన వారు దేవస్థానం వారి ఫోన్ నెంబరు 08593-223319 కు ఫోన్ చేసి రిజర్వు చేసుకోవచ్చును.

## పంచాయతీరాజ్ అతిథి గృహం



జిల్లా పరిషత్ వారిచే నాలుగు గదుల పంచాయతీ రాజ్ అతిథి గృహం నిర్మాణం జరిగింది. ఒక్కొక్క గదికి రోజు రు. 200/-లు చొప్పున వసూలు చేస్తారు. ఫర్నిచర్, పెయింటింగ్ పూర్తయిన తరువాత ఈ అతిథి గృహం పంచాయతీరాజ్ వారు దేవస్థానం వారికి స్వాధీనం చేస్తారు.

**మట్టుపల్లి నాగేశ్వరరావు వసతి గృహం:**

శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ మట్టుపల్లి నాగేశ్వరరావు కుమారుడు మట్టుపల్లి ప్రభాకరరావు 5 సం॥ల క్రితం దేవస్థానానికి ఎడమవైపున వసతి గృహాన్ని నిర్మించారు. ఇందులో అన్ని సౌకర్యాలు ఉన్నాయి.

**ఎపిఎస్ఇబి గెస్ట్ హౌస్**

**(విద్యుల్లత) :**



దేవస్థానానికి ఎదురుగా కుడిప్రక్క పది సంవత్సరాల క్రితం విద్యుల్లత పేరుతో ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ వారు అతిథి గృహం నిర్మించారు. ఇందులో రెండు సూట్‌లు, డైనింగ్‌హాలు, కామన్ హాలు, రెండు బెడ్‌రూములు, నీటిసౌకర్యం, ఫర్నిచర్ ఇతర అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ గెస్ట్‌హౌస్‌లో ముందుగా ఎలక్ట్రిసిటీ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇస్తారు. ఖాళీగా ఉన్నప్పుడు ఇతరులకు కేటాయిస్తారు.

భక్తుల సహకారంతో నిర్మించిన మేదరమెట్ల సత్రం, ద్వారకపాడు సత్రం, అద్దంకి, నాగులపాడు, తిమ్మసముద్రం సత్రములు భక్తుల వసతికై ఏర్పడి ఉన్నవి. ఇవి కాకుండా ఇంకా శింగరకొండలో అన్ని కులాల వారు సత్రములను కట్టించారు. వీటిలో ఆయా కులాలకు చెందిన వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డాయి.

శింగరకొండలో వివిధ సామాజిక సత్రాలు

**కాకతీయ సేవా సమితి**

శింగరకొండలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం సన్నిధిలో కాకతీయ సేవా సమితి ఆధర్వర్యంలో సుమారు రూ. 70 లక్షల వ్యయంతో అన్నసత్రం మరియు కళ్యాణ మండపం నిర్మాణపనులు చురుకుగా సాగుచున్నవి. నిత్యం శింగరకొండకు వచ్చు కమ్మభక్తులకు సామాజిక, సాంస్కృతిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, వనభోజనాలు ఏర్పాటు చేయడం వంటి లక్ష్యాల సాధన కోసం కాకతీయ సేవా సమితి కృషి చేస్తున్నదని సమితి అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.



విద్య, వైద్య, ఉద్యోగ, వాణిజ్య, రాజకీయ, కళారంగాల్లో పేరు ప్రఖ్యాతులు పొందిన కమ్మవారి సహాయ సహకారాలతో కాకతీయ సేవా సమితి ఆవిర్భవించింది. సుమారు రూ. 40 లక్షల వ్యయంతో మూడు అంతస్తుల కళ్యాణ మండపం, రూ. 27 లక్షల వ్యయంతో 27 గదుల సముదాయంతో వసతి గృహాలకు 21.08.2002న శంఖుస్థాపన జరిగింది. నాటి నుండి ప్రతి సంవత్సరం తిరునాళ్ళరోజున అన్నదాన కార్యక్రమం జరుగుతున్నది. ప్రస్తుత నిర్మాణ పనులు జరుగుతున్నవి.


**వేమారెడ్డి సేవా సమితి :**



భక్తుల పాలిట కొంగుబంగారంగా కోరినకోర్కెలు తీర్చే శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో 2001వ సంవత్సరంలో వేమారెడ్డి సేవా సమితి ఏర్పడింది. రెడ్ల కులస్తుల సేవ, సంక్షేమం, స్వామి వారిని దర్శించే భక్తులకు సౌకర్యాలును కల్పించే లక్ష్యంగా ఈ సేవాసమితి ఏర్పాటు అయింది. రూ. 1-7 లక్షల వ్యయంతో ప్రభుత్వం నుండి 50 సెంట్ల స్థలం కొనుగోలు చేశారు. ఈ స్థలంలో త్వరలో కళ్యాణ

మండప భవన నిర్మాణం చేయనున్నారు. సమితి ఆవిర్భావం నుండి ప్రతి సంవత్సరం శింగరకొండ తిరునాళ్ళకు వేల మందికి అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు. 30.11.2007 న శంఖుస్థాపన చేసుకొని శరవేగంగా ప్రస్తుతం దాతల సహకారంతో అన్నీ వసతులతో విశాలమైన 20 గదుల నిర్మాణం జరిగింది. త్వరలో కుల,మతాలకు అతీతంగా సేవా భావంతో వృద్ధుల ఆశ్రమం, నిత్యాన్నదానం, పేదవిద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, భోజనశాల నిర్మాణం, కళ్యాణమండపం, వేమారెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. కమిటీ ప్రస్తుత గౌరవాధ్యక్షులుగా బోనాల రామగోపాలరెడ్డి, అధ్యక్షులుగా దుంపా కృష్ణారెడ్డి, కార్యదర్శిగా సంగు నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా మేడిగం ప్రభాకర్ రెడ్డి గార్లు వ్యవహరిస్తున్నారు. వ్యవస్థాపక కోశాధికారి మేడగం ప్రభాకర్ రెడ్డి మొట్టమెదట ఆలోచన కృషితో ఈ సత్ర నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. పెద్దలు వై.వి.భద్రారెడ్డి, మారెడ్డి వెంకటరెడ్డి, కామిరెడ్డి రామాంజనేయరెడ్డి, బి.హనుమారెడ్డి, పి.యలమందారెడ్డి తదితరుల సహకారంతో సత్రం పురోభివృద్ధి చెందుతున్నది. వివరములకు 98484 86858, 9848130678 లకు సంప్రదించగలరు.

**శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ బ్రాహ్మణ అన్నసత్రము :**



శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి చెంతన భవనాశికి ఎదురుగా శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ బ్రాహ్మణ అన్న సత్రం నెల కొల్ప బడింది. మాదిరాజు వెంకట సుబ్బారావు 1955వ సం॥లో సత్రాలకు శంఖు స్థాపన చేసి 1961లో రిజిష్టర్ చేయించారు. సత్రం తొలిలో అధ్యక్షులుగా ఉప్పలపాటి గోపాలరావు, కార్యదర్శిగా కామరాజు సీతారామాంజనేయులు, సహాయ కార్యదర్శిగా మిన్నెగంటి కోటేశ్వరరావు, కోశాధికారిగా దోనెపూడి సాంబయ్య, మాదిరాజు వెంకటసుబ్బారావుతో పాటు 8 మంది సభ్యులు ఉన్నారు. దాదాపు 30 సెంట్ల స్థలంలో 11 వసతి గదులు, వంటశాల, కళ్యాణ మండపం, మంచినీటి వసతి ఇతర అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రతి ఏటా స్వామి వారి

తిరునాళ్ళ సందర్భంగా ఇక్కడ అన్నదానం జరుగుతుంది. ప్రస్తుతం ఈ సత్ర అధ్యక్షులుగా పోలంరాజు వెంకటరమణారావు, ఉపాధ్యక్షులుగా ధేనువుకొండ సుబ్బారావు, కార్యదర్శిగా మైనంపాటి లక్ష్మీనారాయణ, కోశాధికారిగా త్రిపురారి భోట్ల చంద్రశేఖర శాస్త్రి వ్యవహరిస్తున్నారు. ఈ సత్రంలో 15.03.2006 నుండి నిత్యాన్నదానం జరుగుతుంది. నిత్యఅన్నదాన కమిటి ఛైర్మన్‌గా శ్రీ మాదిరాజు వెంకటసుబ్బారావు గారు వ్యవహరిస్తున్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య ధర్మసత్రం



శ్రీ ప్రసన్నాంజనేయం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల దివ్యక్షేత్రానికి నిత్యం వచ్చే ఆర్యవైశ్య భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించే నిమిత్తం 1956వ సంవత్సరంలో ఆర్యవైశ్యుల కృషి ఫలితంగా శింగర కొండలో శ్రీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య అన్నసత్రం స్థాపించారు. దేవస్థానానికి పడమర వైపున సుమారు 50 సెంట్ల విశాలమైన స్థలంలో ఉన్న ఈ సత్రంలో 10 వసతి గదులు, ఒక వంటశాల, మంచినీటి సౌకర్యం ఇతర అన్ని సౌకర్యాలు దాతల సహకారంతో నిర్మించబడ్డాయి. గత 49 సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం స్వామి వార్ల తిరునాళ్ళ రోజున ఆర్యవైశ్యులకు అన్నదానం చేస్తున్నారు. మిగతా రోజుల్లో భక్తులకు వసతి, వివాహాలు జరుగుతాయి. శ్రీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య అన్నసత్ర సంఘం శ్రీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య ధర్మసత్ర స్థాపిత సంఘాలు ఈ సత్రం అభివృద్ధికి కృషి చేస్తున్నాయి.

## వడియరాజుల అన్నదాన సత్రం




దేవస్థానానికి వచ్చు వడియరాజులకు అన్నదానం చేసేందుకు ఐదు సంవత్సరాల క్రితం శింగరకొండలో వడియరాజుల అన్నదాన సత్రం నిర్మించబడింది. 5 సం॥ల

నుండి ప్రతి స్వామి వారు తిరునాళ్ళ రోజున వడియరాజులకు అన్నదానం జరుగుతున్నది. ఈ సత్రంలో వసతిగదుల నిర్మాణం జరుగుతున్నది.


**నాయి బ్రాహ్మణ సత్రం**

నాయిబ్రాహ్మణ సత్రం 1962వ సంవత్సరంలో నిర్మాణం గావింపబడింది. ఈ సత్రం వీరేపల్లి చెంచురామయ్య (అనమనమూరు) భూసరపల్లి నారాయణ (రామాయపాలెం) ఏల్చూరి లక్ష్మయ్య (కొత్తపాలెం) గుంటుపల్లి నారాయణ (మేదరమెట్ల), అద్దంకి వెంకటేశ్వర్లు




(చెరువుకొమ్ముపాలెం), పొట్లూరి రాఘవయ్య (ఉప్పలపాడు), స్వర్ణ వెంకటసుబ్బయ్య (ఒంగోలు), కంచరగుంట నారాయణ (మాదవరం), అద్దంకి కోటయ్య (రామాయపాలెం) మొదలైన వారి సహాయంతో ఆనాడు నిర్మాణం గావిచంబడింది. తొలుత వీరేపల్లి చెంచురామయ్య సత్రం అధ్యక్షులుగా ఉన్నారు. తరువాత అధ్యక్షులుగా ఉన్న అద్దంకి కోటయ్య సత్రం ఆవరణలో తన స్వంత ఖర్చులతో బావిని నిర్మించారు. 8 సంవత్సరాలు గుంటుపల్లి ఆంజనేయలు కార్యదర్శిగా చేశారు. 1999వ సంవత్సరం నుండి మార్టూరుకు చెందిన జాగర్లమూడి వెంకటేశ్వర్లు సత్రం అధ్యక్షులుగా ఉంటున్నారు. వీరే మొదట విరాళం ఇచ్చి సత్రాన్ని పునఃనిర్మాణం గావించి దాతలసహకారంతో సత్రం వెనుక భాగాన నూతన భవన సముదాయాన్ని నిర్మిస్తున్నారు. ఈ సత్రంలో ప్రతి తిరునాళ్ళ సమయంలో నాయి బ్రాహ్మణులకు అన్నదానం జరుగుతుంది. మెడికల్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నారు.








ఇంకా యాదవ, రజక, కమ్మరి, పద్మసాలీలు, విశ్వబ్రాహ్మణ అన్నదాన వసతి సత్రములు ఉన్నాయి. ఈ సత్రములన్నీ దేవస్థానానికి వచ్చే ఆయా సామాజిక వర్గాలకు చెందిన వారికి వసతి సౌకర్యాలు కల్పిస్తున్నాయి.






# వరుణ యజ్ఞం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్, హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారము సింగరకొండ దేవస్థానము నందు కార్యనిర్వహణాధికారి గారి సంతకముతో 24.06.2009 నుండి 28.06.2009 తేది వరకు పాంచాహ్నిక దీక్షతో 24వ తేది ఉదయం గం.7-30ని.లకు ఆలయ ప్రదిక్షణము దేవాలయాధికారులు, ఋత్వికులు, అర్చక బృందము మంగళవాయిద్యములతో మొదలుపెట్టి గణపతిపూజ పుణ్యాహవాచనము ఋష్య శృంగ, వరుణ, పర్జన్య ఇంద్రాది అష్టదిక్పాలక ఆదిత్యాది నవగ్రహ ఆవాహన - ఆరాధన కలశ స్థాపన ఆవాహన అఖండస్థాపన మహాభారత అంతర్గత విరాట్ పర్వపారాయణ - వరుణ - ఋష్య శృంగ జపానుష్టానములు, వారుణి - శతానువాక పంచకారక యజుర్వేద మంత్రపారాయణములు - 5 రోజులు మరియు వరుణ దేవ కలశమందు త్రికాలార్చన నివేదన హారతి మంత్ర పుష్పములు జరిగినవి. 28వ తేది అగ్ని ప్రతిష్ట షట్ పాత్ర ప్రయోగము వరుణ ఋష్యశృంగ పర్జన్యహవనము అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ గారిచే పూర్ణాహుత్తిద్రవ్య పూజ, పూర్ణాహుతితో, కార్యక్రమం సమాప్తమైనది. గతములో 1993 లో వరుణ జపములు సహస్రఘటాభిషేకములు జరిగినవి.



# దేవస్థానం పాలకవర్గ చైర్మన్లు



1954వ సంవత్సరము నుండి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన సర్వతోముఖా భివృద్ధి కొరకు పనిచేసే నిమిత్తం దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు దేవాలయమునకు మొదటి పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు.

**మానం ఉమాకాంతం :** చిన్నకొత్తపల్లి గ్రామం వాస్తవ్యులు కీ॥శే॥ మానం ఉమాకాంతం శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి 1954లో తొలి మేనేజింగ్ ట్రస్టీగా బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచే దేవస్థానం అభివృద్ధికి అంకురార్పణ జరిగింది.

**గుజ్జుల కోటిరెడ్డి,**

**చిన్ని రాధాకృష్ణమూర్తి**

**ధూళిపాళ్ళ రాములు**

**మట్టుపల్లి నాగేశ్వరరావు :** 1981–84, 1990–92, 1992–95 వరకు మూడు






సార్లు ట్రస్టు బోర్డు ఛైర్మన్‌గా పనిచేసిన మట్టుపల్లి నాగేశ్వరరావు హయాంలో దేవస్థానం పూర్తిగా రూపురేఖలు దిద్దుకొని అభివృద్ధి చెందింది. వీరి హయాంలో దేవస్థానం ప్రాకార మండపం ముఖ మండపం నిర్మాణం జరిగింది. ధ్వజ స్తంభ ప్రతిష్ఠ జరిగింది. ఐదు

అంతస్తులు దక్షిణ రాజగోపురం, ఉత్తర రాజగోపురం నిర్మాణాలు జరిగాయి. దేవస్థానానికి తూర్పున కళ్యాణ మండపం మరియు భక్తుల విశ్రాంతి శాల (గెస్ట్‌హౌస్) ను కట్టించారు. దేవస్థానానికి ఉత్తరంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసి స్వామి వారికి ఏటా ఆదాయం వచ్చే విధంగా చేశారు. స్వామి వారికి ఆదాయాన్ని పెంచే అన్ని చర్యలు తీసుకున్నారు. శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి ప్రతిరోజు నిత్యాభిషేకం, ప్రదోషకాలార్చన, మహానివేదన కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రతి ఏటా తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు నిర్వహించారు. వీరి హయాంలో 23 మంది సిబ్బందిని నియామకం చేశారు. అప్పటి వరకు ఒక్కరే అర్చకుడు వుండగా అదనంగా 5గురు అర్చకులు ఒక వేద పండితుని నియమించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ట్రస్టుబోర్డు సమావేశాలను నిర్వహిస్తూ దేవస్థానం రికార్డులు, అకౌంట్సును ప్రవేశపెట్టారు. వీరు స్వంతంగా ఉచిత ప్రసాదానికి అన్నదానానికి, శాశ్వత అభిషేకాలకు విరాళాలు ఇచ్చారు. ఆలయంలో స్వంతగా క్యూకాంప్లెక్స్, నరసింహస్వామి దేవస్థానానికి వెళ్ళే మెట్ల మార్గం వద్ద వసంత మండపం నిర్మించారు. ఆలయంలో దమరాన్ని ఏర్పాటు చేశారు. ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు.

**మాదిరాజు వెంకటసుబ్బారావు :**



1988-90 వ సం॥ వరకు దేవస్థానం ట్రస్టుబోర్డు ఛైర్మన్‌గా మాదిరాజు వెంకటసుబ్బారావు (బొమ్మనంపాడు కరణం) వ్యవహరించారు. వీరి హయాంలో ఆదాయం పెంచి, సిబ్బంది జీతాలు పెంచారు. వీరు ఆలయానికి తూర్పుగా పొంగలి షెడ్డును నిర్మించారు. క్యూలైనును ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం హనుమత్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. 1990వ సంవత్సరంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి సుప్రభాతం రాయించి పుస్తక రూపంలో ప్రింటు చేయించారు. ఇంకా అనేక కార్యక్రమాలు జరిగాయి.

**కురిచేటి నాగేశ్వరరావు (క్రిష్ణ) :**



వీరి హయాంలో దేవస్థానం, దాతల సహకారంతో 30 గదుల మారుతీభవన్, దామచర్ల ఆంజనేయులు సక్కుబాయమ్మ అతిధిగృహం, జిల్లా పరిషత్ అతిథి గృహం నిర్మించబడింది. దక్షిణ రాజగోపురం ఎదురుగా ప్రాకారమండపం నిర్మాణం జరిగింది. ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి.



**శ్రీరాం వెంకటేశ్వర్లు**

వీరి హయాంలో అనేక కార్యక్రమాలు జరిగాయి. దేవస్థానం బయట భక్తుల విశ్రాంతిశాలను నిర్మించారు.

**చిన్ని శ్రీమన్నారాయణ**



వీరి హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి.

భక్తాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, దాతల సహకారంతో కాళ్యాణ కట్ట నిర్మాణము.

టిటిడి వారి ఉచిత వివాహాలు.

ఆలయ ప్రాంగణం చుట్టూ 16 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం.

టిటిడి వారి కళ్యాణ మండపం నిర్మాణానికి ఉత్తర్వులను సాధించడం జరిగింది.

## ఇప్పటి వరకు స్వామి వారికి సేవ చేసిన కార్యనిర్వహణాధికారులు

| వ.నెం. | అధికారి పేరు | నుండి | వరకు |
|---|---|---|---|
| 1. | ఎం.సుబ్బాచారి | 2-4-1964 | 31-5-1964 |
| 2. | డి. వెంకటరావు | 31-5-1964 | 13-7-1964 |
| 3. | ఎం. సుబ్బాచారి | 31-5-1964 | 15-10-1965 |
| 4. | కె. బుచ్చయ్య | 15-10-1965 | 10-2-1968 |
| 5. | పి. విజయసింహారెడ్డి | 10-2-1968 | 25-8-1972 |
| 6. | ఈమని వెంకటరెడ్డి | 25-08-1972 | 22-9-1973 |
| 7. | వై.యస్.ప్రకాశరావు | 22-9-1973 | 28-2-1975 |
| 8. | వి. వెంకటరావు | 28-2-1975 | 14-5-1975 |
| 9. | ఎస్.రాజారత్నం మొదలియార్ | 14-5-1975 | 12-8-1975 |
| 10. | బి.హెచ్.వీరారెడ్డి | 12-8-1975 | 25-7-1979 |
| 11. | ఎం.సుబ్బరామయ్య | 25-7-1979 | 10-8-1979 |
| 12. | వి. జయరామిరెడ్డి | 10-08-1979 | 15-11-1979 |
| 13. | టి. శ్రీనివాసరావు | 15-11-1979 | 25-12-1979 |
| 14. | వి. జయరామిరెడ్డి | 25-12-1979 | 29-4-1981 |
| 15. | కె. జగన్మోహన్‌రావు | 29-4-1981 | 26-6-1981 |
| 16. | పి. నాగేశ్వరరావు | 26-6-1981 | 11-6-1983 |
| 17. | వి. వెంకటేశ్వర్లు | 11-6-1983 | 12-9-1985 |
| 18. | యు. పాండురంగారావు | 12-9-1985 | 8-8-1988 |
| 19. | వై. శ్రీరామమూర్తి | 8-8-1988 | 3-8-1991 |
| 20. | వి. వెంకటేశ్వర్లు | 3-8-1991 | 6-6-1995 |
| 21. | వై. భూషయ్య | 6-6-1995 | 18-7-2002 |


# గెజటెడ్ అధికారులు

| | | |
|---|---|---|
| జి.ఆర్.కె. ఆనంద్ కుమార్ | 19.07.2002 | 31.07.2003 |
| యల్. మాధవ శెట్టి | 01.08.2003 | 05.09.2003 |
| వై. భూషయ్య | 06.09.2003 | 06.12.2004 |
| బి.హెచ్.వీరారెడ్డి | 06.12.2004 | 05.08.2005 |
| పిళ్ళారిశెట్టి నాగేశ్వరరావు | 05.08.2005 | 30.09.2006 |
| జి.వి. సుబ్బయ్య | 30.09.2006 | 02.06.2007 |
| శ్రీమతి యం.యల్.నాగమణి | 02.06.2007 | 02.09.2009 |
| శ్రీ ఈమని చంద్రశేఖర రెడ్డి | 02.09.2009 | |

## స్వామివారికి సేవ చేసిన శాసనసభ్యులు



డా॥ బాచిన చెంచుగరటయ్య



శ్రీ జాగర్లమూడి రాఘవరావు



శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి



శ్రీ గొట్టిపాటి రవికుమార్

# హనుమంతుని పూజకు ముఖ్యమైన రోజులు - అవిచేసినవారు

**ఆధారం– “పరాశర సంహితా” గ్రంథం రచన – అన్నదానం చిదంబర శాస్త్రి**

| | | | |
|---|---|---|---|
| చైత్రమాసం | పుష్యమి నక్షత్రం | – | మైందుడు |
| వైశాఖమాసం | పూర్వాబాద్ర నక్షత్రం | – | హనుమజయ |
| వైశాఖమాసం | అశ్లేషా నక్షత్రం | – | ధ్వజ దత్తుడు |
| జైష్టమాసం | మఘ నక్షత్రం | – | హరిశర్మ |
| ఆషాడమాసం | రోహిణి నక్షత్రం | – | ఇంద్రుడు |
| శ్రావణమాసం | పూర్ణిమ నక్షత్రం | – | కశ్యకుడు |
| బాద్రపదం | అశ్వని నక్షత్రం | – | నాగకన్య |
| ఆశ్వీజమాసం | మృగశిర నక్షత్రం | – | ద్రౌపతి |
| కార్తీకమాసం | శుద్దద్వాదశి నక్షత్రం | – | అగస్త్యుడు |
| మార్గశిర మాసం | శుద్ద త్రయోదశి | – | సోమదత్తుడు |
| పుష్యమాసం | ఉత్తర నక్షత్రం | – | శుసేనుడు (గంధర్వుడు) |
| మాఘమాసం | ఆరుద్ర నక్షత్రం | – | విభీషణుడు కుమారుడు నీలుడు |
| ఫాల్గుణ మాసం | పునర్వసు నక్షత్రం | – | అంగదుడు |
| ఆదివారం | మృగశిర నక్షత్రం | – | భీముడు |
| ఆదివారం | పూర్వాబాద్ర నక్షత్రం | – | పుష్కరుడు |

ప్రతిశనివారం – భరతుడు

ప్రతి మంగళవారం – సీతాలక్ష్మి

వైధుతియోగం మధ్యాహ్నం
12 గంటలకు దూర్వాసుడు

జైష్ఠ శుద్ద దశమి –
సూర్యుడు తన కుమార్తెను
హనుమంతునికి ఇచ్చి వివాహం చేశారు.




దేవస్థానము ప్రధాన రాజగోపురం


మొక్కుబడులు తీర్చుకుంటున్న భక్తులు


దేవస్థానములో హుండీలోని కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

# దేవస్థానంలో జరిగిన ముఖ్యనిర్మాణ కార్యక్రమాలు - అభివృద్ధి

1. **బి.హెచ్. వీరారెడ్డి**
   శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం
   పునఃనిర్మాణం - 13.04.1979
   మాస్టర్ ప్లాన్ రూపకల్పన
   ఆలయం విద్యుదీకరణ
   వాటర్ ట్యాప్‌లు ఏర్పాటు
   బాత్‌రూమ్‌ల నిర్మాణం
2. **పిళ్ళారిశెట్టి నాగేశ్వరరావు**
   ముఖమండపం నిర్మాణం : 15.08.1982
3. **యు.పాండు రంగారావు**
   కళ్యాణమండపం నిర్మాణం - 15.11.1984
   నుండి 15.12.1989
4. **వై. శ్రీరామమూర్తి**
   పొంగలి షెడ్డు నిర్మాణం
   15.02.1989 నుండి 06.03.1992
5. **వి.వెంకటేశ్వర్లు**
   దక్షిణ రాజగోపురం నిర్మాణం
   06.03.1992 నుండి 03.03.1995
   ప్రాకార మండపం నిర్మాణం
   21.11.1992 నుండి 27.02.1994
   ఉత్తర రాజగోపురం నిర్మాణం
   21.11.1992 నుండి 03.03.1995
6. **జి.ఆర్.కె. ఆనంద్‌కుమార్** (అసిస్టెంట్ కమీషనర్)
   భక్తుల విశ్రాంతి శాల
   04.05.2003



**బి.హెచ్. వీరారెడ్డి**



**పిళ్ళారిశెట్టి నాగేశ్వరరావు**



**వి.వెంకటేశ్వర్లు**



యడపల్లి భూషయ్య



జి.ఆర్.కె. ఆనంద్‌కుమార్

ఆంజనేయ నవ అవతారాలు బొమ్మలు

సుందరకాండ ఘట్టాలు

ముఖ మండపం రంగులు

7. **యడపల్లి భూషయ్య** – కార్యనిర్వహణాధికారి

| | | |
|---|---|---|
| 1. | ఆర్చిగేటు నిర్మాణం | 10.08.1995 |
| 2. | పడమర రాజగోపుర నిర్మాణం | 07.09.1996 |
| 3. | శ్రీ మారుతీభవన్ నిర్మాణం (30 గదులు) | 26.10.1996 |
| 4. | దేవాలయం ఉత్తరం వైపు రోడ్డు విస్తరణ | 24.03.1998 |
| 5. | దామచర్ల ఆంజనేయులు, సక్కుబాయమ్మ అతిథి గృహము | 10.02.1999 |
| 6. | వినాయకస్వామి దేవస్థానం పునః నిర్మాణం | 10.02.1999 |
| 7. | శ్రీ ఉష్ట్రమండపం | 10.02.1999 |
| 8. | అలంకారమండప నిర్మాణం | 10.02.1999 |
| 9. | తూర్పు రాజగోపుర నిర్మాణం | 15.12.1999 |
| 10. | దేవాలయ ప్రాంగణంలో రాయిపరుపు | 10.09.2000 |
| 11. | శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పునః నిర్మాణం | 23.03.2000 |
| 12. | రేకుల ప్రదక్షిణ మండపం | 24.05.2000 |
| 13. | 60వేల లీటర్ల ఓవర్‌హెడ్ ట్యాంక్ టాయిలెట్ బ్లాక్ (జన్మభూమి క్రింద) | 28.10.1997 |

14. ఘాట్‌రోడ్ నిర్మాణం (ఆర్ అండ్ బి) 15.03.1997

15. కమ్యూనిటీ హాలు నిర్మాణం (పిఆర్) 06.11.1998

16. పొంగలి గదికి వంట గ్యాస్ ఏర్పాటు 13.02.2002

17. భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్ నిర్మాణం 01.09.2004

18. డార్మటరీ నిర్మాణం 06.09.2004



**8. జి.వి. సుబ్బయ్య**

ఆలయం చుట్టూ సిమెంట్ రోడ్డు తదితర అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి.

**9. శ్రీమతి యం.యల్.నాగమణి** (సహాయ కమీషనర్)

1. గోకులం ఏర్పాటు నిర్వహణ
2. భక్తుల ఆహ్లాదం కొరకు చక్కని ఉద్యానవనాల ఏర్పాటు
3. అలంకార మండపానికి ఇరుప్రక్కల సిమెంటు రోడ్డు నిర్మాణం
4. అలంకార మండపానికి ఇరుప్రక్కల షాపులు పునః నిర్మాణం
5. డార్మెట్రినకు తూర్పున బాత్‌రూములు మరియు మరుగుదొడ్ల నిర్మించడం.
6. దేవాలయ సమీపం నుండి ఆర్చి గేటు వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలపెంపకం మరియు చెరువు గట్టు పై మొక్కలు నాటించడం.
7. సులబ్ కాంప్లెక్స్‌లు, డార్మెట్రీ నిర్వహణ
8. పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్ నిర్వహణ
9. బస్ షెల్టర్‌ను దాతల సహకారంతో క్లాక్‌రూం మరియు చెప్పుల స్టాండు, స్టోర్ రూముగా మార్చటం
10. దాతల సహకారంతో



**శ్రీమతి యం.యల్. నాగమణి**

ముఖమండపంలో గ్రానైట్‌రాయి పంపించడం.

11. దాతల సహకారంతో ముఖ మండపములో స్టెయిన్‌లెస్ స్టీల్ పైపులతో క్యూలైన్లు ఏర్పాటు చేయడమైనది.

12. శాశ్వత నిత్య అన్నదాన పథకం ప్రారంభం.

13. శాసనసభ్యులు నిధులతో ఆర్.డబ్ల్యు.యస్. పథకం క్రింద సుమారు పదిలక్షలతో త్రాగునీటి సరఫరా ఏర్పాటు.

14. 2 కోట్లరూపాయల టి.టి.డి. నిధులతో కళ్యాణమండపం, మరియు 30 రూముల వసతి గృహం నిర్మించేందుకు ఏర్పాట్లు.

15. తులసి వనం ఏర్పాటు.

**ప్రతిపాదించబడిన పనులు (సాంస్కృతిక, వైదిక కార్యక్రమాలు) :**

1. శివనారాయణ తీర్థులవారి సంగీత ప్రాజెక్టు
2. నరసింహదాసుగారి సంగీత ప్రాజెక్టు
3. సుందరకాండ గానం, ప్రవచనాలు
4. ప్రతినెలా స్వామి వారికి పూర్వాభాద్ర నక్షత్రంరోజున హోమం నిర్వహించటం.

**నిర్మించదలచిన పనులు :**

1. నాలుగు గోపురాలకు ఎనామిల్ పెయింట్ వేయించటం.
2. దేవాలయానికి నాలుగు ప్రక్కల ప్రదక్షిణం చేసే ప్రదేశంపై శాశ్వత ప్రాతిపదికన షెల్టర్ నిర్మాణం చేయడం.
3. నిత్యఅన్నదాన మండపం నిర్మించడం.

**10. శ్రీ ఈమని చంద్రశేఖర్ రెడ్డి** (సహాయ కమీషనర్)



# దేవస్థానం సిబ్బంది వివరములు

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా నిత్యం సేవ చేసేందుకు 31 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. కార్యనిర్వాహణకారి ఒకరు, సీనియర్ అసిస్టెంట్ ఒకరు, ఇద్దరు, జూనియర్ అసిస్టెంట్‌లు, ముగ్గురు రికార్డు అసిస్టెంట్‌లు, 7గురు అటెండర్లు, ఆరుగురు స్వీపర్లు, ఒక ఎలక్ట్రీషియన్, ఒక వాచ్‌మెన్, ఒక వేదపండిట్, ఐదుగురు అర్చకులు, ఒక పరిచారక, ప్రసాదం పంపిణీదారు ఉన్నారు.



ఈమని చంద్రశేఖర్ రెడ్డి
కార్యానిర్వహణాధికారి



నలబోతుల వెంకన్న
సీనియర్ అసిస్టెంట్



యన్. రామభద్రయ్య
జూనియర్ అసిస్టెంట్



చావా వెంకటేశ్వర్లు
జూనియర్ అసిస్టెంటెంట్



బుర్రా శ్రీనివాసరావు
రికార్డ్ అసిస్టెంట్



అల్లడి అంజయ్య
రికార్డు అసిస్టెంట్



డి. వేణుగోపాల్‌రెడ్డి
రికార్డు అసిస్టెంటెంట్



గంజి రామేశ్వరరావు
ఎలక్ట్రీషియన్



వంగల హరి శంకరావధాని
వేదపండితులు




ఎ.వి. హనుమత్ ప్రసాద్
ప్రధానార్చకులు



కోట లక్ష్మీనారాయణ
అర్చకులు




యస్.యస్.యస్. ఆచార్యులు
అర్చకులు




కోట శ్రీరామచంద్రమూర్తి
అర్చకులు



కోట గిరిధర కిషోర్
అర్చకులు



సి.హెచ్. శ్రీనివాస కుమార్
పరిచారిక



కోట రామకృష్ణ
ప్రసాదం పంపిణీ కర్త



కొల్లిపర శ్రీనివాసరావు
అటెండర్



జి. హరిబాబు



జమ్మలమడుకరామారావు
అటెండర్



అల్లం హనుమంతరావు
అటెండర్



గుడిపాటి సాంబశివరావు
అటెండర్



పంచల సుబ్బారావు
అటెండర్

# శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానాన్ని సందర్శించిన ప్రముఖుల్లో కొందరి అభిప్రాయాలు

ఓం. దేవస్థాన నిర్వహణ, పూజా విధానము
చాలా శాస్త్ర బద్ధంగా జరుపుతున్నందుకు ముదావహము.
చిన్న గ్రామములవలన పెద్ద ఫలితాలు కలుగవచ్చు అని
భావిస్తాను. ప్రత్యేక ధర్మ నిర్వహణ, దీక్షా తత్పరత
తో కూడి భక్తి ప్రపత్తులకు గాను
మండల హనుమాన్ దీక్షా కార్యక్రమం నిర్వహించుట
మరియు
ప్రతి పూర్వాభాద్ర నక్షత్రం రోజున హనుమత్ వ్రతం
నిర్వహించుట యుక్తముగా తోచుచున్నది.
దీక్షాపరులు - నిత్యం దీక్షాకాలంలో విశేషంగా
పూజలు నిర్వహించుట వలన
నిలకడతనం - ఏకాగ్రత - ద్వారా సాంఘికములకు పరిష్కారము
వలన ఆదాయం కూడా వృద్ధి అవుతుంది.

ఇట్లు
B. శివ శంకర్
జిల్లా జడ్జి ప్రకాశం
21/6/08.

---

19.07.08

I feel privileged and fortunate that I had the opportunity to have Darshan of Lord Prasanna Anjaneya Swamy, today the most auspicious day for Lord Anjaneya. The temple is maintained very neatly. The atmosphere is very pleasant. The Archanas are performed in a highly religious manner. I was lucky to experience this.

Om Anjaneya Swamy

N. S. MULEY, AGM (Insp)
State Bank

6/8/2008. [illegible]

[illegible]

---

ప్రశాంతమైన వాతావరణంలో వెలసియున్న సువర్చలా సమేత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో స్వామి వారి పూజాది కార్యక్రమాలు అర్చకస్వాములు శాస్త్రోక్తంగా చక్కగా నిర్వహిస్తున్నారు. వేదోక్త పద్ధతి ప్రకారం దైనందిన కార్యక్రమములు నిర్వహిస్తున్న Temple authorities కి నా కృతజ్ఞతలు. ఈ గుడి, క్షేత్రం దినదినాభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను.

ధన్యవాదములు

[illegible] 16/9/08
Director of Postal Services,
Vijayawada Postal Region
Vijayawada.

---

ప్రశాంతమైన వాతావరణంలో పూజలు [illegible]

[illegible]

R Rama
R M, APSRTC ONGOLE
20.9.2008

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి
దర్శనం నాకు [illegible] ప్రసన్న మనస్సుగా
[illegible].

సర్వేజనాః సుఖినోభవన్తు

ఇట్లు భవదీయుడు
[illegible]

17. 8. 08

---

I felt very pleasant in this temple

Gottipati [illegible]
M.L.A
Martur

---

30 [illegible]

[illegible]

ఇట్లు
[illegible] 7/1/2009
[illegible]
PDCC Bank
[illegible]

శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామివారి ఆలయంలో చాలా పరిశుభ్రముగా ఉంచబడినందులకు మేనేజిమెంట్ వారికి అభినందనలు. పూజా కార్యక్రమములు బాగా జరిగినందుకు కృతజ్ఞతలు.

Anjaneyulu
Vinukonda 23-12-08.
9849[illegible]501113

---

K. Pattabhi Rama Rao
Rtd. Junior Civil Judge
Chilakaluripet,
Guntur Dt.

ఎన్నో సంవత్సరముల నుండి స్వామివారిని దర్శించుకోవాలని కోరిక. నేడు తీరింది. స్వామి వారు కన్నుల పండుగగా మా కోసమే మమ్మల్ని ఆశీర్వదించుటకు కొలువు తీరినట్లుగా ఉన్న మూర్తి. చక్కని విగ్రహం. మంచి అలంకారం. దర్శించే భాగ్యం కలిగిన ఈ రోజు చాలా సంతోషంగా ఉన్నది. చక్కని పరిసరాలు, శుభ్రమైన ఆలయము పవిత్రముగా ఉన్నట్లు ఏర్పాట్లు చేసిన వారందరికీ కృతజ్ఞతలు.

(K. Pattabhi Rama Rao)

10.01.2008:—

దేవాలయం చాలా చక్కగా నిర్వహించబడుచున్నందుకు అభినందనలు. దైవ సన్నిధిలో (సాయంకాలం) ప్రదోష పూజ నిర్వహించబడుచున్న తీరు చాలా చక్కగా ఉన్నది. అలాగే నిర్వాహకులు చక్కగా నిర్వహిస్తున్న తీరుకు నా అభినందనలు. భక్తి మనస్సు ప్రశాంత మనస్సు విధంగా ప్రకాశింపజేయు, మరియు వేదపండితులు, దేవస్థాన [illegible] చాలా చక్కగా ఉంది. ఆలయంలో ప్రశాంతత కూడా [illegible] ఇవిధంగా నిర్వహిస్తున్న సిబ్బందికి ధన్యవాదాలు.

ఆలయ అభివృద్ధి, పూజా విధానం అభినందనీయం
దర్శన భాగ్యం కలగడం, చాలా అదృష్టదాయకం.

శ్రీ భగవంతుని
ఆశీస్సులతో జగమంతా
ప్రశాంతత నిండాలని,
సుఖ శాంతులతో ఉండాలని
ప్రసన్నాంజనేయస్వామిని
ప్రార్థిస్తూ

ఇట్లు భక్తురాలు.

[signature]

PD DRDA.
Spl. Grade Dy. Collector
Ongole.
Ex. EO. Srikalahasti.

---

12/12/08.

శ్రీ ప్రసన్నాంజనేయస్వామి [illegible] నా కష్టాలు తీరినందుకు [illegible]. నా హృదయంలో స్వామి వారిని [illegible] ప్రార్థించుచున్నాను.

[signature]
(J. వెంకటేశ్వర్లు),
విద్యార్థి.
[illegible]
[illegible]

30.1.09. Impressed this way. The temple is maintained and Pujas & Archanas performed. We are all feel as if we are really ~~blessed~~ blessed with happiness and peace. The environment is quite pleasant for disciple and the disciple feel very happy. It is really a great opportunity to visit the temple at this point time.

[signature]
GM, BSNL ONGOLE

---

26
12.08

U. BHASCARA RAO
Asst Gen Manager
NABARD AP RO
Hyderabad
9949795070.

[illegible]

[illegible]

[signature]

Vinay V. Oak
I am very much lucky to have darshanam's & performing Poojas.

[signature]
16/12/08

**1961 సెన్సెస్ అఫ్ ఇండియా వారు ప్రచురించిన ఫెయిర్స్ & ఫెస్టివల్స్ పుస్తకంలో సింగర కొండ క్షేత్రం గురించి ఈ క్రింది విధంగా వ్రాయబడి వుంది.**


# CENSUS OF INDIA 1961

## VOLUME II

## ANDHRA PRADESH

### PART VII–B (6)

# Fairs and Festivals



### (6. Guntur District)


A. CHANDRA SEKHAR
OF THE INDIAN ADMINISTRATIVE SERVICE
*Superintendent of Census Operations, Andhra Pradesh*

**2. Singarakondapalem** hamlet of **Kalavakuru**— Situated at a distance of about 26 miles from Ongole Railway Station.

The total population of the village is 2,138 and it is made up of several sub-communities of Caste Hindus; Scheduled Castes (30); and Scheduled Tribes (55). The chief means of livelihood of the people are agriculture, agricultural labour and other traditional occupations.

The temple of Lakshmi Narasimhaswamy on the hillock and of Prasanna Anjaneyaswamy at the foot of the hillock are the places of worship.

Sri Prasanna Anjaneyaswamy festival is celebrated for one day on *Chaitra Suddha Navami* (March–April). Cocoanuts, fruits and flowers are offered in fulfilment of vows. About 15,000 devotees of all communities from this and the neighbouring villages congregate. *Prabhas* are brought from the neighbouring villages. *Pujari* is a Brahmin. *Pujas* are performed on all Saturdays.

SOURCE : *Statement of fairs and festivals furnished by Collector, Guntur*

# దేవస్థానం, సిబ్బంది, ఇతర ఫోన్ నెంబర్లు

(కోడ్ : 08593)

| | | |
|---|---|---|
| శ్రీ ప్రసన్నాంజనేయ దేవస్థానం | : | 223319 |
| శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం | : | 224089 |
| కార్యనిర్వాహణాధికారి | : | 9491000733 |
| ఎన్. వెంకన్న, యు.డి.సి. | : | 9848749949 |
| యన్. రామభద్రయ్య, యల్.డి.సి. | : | 9963669127 |
| చావా వెంకటేశ్వర్లు | : | 99124 61692 |
| వి. హరిశంకరావధాని, వేదపండితులు | : | 9959575234 |
| బుర్రా శ్రీనివాసరావు | : | 9989543468 |
| అన్నవరపు వెంకటహనుమత్ ప్రసాద్ | : | 223712 |
| కొల్లిపర శ్రీనివాసరావు | : | 9948280094 |
| శ్రీరామచంద్రమూర్తి, అర్చకులు | : | 223864 |
| కె. లక్ష్మీనారాయణ, అర్చకులు | : | 9949627220 |
| కోటా లక్ష్మీనారాయణ | : | 225340 |
| యస్.యస్.ఆర్.ఆచార్యులు | : | 9701505945 |
| ఏ.వి.హెచ్.ప్రసాద్ | : | 223712 |
| డి.వేణుగోపాల్ రెడ్డి | : | 9949961698 |
| జి.రామేశ్వరరావు | : | 94403 01030 |
| అద్దంకి ఆర్.టి.సి. ఎంక్వయిరీ | : | 9959225702 |
| పోలీస్ స్టేషన్ | : | 223333 |
| ఫైర్ స్టేషన్ | : | 101 |
| నాగిరెడ్డి, మేనేజర్ | : | 99635 11682 |
| అల్లడి అంజయ్య | : | 99499 51734 |

## పురాణ కథలు - గాథలు

సింగరకొండపై వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం స్థల పురాణం పేర్కొనడానికి సింగన్న కథ, తాతాచార్యుల వృత్తాంతాలు ప్రచారంలో ఉన్నాయి.


**సింగన్నకథ :**

శింగరకొండకు ఆనుకొని వున్న గోపాలపురం అనే పల్లెటూరులో సింగన్న అనే పశువుల కాపరి వుండేవాడు. ఈయన నరసింహదేవుని భక్తుడు. సింగన్నకు నరసమ్మ అనే కూతురు ఉండేది. నరసమ్మ ప్రతిరోజు తమకు చెందిన ఆవులను కొండమీదకు మేపడానికి తోలుకెళ్ళేది. ఆ ఆవుల మందలో ఒక ఆవు రోజుల తరబడి పాలు ఇవ్వకపోవడాన్ని సింగన్న గమనించాడు. ఈ విధంగా ఆవు పాలు ఇవ్వకుండా ఉండటానికి ఏదో ఒక కారణం ఉంటుందని ఎలాగైనా దానిని తెలుసుకోవాలని సింగన్న ఒక రోజు



ఆవును రహస్యంగా వెంబడించాడు. ఆ ఆవు నేరుగా వెళ్ళి కొండమీద ఒక శిలవద్ద ఆగగా ఆ శిల నుండి ఒక బాలుడు ఉద్భవించి నోరు తెరవడంతో ఆవు తన పాలను బాలుని నోట్లోకి పోయసాగింది. చిత్రమైన ఈ దృశ్యాన్ని చూచిన శింగన్న తాను పూజిస్తున్న నరసింహుడే ఆ బాలుని రూపంలో వచ్చి తన ఆవుపాలను త్రాగుతున్నాడని నమ్మి అక్కడ ఒక చిన్న ఆలయాన్ని నిర్మించి స్వామిని పూజింపసాగాడు. తరువాత కాలంలో అదే పెద్ద ఆలయంగా రూపుదిద్దుకొన్నది.

**తాతాచార్యుల వృత్తాంతం :**



నరసింహస్వామి ఆలయం గురించి మరో కథ కూడా ప్రచారంలో ఉంది. సుమారు 600సంవత్సరాల క్రితం అద్దంకిలో తాతాచార్యుడనే వైష్ణవ భక్తుడు ఉండేవాడు. నియమ నిష్ఠాపరుడైన ఆయనకు ఒకరోజు స్వప్నంలో నరసింహస్వామి సాక్షాత్కరించాడు. అప్పుడు తాతాచార్యుడు స్వామిని తన హృదయంలో నివసించవలసిదిగా కోరాడు. అందుకు స్వామి అంగీకరించాడు. ఆ విధంగా నరశింహదేవుని అనుగ్రహం పొందిన తాతాచార్యుడు తరువాత కాలంలో శింగరకొండపై లక్ష్మీనరసింహులను ప్రతిష్టించాడని చెపుతుంటారు.

**చారిత్రక నేపధ్యం :**

మనకు లభిస్తున్న చారిత్రక ఆధారాలను పరిశీలిస్తే క్రీ.శ 15వ శతాబ్దం పూర్వార్ధం కంటె పూర్వమే శింగరకొండలోని నరసింహస్వామి ఆలయం ప్రసిద్ధిలో ఉన్నట్లుగా తెలుస్తుంది. నరసింహదేవుని ఆలయంలో లభించిన
ఒక శిలా శాసనంలో –

"1. శుభమస్తు స్వస్తిశ్రీ శవవష9ంబు
2. లు **1365** అగు నెంటి రుదోద్గారి స
3. ంవత్సర పాల్గుణ శు 1॥శ్రీ మద్రాజ
4. ధిరాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప

5. దేవరాయ మహారాయలుకుం బు

6. ణ్యము గాను సూర్యగ్రహణ పు

7. ణ్య కాలము నందును దళవాయి దేవరా

8. జయ వడయుల వరస్యానతిం మసూరి దె

9. వలల్కు సేసిన దమ్మ **9** ము(.) కొండ శ్రీ న

10. రసింహ్మదేవుని వసంత పున్నమ తిరు

11. నాళ్ల మహోత్సవం అఖిలదేశాల పదినె

12. మ్మిది మంది శ్రీ వష్ణ **9** వులున్ను యెంబై ఆ

13. రు దేశాల చాలుమూల సమస్త భక్తులు

14. న్ను వేంచేసి కొలువంగాను తిరుపతి

15. మార్గహాను అంమికొని సరుకులకు

.........................................................


.........................................................

46. శ్రీశ్రీశ్రీ జేయును

*(నెల్లూరు జిల్లా శాసనాలు, మూడవ భాగం, శా.సంఖ్య 139)*

2000 సంవత్సరానికి ముందు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము





2000 సంవత్సరం తరువాత పునర్ నిర్మితమైన
శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి దేవస్థానము

ఈ శాసనంలో నరసింహదేవుని ఆలయ కాలాన్ని ఊహించేందుకు కొంత ఉపయుక్తంగా ఉంది. క్రీ.శ 1443కు చెందిన ఈ శాసనం విజయనగర సార్వభౌముడైన శ్రీ వీరప్రతాపదేవరాయ మహారాయల సైనికాధికారి (దళవాయి) శ్రీ దేవరాజయ వడయుల వారిచే వేయించబడినది. ఈ శాసనం రుధిరోద్గారి నామ సంవత్సర ఫాల్గుణ మాసం కృష్ణపక్షం, గురువారం రోజు సూర్యగ్రహణ పుణ్యకాలంలో 56 దేశాల వర్తక సంఘాల వారు 18 వైష్ణవ శాఖలకు చెందిన భక్తులతో కూడి చైత్రమాసంలో పౌర్ణమి సందర్భంగా ఆలయంలో జరిగే వసంతోత్సవంలో ఏడు రోజులపాటు జరిపే అమ్మకాలపై వచ్చు వివిధ పన్నులను దేవాలయానికి ఆచంద్రార్కం దానమిచ్చినట్లు తెలియజేస్తుంది.

క్రీ.శ 1443 ప్రాంతంలోనే ఆలయంలో వసంతోత్సవాలు జరిగాయంటే అందుకు చాలా ముందు కాలంలోనే బహుశా రెడ్డి రాజుల కాలంలోనే లేదా అంతకు ముందో ఈ ఆలయం నిర్మించబడి ఉండవచ్చు. అయితే ప్రస్తుతం పూర్తిగా పునర్నిర్మించబడిన ఈ ఆలయానికి పూర్వమున్న ఆలయ నిర్మాణ శైలిని బట్టి విజయనగర రాజులు ఈ ఆలయాన్ని నిర్మించారని స్థానికుల భావన. దీనిని బట్టి అంతకు ముందెప్పుడో నిర్మించిన ఆలయాన్ని విజయనగర రాజులు పునరుద్ధరించి వుంటారని ఊహించవచ్చు.

## శ్రీ లక్ష్మీనరసింహాలయం:




కొండమీద గల శ్రీ లక్ష్మీనరసింహాలయానికి చేరేందుకు కొండ క్రింది నుండి 300 మెట్లుతో మార్గముంది. ఈ మెట్లు 1960 లో నిర్మింపబడ్డాయి. ఇటీవల కాలంలో రోడ్డు భవనాల శాఖ సహకారంతో రూ. 16 లక్షల వ్యయంతో కొండపైకి 1.5 కి.మీ. దూరం ఘాట్‌రోడ్ నిర్మాణం చేశారు. ఘాట్‌రోడ్ ద్వారా ద్విచక్రవాహనాలు, కార్లు, జీపులు, బస్సులు ఇతర వాహనాలు కొండపైకి సులువుగా చేరుకుంటున్నాయి.

కొండదిగువన గల శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం, కొండపైన గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాలు రెండు మొదట ఒకే కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో ఉండేవి. కానీ 07.09.2001 నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ప్రత్యేకంగా పర్సన్ ఇన్ మేనేజ్‌మెంటు (ఫిమ్) ని నియమించింది. తరువాత పర్సన్ ఇన్ మేనేజ్‌మెంట్ పేరును మార్చి ప్రభుత్వం మేనేజర్‌గా మార్చింది. ప్రస్తుతం దేవస్థానం మేనేజర్‌గా పి. నాగిరెడ్డి వ్యవహరిస్తున్నారు.

ప్రాచీనమైన పూర్తిగా రాతితో నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం పునఃనిర్మాణం పనులుకు 2000 సంవత్సరంలో శ్రీకారం చుట్టారు. అప్పటి దేవాదాయ శాఖామంత్రి దామచర్ల ఆంజనేయులు సహకారంతో సిజిఎఫ్., నిధులు, దేవస్థానం మరియు దాతల సహకారంతో షుమారు 30 లక్షల రూపాయలతో దేవస్థానాన్ని పునఃనిర్మాణం

చేసి సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. 2001 మే నెల 25వ తేదీన ఆలయంలో మూల మూర్తుల ప్రతిష్ట ధ్వజ ప్రతిష్ట వైభవంగా జరిగింది. విశాలమైన ప్రధాన మండపాన్ని కలిగివున్న ఈ ఆలయంలో ఆ మండపం దక్షిణ భాగంలో గర్భాలయం, అంతరాలయం నిర్మింపబడ్డాయి. భక్తులు తూర్పు ముఖం నుండి ఆలయంలోకి ప్రవేశిస్తారు. ఆలయ విమానం శిల్పశోభితమై అలరారుతోంది.



గర్భాలయంలో లక్ష్మీ నరసింహస్వామి ఉత్తరాభి ముఖుడై కొలువుతీరి ఉన్నాడు. స్వామి వార్లకు ఎదురుగా అభిముఖుడై గరుడు దర్శనమిస్తాడు. నల్లరాతితో మలచబడిన స్వామి చతుర్భుజుడై పై రెండు చేతులలో కుడివైపు చక్రం, ఎడమవైపు శంఖం క్రింది చేతులలో కుడివైపు అభయహస్తం, ఎడమ వైపు వరముద్రికలను ధరించియున్నాడు. పద్మాసనుడైన స్వామి వారి వామ భాగంలో తొడపై లక్ష్మీదేవి పాదాలను క్రిందికి వదలి కూర్చొని వుంది. ద్విభుజ అయిన ఈ దేవి రెండు చేతుల్లోను పద్మాలను ధరించి ఉంది. స్వామి వారి విగ్రహ పీఠం మీద భక్తులు దర్శించేందుకుగాను స్వామి వారి వెండి పాదాలను చేయించి వుంచారు. ఆలయాన ప్రధాన మండపంలో చుట్టూ విశిష్టాద్వైత మత స్థాపకుడైన శ్రీ రామానుజాచార్యులు విగ్రహం, విష్వక్సేనుని విగ్రహం, వైష్ణవ మతాచార్యులైన పన్నెండు మంది ఆళ్వార్ల విగ్రహాలు ఉన్నాయి.

# ఆళ్వారులు

తమిళదేశంలో విష్ణుతత్త్వాన్ని, లీలల్ని, విశిష్ట కళ్యాణ గుణాలను, విభూతుల్ని గానంచేసి, విన్నవారిని విష్ణుభక్తులుగా మార్చడంలో సఫలీకృతులైన వారు ఆళ్వార్లు. వైష్ణవ మత వ్యాప్తికి విష్ణు సంకల్పం వల్ల ఆయన వస్తువాహనాలే ఆళ్వారులుగా ప్రభవించాయని వైష్ణవుల అచంచల విశ్వాసం. ఆళ్వారుల రచనల్ని 'శ్రీమన్నాథముని' అనే వైష్ణవాచార్యుడు 'నాలాయిర దివ్యప్రబంధం' అనే పేరున సంకలనం చేశారు. భగవత్ కల్యానుగుణాను భవంలో తన్మయం చెందేవారు ఆళ్వారులని నిర్వచించవచ్చు. ఆళ్వారులు మొత్తం పన్నెండుగురు. వారిలో తొలి ముగ్గురిని తొలి ఆళ్వారులని పేర్కొంటారు. వారు ముగ్గురు దాదాపు ఒకే సంవత్సరంలో ఒక్కొక్క రోజు వ్యత్యాసంలో జన్మించి ఉండవచ్చని పరిశోధకుల అభిప్రాయం.




**1. పొయ్గై ఆళ్వార్ :** తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లా కాంచీపురరంలో కణ్ణన్ తిరువెగ్గా అనే ప్రాంతం ఉంది. అక్కడ ఉత్తర భాగంలోని కొలనులో ఒకానొక తామరపువులో జన్మించారని ప్రతీతి. క్రి.శ. 719 అక్టోబరు 15 నుంచి నవంబరు 15 మధ్య ఆశ్వయుజమాసం శుద్ధాష్టమి శ్రమణా నక్షత్రం మంగళవారం మహావిష్ణువు యొక్క పాంచజన్య (శంఖం) అంశలో ఈయన జన్మించారని విజ్ఞుల విశ్వాసం.




**2. భూదత్తాళ్వార్ :** ఈయనను 'భూతయోగి' అని కూడా వ్యవహరిస్తారు. మహాబలిపురంలో ఒక మాధవీకుసుమంలో జన్మించారు. పైన పేర్కొన్న సమయంలోనే ఒకరోజు తర్వాత అంటే శుద్ధనవమి బుధవారం ధనిష్టా నక్షత్రం మహావిష్ణువు కౌమోదకీ అంశంలో జన్మించినట్లు సంప్రదాయజ్ఞుల నమ్మకం.

**3. పేయాళ్వార్ :** ఈయనకు మహాయోగి అని కూడా ప్రఖ్యాతి. భూదత్తాళ్వార్ జననమందిన మరుసటి రోజు, శుద్ధ దశమి గురువారం శతభిషా

నక్షత్రంలో విష్ణు నందకాంశంలో పేయాళ్వార్ ప్రభవించారు. మద్రాసు, మైలాపూరు ప్రాంతంలో వెలసిన సెల్వకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలోని మణికైరవ తీర్థం అనే బావిలో చెంగలువ పూవు నుంచి ఉద్భవించారని భక్తుల ధృడ విశ్వాసం.




**4. తిరుమళిసై ఆళ్వార్ :** భక్తి సారుదని కూడా ఈయనను పేర్కొంటారు. మద్రాసు సమీపంలోని పూనమల్లి ప్రక్కన తిరుమళిసై అనే గ్రామం ఉంది. ఈ గ్రామాన్ని మహీసారక్షేత్రమనీ అంటారు. భార్గవ మహర్షి దీర్ఘ సత్రమనే యాగం చేస్తున్నప్పుడు ఆయనభార్య ఒకబిడ్డను ప్రసవించింది. ఆ శిశువే తిరుమళి సై ఆళ్వార్. క్రీ.శ. 720 జనవరి 15, ఫిబ్రవరి 15వ తేదీల మధ్య కాలంలో సిద్ధార్ధి నామ సంవత్సరం పుష్యమాసం పాడ్యమి ఆదివారం మఖానక్షత్రంలో మహావిష్ణువు సుదర్శనాంశలో (చక్రం) ఈయన జన్మించారు.



**5. తొండరదిప్పాడి ఆళ్వార్ :** ఈయన జన్మనామం నారాయణుడు విప్రనారాయణుడుగా సుప్రసిద్ధుడు. తెలుగులోనూ పలువురు కవులు ఈయన చరిత్రను గ్రంథస్థం చేశారు. తంజావూరు జిల్లా మందం గుడి బ్రాహ్మణ అగ్రహారంలో వైష్ణవ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. క్రీ.శ. 727 సం॥ జనవరి 1 - 15 తేదీల మధ్యకాలంలో మార్గశిర మాసం కృష్ణ చతుర్ధశి జ్యేష్ఠా నక్షత్రం మంగళవారం నాడు మహావిష్ణువు వనమూలాంశలో జన్మించారు.







**6. కులశేఖర ఆళ్వార్ :** కేరళ రాష్ట్రంలో పూర్వం చేరదేశపు రాజధానిగా ప్రసిద్దిగాంచిన వంజిక్కళం లో ధృతవ్రతుడనే చేరరాజు కుమారుడుగా జన్మించారు. ఇదే ఇప్పటి

తిరువాన్కూరు అని కొందరి అభిప్రాయం. క్రీ.శ. 767 లో ఫిబ్రవరి 15 - మార్చి 15 మధ్యకాలంలో పరాభవ నామ సంవత్సరం, మాఘమాసం సుద్ద ద్వాదశి పునర్వసు నక్షత్రం గురువారం నాడు ఈయన జన్మించారు.



**7. తిరుప్పాళ్వార్ :** శ్రీరంగం సమీపంలో ఉన్న ఉరయూరులో నిమ్నకులంలో జన్మించారు. ఈయననే మునివాహనుడు, కవియోగి అని వ్యవహరిస్తారు. క్రీ.శ. 781లో నవంబరు 15, డిశంబర్ 15 మధ్యకాలంలో దుర్మతి నామ సంవత్సరం కార్తీకమాసం కృష్ణపక్షం విధియ నాడు, రోహిణీ నక్షత్రం బుధవారం శ్రీవత్సాంశలో జన్మించారు.



**8. తిరుమంగై ఆళ్వార్ :**

తంజావూరు జిల్లా తిరుక్కుయార్‌లో కళ్లర్‌కులంలో జననం. క్రీ.శ. 776 నవంబరు 15, డిశంబర్ 15 మధ్య నలనామ సంవత్సరం కార్తీకమాసం శుక్లపక్షం పౌర్ణమినాడు కృత్తిక నక్షత్రం గురువారం నాడు కార్ముకాంశంలో పుట్టారు.



**9. పెరియాళ్వార్ :** శ్రీ విల్లిపుత్తూరులో క్రీ.శ.785 జూన్ 15, జూలై 15 తేదీల మధ్య క్రోధన నామసంవత్సరం జ్యేష్టమాసం శుక్లపక్షం ఏకాదశి, స్వాతి నక్షత్ర యుక్త ఆదివారం నాడు గరుత్మంతుని అంశంలో జన్మించినట్లు భక్తుల విశ్వాసం. ఈయనే విష్ణుచిత్తుడిగా ప్రసిద్ధుడు. ఆముక్తమాల్యద కావ్యానికి విష్ణుచిత్తీయమని నామాంతరం ఉంది.

**10. ఆండాళ్:** కోద్రై, చూడికొదుత్తనాచ్చియార్, రంగనాయగి అని వ్యవహరించబడేది. గోదాదేవిగా తెలుగువారికి సుపరిచితురాలు. అముక్తమాల్యద కావ్యనాయకి. ఆళ్వారులలో చోటు చేసుకున్న ఏకైక మహిళ. ధనుర్మాసంలో ఈమె రచించిన తిరుప్పావై 30 పాశురాలను రోజుకు ఒక్కటి చొప్పున పఠించి వ్యాఖ్యానించడం సాంప్రదాయం. పెరియాళ్వార్‌కు తులసివనంలో లభ్యమైన ఈమె భూదేవి అంశలో

ప్రభవించినట్లు ప్రతీతి. నలనామ సంవత్సరం ఆషాఢమాసం శుక్లపక్షం చతుర్థి పుబ్బా నక్షత్రం, మంగళవారం (క్రీ.శ. 836 జూలై 15, ఆగస్టు 15 తారీఖుల మధ్యకాలంలో) జన్మించారు.




**11. నమ్మాళ్వార్ :** ఆళ్వారులలో ప్రధాన స్థానం పొందినవారు. శఠగోపురం, శఠారి, వకుళాభరణుతని పలునామాలలో వ్యవహరించబడినవారు. తిరునల్వేలి జిల్లా ఆళ్వార్ తిరునగరిలో శూద్రదంపతులకు జన్మించారు. (క్రీ.శ. 798 మే 15, జూన్ 15 మధ్య బహుధాన్య నామ సంవత్సరం, వైశాఖ మాసం, పౌర్ణమి తిథి, విశాఖ నక్షత్రయుక్త శుక్రవారం నాడు విష్ణువు యొక్క సైన్యాధిపతి విష్వక్సేనుని అంశలో నమ్మాళ్వార్ జన్మించినట్లు వైష్ణవుల సంపూర్ణవిశ్వాసం.

**12. మధురకవి ఆళ్వార్ :** ఆళ్వారులలో చివరివారు. ఇతర ఆళ్వారులందరూ విష్ణువును కొలిచి తరిస్తే ఆ దైవాన్ని చేరుకొనే గమ్యం చూపే ఆచార్యుని సేవించి, కొలిచి తరించినవారు. నమ్మాళ్వార్ పేరునే సర్వస్వంగా భావించి ముక్తిపొందిన ధన్యజీవి. తిరునల్వేలి జిల్లా తిరుక్కోళూర్ గ్రామంలో క్రీ.శ. 797 ఏప్రిల్ 15, మే 15 తేదీల మధ్య ఈశ్వరనామ సంవత్సరం, చైత్రమాసం, శుక్లపక్షం, చతుర్ధతిథి, చిత్తా నక్షత్రం, శుక్రవారం, కుముదు గణేశాంశలో జన్మించారు.









## దేవస్థానాన్ని సందర్శించిన నారాయణతీర్థుల వారు :



సుప్రసిద్ధులు సుప్రసిద్ధ శ్రీ కృష్ణలీలాతరంగిణి కర్త శ్రీ నారాయణ తీర్థుల వారు సింగరకొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించి నట్లుగా చరిత్ర చెబుతున్నది. ఇంతటి మహాపండితుడు దక్షిణ దేశయాత్ర చేస్తూ ప్రయాగ, పూరీజగన్నాథు, మధుర వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకొంటూ వస్తూ సింగరకొండలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి క్షేత్రాన్ని కూడా దర్శించుకున్నారు. వీరికి అప్పుడు పరిణామశూల అనే వ్యాధితో బాధపడుతున్నం దువలన అద్దంకి గ్రామములోనే ఉంటూ ప్రతిరోజూ శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని అనునిత్యం పూజించటం వలన వారు ఆ వ్యాధినుండి బయటపడ్డారు. ఆ సందర్భంలోనే వీరు శ్రీకృష్ణ లీలాతరంగిణి రచించారని నేటికీ ఇచ్చట చెప్పుకుంటారు. శ్రీకృష్ణలీలాతరంగాలు అద్దంకి సీమవాసుల తరంగాలుగా కూడా ప్రసిద్ధిచెందాయి.

## కొండపై పురాతన సమాధులు

2001 సంవత్సరంలో సింగరకొండ సమీపంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల వద్ద మట్టిని త్రవ్వుతుండగా కొన్ని పురాతన రాతి సమాధులు బయల్పడ్డాయి. ఈ సమాధులన్నీ ఉత్తర దక్షణాలుగా నిర్మించబడినవి. అన్ని సమాధులు సమాంతరంగా ఒకే వరుసలో నిర్మించబడ్డాయి. ఒక్కొక్క సమాధిలో 6 అడుగులు పొడవు 3 అడుగులు వెడల్పు 5 అంగుళములు మందము కలిగిన నాపరాళ్ళతో నిర్మించారు. ఒక్కొక్క సమాధికి 3,4 రాళ్లు ఉపయోగించబడ్డాయి. సమాధికి సమాధికి మధ్య 20 అడుగుల ఖాళీ ఉన్నది.

పురావస్తు శాఖవారు పరిశీలించి ఇవి క్రీ.పూర్వము 1000 సంవత్సరాల క్రితం నిర్మించినట్లు తెలిపారు. ఆనాడు ఈ ప్రాంతం అరణ్య ప్రాంతంగా వుండి వుండవచ్చునని

అద్దంకి కొండ వద్ద సమాదులు బయట పడిన ప్రదేశము



ఇచ్చట గిరిజనులు ఆధిపత్యపోరు కొరకు జరిపిన పోరాటంలో చనిపోయినవారి సమాధులుగా నిర్ధారించారు. కొన్ని సమాధులలో రెండేసి కళేబరాలు ఉన్నాయి. వాటిని గూర్చి నాగార్జున యూనివర్శిటీ చారిత్రక ఆచార్యుల వారు యిటువంటి సమాధులు దక్షిణభారతదేశంలో ఎక్కడాలేవనియు ఒకే సమాధిలో రెండు కళేబరాలుండటం చరిత్ర కందని వ్యవహారంగా తెల్పి, ఇంకా వీటిని గూర్చి ఎంతో పరిశోధించవలసిన అవసరమున్నదని తెలియజేశారు.

3000 సంవత్సరాల నాటి యీ సమాధులలో కళేబరానికి తలవైపు ఎర్రమట్టితో తయారుచేసిన మట్టి పిడత దానిపై మూకుడు దానిలో చేపలు వేసినట్లుగా చేపముళ్ళు, జొన్నలు, సజ్జలు వున్నట్లు ఆనవాళ్లు ఉన్నాయి. వాటిని బట్టి ఆనాటి గిరిజనులు యొక్క ఆచారపుటలవాట్లు, వారి సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తున్నది. జొన్నలు, సజ్జలు ఉండటం వలన ఆనాటి వారి పంటలు గురించి కూడా తెలుసుకోవచ్చు. కొన్ని సమాధులలో మట్టి దీపాలు కలవు. ఇవి పొడవుగా కూజాకారంలో ఉన్నాయి. వీటిని బట్టి పురావస్తు శాఖవారు ఈ ప్రాంతంలోని వాసయోగ్యమైన గ్రామం వుండి వుండవచ్చునని రెండు గిరిజన తెగలు మధ్య జరిగిన పోరులో చనిపోయిన వారి కొరకు నిర్మించిన సమాదులని తెలియుచున్నది. ('అద్దంకి చరిత్ర' ఆధారంగా)

# ఆలయ వేళలు - అర్చనలు



శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి
ఉత్సవ విగ్రహాలు

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ద్వారాలు ప్రతిరోజూ ఉదయం గం. 6-30 నుండి రాత్రి 6-30 వరకు తెరవబడి ఉంటాయి. పాంచరాత్రాగమ సంప్రదాయ పద్ధతిలో స్వామి వార్లకు పూజాదికాలు నిర్వహించబడుతున్నాయి.

**అర్చనలు :**

ఉ॥ గం.6-30 నుండి ఉ. గం. 7-30 వరకూ - సాలగ్రామ అభిషేకం, మంత్రపుష్పం, అర్చన జరుగును.

ఉ॥ గం. 7-30 నుండి ఉ. గం. 8-30 ని.ల వరకూ శాశ్వత కుంకుమార్చన - సర్వదర్శనం, పూజలు

మ॥ గం. 1-00 కు మహానివేదన



**టిక్కెట్లు వివరాలు :**

అర్చన : రూ. 5

అష్టోత్రం : రూ. 10

సహస్రనామం : రూ. 20

ప్రసాదం :

లడ్డూ ప్రసాదం : రూ. 5

డ్రైఫ్రూడ్స్ కలకండ : రూ. 5

**శాశ్వత కుంకుమార్చన పథకం :** ఈ పథకం క్రింద దాతలు రూ. 516/- చెల్లించి దాత పేరుతో ప్రతి సంవత్సరం దాత కోరిన ఒక రోజు కుంకుమార్చనలు జరిపిస్తారు. దాతకు ప్రసాదం, కుంకుమ, పటికబెల్లం పోస్టు ద్వారా పంపబడును.

**ఉత్సవాలు :**

**ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి :** స్వామి వారికి 4 రోజులు తిరుణాల ఉత్సవాలు జరుగును.

**దసరా ఉత్సవాలు :** మూల నక్షత్రం నుండి విజయదశమి వరకూ శ్రీ స్వామి వారికి పూజలు, అద్దంకి పురవీధులలో గ్రామోత్సవం జరుగును.

**గోదాదేవి కళ్యాణం :** భోగి పండుగ రోజున గోదాదేవి కళ్యాణం జరుగును.

**తెప్పోత్సవం :** కనుమ పండుగ రోజున స్వామి వారికి భవనాశి చెరువులో తెప్పోత్సవం జరుగును. అనంతరం ఉత్సవ మూర్తులకు అద్దంకిలో గ్రామోత్సవం జరుగును.

**శాంతి కళ్యాణం :** జ్యేష్ఠ శుద్ధ పంచమి రోజున స్వామి వారికి శాంతి కళ్యాణం జరుగును.

**తిరుప్పావై కార్యక్రమం :** ధనుర్ మాసం 30 రోజులు ప్రత్యేక పూజలు తిరుప్పావై కార్యక్రమం జరుగును.

**నృసింహ జయంతి :** ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ చతుర్ధశి రోజున నృసింహ జయంతి ఉత్సవం స్వామి వారికి ప్రత్యేక పూజలు జరుగును. ఏకాహం, భజన, రామనామ సంకీర్తన వంటి ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయి.

పూర్వం శ్రీ అగస్త్య మహాముని సమీపంలోని గుండికా నది (గుండ్లకమ్మ)లో స్నానమాచరించి ఆ నదీ తీరంలో ఉన్న సంగమేశ్వరాలయంలో ఈశ్వరుని దర్శించి గుహ మార్గంలో కొండపైకి చేరి అక్కడ తపస్సు నాచరించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం పొందేవారని పెద్దలు చెపుతారు.

భక్తులు మొదట క్షేత్రపాలకుడైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించి పూజిస్తారు. అందువలన భక్తులకు కోరిన కోర్కెలు నెరవేరడం, సంతానప్రాప్తి కలుగడం, దుష్ట గ్రహాలు వీడిపోతాయని భక్తులు నమ్మకం.

## ఆలయానికి ఆదాయ వనరులు

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి 29-74 ఎకరాల మాగాణి, 24 ఎకరాల మెట్ట భూములు ఉన్నాయి. వీటి కౌలు ద్వారా ప్రతి యేటా ఆలయానికి ఆదాయం వస్తూ ఉండేది. 109/1లో చక్రాయపాలెం గ్రామములోని 9.41 ఎకరాల మెట్ట భూమిని దేవస్థానం వారు బహిరంగ వేలం ద్వారా విక్రయించారు. ఆ వచ్చిన డబ్బును బ్యాంకులో ఫిక్సడ్ డిపాజిట్ వేశారు. ఈ భూముల ద్వారా ఆలయానికి ఏటా 50 వేల రూపాయల ఆదాయం వస్తుంది. భక్తులు వేసే కానుకల హుండీ ద్వారా సుమారు 3,20,000 రూపాయల ఆదాయం, వివిధ వేలం పాటల ద్వారా 70,000 రూపాయల ఆదాయం, తిరునాళ్ళ ఉత్సవాల ద్వారా 1,10,000 రూపాయల ఆదాయం వస్తుంది. ఏడాదికి 9 లక్షల

వార్షికాదాయం కలిగిన ఈ దేవస్థానం దేవాదాయ శాఖ ఉప కమీషన్ గుంటూరు వారి ఆధీనంలో ఉంది.

**ఆలయ అభివృద్ధి:**

దేవస్థానం గర్భాలయంలో సుమారు లక్ష రూపాయల వ్యయంతో మేకపాటి రాజగోపాలరెడ్డి గ్రానైట్ రాయిని పరిపించారు. మంచినీటి సదుపాయం ఉంది. దేవస్థానం, దాతల సహకారంతో సుమారు రూ. 15 లక్షల వ్యయంతో భక్తుల విశ్రాంతి శాలను నిర్మించనున్నారు. కొండపై వాహనాల పార్కింగ్




ఏర్పాటుకు 10 లక్షల రూపాయల వ్యయంతో జిల్లా పరిషత్ కు ప్రతిపాదనలు పంపించారు. శాసనసభ్యుల సహకారంతో 10 లక్షల రూపాయల వ్యయంతో మంచినీటి ట్యాంక్ నిర్మాణం జరిగినది. దాతలు, దేవస్థానం సహకారంతో తులసికోటను పెంచనున్నారు.

**ఆభరణాలు :**

ఏపి ట్రాన్స్‌కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గోలి భార్గవ శ్రీనివాసరావు, ఝాన్సీ దంపతులు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ఇత్తడి కిరీటం, మకర తోరణంతో కలిపి ఇతర ఆభరణాలను 24.02.200వ తేదీన శాస్త్రోక్తంగా సమర్పించారు. ఒంగోలుకు చెందిన ఎస్.ఎల్.ఎన్. ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్టనర్ కె. ప్రసాదరావు దంపతులు శ్రీ స్వామివారికి వెండి శఠగోపురం, హారతి పళ్ళెం, తీర్థం గిన్నె మొదలగు వస్తువులను సమర్పించారు. వీరు ఇంకా దేవస్థానం పునరుద్ధరణకు ఆర్థిక సహాయం చేశారు. స్వామి వారికి ఇంకా వెండి కిరీటం, మకరతోరణం, సర్వఆభరణాలు, వక్షస్థలం తదితర వస్తువులు ఉన్నాయి. వ్యాపార వేత్త కొల్లా అశోక్ శ్రీ స్వామివారికి బంగారు నామం మీసం సమర్పించారు.

## వన సంరక్షణ :



దేవస్థానం పైకి వెళ్ళే ఘాట్‌రోడ్డుకి ఇరువైపులా దాతల సహకారంతో ఆలయం మేనేజర్ దామా నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధతో 200 మొక్కలను నాటించారు. మొక్కల సంరక్షణ కొరకు ట్రీ గార్డులను కూడా ఏర్పాటు చేసి ప్రతి రోజు ట్యాంకర్ల ద్వారా నీరు పెడుతున్నారు. అదే విధంగా మెట్ల మార్గంలో 20 మొక్కలు నాటించారు. వీటిలో వేప, నేరేడు, గానుగ తదితర మొక్కలు ఉన్నాయి. ఇంకా మూడు సంవత్సరాలలో ఈ చెట్లు పెద్దవై ఆలయానికి మరింత శోభనిస్తాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు ఛైర్మన్లుగా నర్రా సుబ్బారావు వారి కుమారుడు నర్రా శ్రీనివాసబాబు, కరి పరమేష్‌లు పనిచేశారు. వీరి హయాంలో దేవస్థానంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి.

## జరగవలసిన కార్యక్రమాలు :

దేవస్థానములో ఇంకా అనేక నిర్మాణ కార్యక్రమాలు చేపట్టవలసి ఉన్నది. దేవస్థానమునకు తూర్పున మండపము నిర్మాణము మరియు దేవాలయమునకు ఎనామిల్ పెయింట్స్ వేయించుట. అతిథి గృహములు, స్టోర్ రూములను దాతల సహకారంతో నిర్మించేందుకు అధికారులు కృషిచేస్తున్నారు.



**నర్రా శ్రీనివాసరావు**
మాజీ ఛైర్మన్



**కరి పరమేష్**
మాజీ ఛైర్మన్



**దామా నాగేశ్వరరావు**
మాజీ మేనేజర్



**యన్.టి. రాంకుమార్**
మాజీ మేనేజర్




**పి. నాగిరెడ్డి**

మేనేజర్



**పి.వి. రమణారావు**

సీనియర్ అసిస్టెంట్



**బి. నరసింహాచార్యులు**

అర్చకులు



**కె. సుబ్బాచార్యులు**

పరిచారిక



**సి.హెచ్. శివనాగేశ్వరరావు**

అటెండర్



**కనుమ పండుగ రోజున భవనాసిలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి తెప్పోత్సవము**

# ఉచిత ప్రసాద పంపిణీ విరాళములు

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందు ప్రతిరోజు ఉచిత ప్రసాద పంపిణీ చేయుటకు ప్రతిపాదించబడినది. ఈ పథకమునకు ఇవ్వబడు విరాళములు ఫిక్సడ్ డిపాజిట్లలో వుంచబడవు. చెల్లించిన విరాళములు మొత్తముతో ప్రసాదము తయారు చేయించి పంపిణీ చేయబడును. తిరిగి ప్రసాదము పంపిణీ చేయించదలచినచో మరల విరాళము ఇవ్వవలసియున్నది.

**ఉచిత ప్రసాద పంపిణీ విరాళములు**

పులిహోర – 1 కేజి, రు. 96/–లు, దద్దోజనం – 1కేజి రు. 109/–, పొంగలి – 1 కేజి రు. 128/–లు, శాశ్వత విరాళమైనట్లయితే పులిహోర – 1 కేజి రు. 2880/–లు, దద్దోజనం – 1 కేజి రు. 3270/–లు, పొంగలి – 1కేజి రు. 3840/–లు.

**ప్రసాదము దాతకు ఇవ్వబడు సౌకర్యములు :**

ప్రసాదము దాత కోరిన రోజున భక్తులకు పంపిణీ చేయబడును. దాత పేరు ప్రసాదము పంపిణీ రోజున బోర్డుపై వ్రాయబడును. దాతకు పంపిణీ రోజున ఉచిత దర్శనము కల్పించబడును. దాత హాజరు కానిచో వారికి స్వామి వారి కుంకుమ, పటికబెల్లము పోస్టుద్వారా పంపబడును.

డబ్బు చెల్లించువారు తమ పూర్తి చిరునామా (పిన్‌కోడ్, ఫోన్ నెంబరుతో) గోత్రము, దంపతుల పేర్లు, ఏ పథకమునకు డబ్బు పంపుచున్న వివరములతో పై దేవస్థానము పేర స్టేట్‌బ్యాంక్ ఆఫ్ఇండియా, ఆంధ్రాబ్యాంక్ అద్దంకి శాఖలలో చెల్లునట్లుగా డి.డి.లను పై దేవస్థానమునకు పంపప్రార్ధన.






**శ్రీ లక్ష్మినరసింహాస్వామి వారి ఆలయమునకు తూర్పుగా బ్రహ్మస్వరూపమైన మర్రిచెట్టు ఏళ్ళ తరబడి భక్తులచే పూజలందుకుంటున్నది. ఆలయమునకు వచ్చే సంతానం లేని మహిళలు వారి చీర కొంగును చింపి ఈ చెట్టుకు ఊయల కట్టి అందులో రాయిని వేసి ఊయలగా ఊపి చెట్టు చుట్టూ ప్రధక్షణలు చేసినట్లుయితే తప్పక సంతానం కలుగుతుందని నమ్మకం.**

---

## సంగమేశ్వరాలయం



గోపాలపురం సమీపంలోని గుండ్లకమ్మ నది ఒడ్డున ఉన్న సంగమేశ్వరాలయం ఉన్నది. పూర్వం ఋషులు గుండికా నదిలో (గుండ్లకమ్మ) స్నానము చేసి సంగమేశ్వరాలయము నుండి స్వరంగ మార్గం ద్వారా కొండపై గల శ్రీ లక్ష్మి నరసింహ స్వాముల వారి ఆలయమునకు చేరేడివారని ప్రతీకి.

# హనుమాన్ చాలీసా



**1. జయ హనుమాన జ్ఞానగుణసాగర**
**జయ కపీశ తిహు లోక వుజాగర**

జ్ఞాన గుణ సాగరుడైన ఓ హనుమంతా ! నీకు జయమగు గాక ! త్రిలోకములను ప్రకాశింప జేయు నో కపీశా ! నీకు జయమగుగాక !

**2. రామదూత అతులిక బలధామా**
**అంజనీపుత్ర పవనసుత నామా**

రామదూతా ! సాటిలేని బలమును ఉనికిపట్టయిన వాడా ! అంజనీ సుతా ! పవనసుతుడను పేరు కలవాడా !

**3. మహావీర విక్రమ బజరంగీ**
**కుమతి నివార సుమతికే సంగీ**

మహావీరా ! విక్రమస్వరూపా ! వజ్రమువంటి శరీరము కలవాడా ! చెడ్డబుద్ధిని బోగొట్టువాడా ! మంచి బుద్ధిగలవారికి తోడ్పడువాడా!

**4. కంచనవరణ విరాజ సువేశా**
**కాననకుండల కుంచిత కేశా**

బంగారమువంటి శరీరచ్ఛాయ గలవాడా ! మంచి వేషముతో నొప్పెడువాడా ! కర్ణములకు గుండలములు ధరించినవాడా! జుట్టుము డివైచుకొనినవాడా!

**5. హాథ వజ్ర అరు ధ్వజా విరాజై**
**కంథే మూంజ జనేవూ ఛాజై**

చేతిలో వజ్రమును, ధ్వజమును విరాజి ల్లువాడా! స్కంధమనందు ముంజను, జందెమును గలిగినవాడా !

**6. శంకరసువని కేసరీనందన**
**తేజప్రతాప మహాజగవందన**

శంకరునకు పుత్రుడా ! (శి వీర్యమున బుట్టినవాడు) కేసరి (అంజనకు భర్త÷ తనయా ! గొప్ప తేజ్ఞ ప్రతాపములు గలవాడా! సమస్త జగములచే నమస్కరింపబడువాడా!

**7. విద్యావాన గుణీ అతి చాతుర**
**రామకాజ కరివేకో ఆతుర**

విద్యాంసుడా ! కల్యాణగుణములు కలవాడా! మిక్కిలి చతురత్వము కల వాడా ! రామ కార్యమును నెరవేర్చు టకు ఆతురతపడువాడా!

**8. ప్రభుచరిత్ర సునివేకో రసియా**
**రామ లఖన సీతా మన బసియా**

శ్రీరామ ప్రభువు చరిత్రమును వినురసికుడా ! సీతా రామలక్ష్మణు లను మనస్సున ధరించిన వాడా!



**9. సూక్ష్మ రూప ధరి సియహిం దిఖావా**
**వికటరూప ధరి లంక జరావా**

సూక్ష్మ రూపమును ధరించి సీతకు గానుబడితివి వికట రూపమును ధరించి లంకనుగాల్చివేసితివి

**10. భీమరూప ధరి అసుర సంహారే**
**రామచంద్రకే కాజ సువారే**

భయంకర రూపమును ధరించి అసురులను సంహరించితివి రామచం ద్రుని కార్యమును నెఱవేర్చితివి.

**11. లాయ సజీవన లఖన జియాయే**
**శ్రీ రఘువీర హరఖి వుర లాయే**

సంజీవని దీసికొనివచ్చి లక్ష్మణుని బ్రతికించితివి దానికి శ్రీరాముడు సంతసించి హృదయమును హత్తుకొనెను.

**12. రఘుపతి కీన్హీ బహుత బడాయీ**
**కహా భరతసమ తుమ ప్రియ భాయీ**

శ్రీరామచంద్రమూర్తి నిన్ను గొప్పగా బొగడి "సోదరా! నీవు నాకు భరతునితో సహానమైన వాడ" వని పలికెను.

**13. సహసవదన తుమ్హరో యశ గావై**
**అసకహి శ్రీపతి కంఠ లగావై**

వేయినోళ్ల నీయశమును గానముచేసి శ్రీరాముడు నిన్ను గౌగిలించుకొనెను.

**14. సనకాదిక బ్రహ్మాది మునీశా**
**నారధ శారద సహిత అహీశా**

**15. యమ కుబేర దిగపాల జహాఁతే**
**కవి కోవిద కహి సకై కహాఁతే**

సనకాది దేవర్షులు, బ్రహ్మాది దేవతలు, మునీశ్వరులు, నారదుడు, సరస్వతి, ఆదిశేషువు, యమ, కుబేరాది దిక్పాలకులు, కవుల, పండితులు మొదలయినవారు నీ యశోగానమును నేమిచేగల్గుదురు ?

**16. తుమ వుపకార సుగ్రీవ హింకీన్హా**
**రామ మిలాయ రాజపద దీన్హా**

నీవు సుగ్రీవున కుపకార మొనర్చితివి. రామునితో నాతనికి సఖ్యము కావింపజేసి రాజ్యపద మిప్పించితివి.

**17. తుమ్హరో మంత్ర విభీషణ మానా**
**లంకేశ్వర భయే సబ జగ జానా**

నీ ఆలోచనమును విభీషనుడంగీకరించి లంకకు రాజైన సంగతి లోకమంతకును దెలిసినదియే.

**18. యుగ సహస్ర యోజన పరభానూ**
**లీల్యో తాహి మధురఫల జానూ**

రెండువేల ఆమడల దూరమున నన్ను సూర్యుని మధురఫలముగా భావించి లీలగా గ్రహించితివి.

**19. ప్రభుముద్రికా మేలి ముఖ మాహీం**
**జలధి లాంఘి గయే అచరజ నాహీం**

శ్రీరామముద్రికను నోటనుంచుకొని సముద్రమును లంఘించితి వనుటలో నాశ్చర్యమేమున్నది?

**20. దుర్గమ కాజ జగతకే జేతే**
**సుగమ అనుగ్రహ తుమ్హరే తేతే**

జగమునందు దుర్గమమగు కార్యమేది కలదో అది నీ యనుగ్రహమున సుగమము కాగలదు.

**21. రామదుఆరే తుమ రఖవారే**
**హోత న ఆజ్ఞా బిను పైఠారే**

నీవు రామద్వారమును గాచువాడవు. నీ యాజ్ఞలేక లోనికి వెళ్ళుటకు వీలులేదు.

**22. సబ సుఖ లహై తుమ్హారీ శరనా**
**తుమ రక్షక కహూకో డరనా**

నిన్ను శరణుమేడిన సమస్త సుఖము లును లభింపగలవు. నీవు రక్షకుండవుగా నుండిన నెవరికిని భయపడవలసిన పనిలేదు.

**23. ఆపన తేజ సమ్హారో ఆపై**
**తీనోం లోక హాంకతే కాంపై**

నీ తేజమును సంబాళించుకొ గలవాడవు నీవే. నీ వొక్క కేకవేసిన మూడు లోకములు వణకుగలవు.

**24. భూత పిశాచ నికట నహిం ఆవై**
**మహావీర జబ నామ సునావై**

మహావీరా! నీ నామమును విన్నచో భూతప్రేత పిశాచములు దగ్గరకు రాజాలవు.

**25. నాసై రోగ హరై సబ పీరా**
**జపత నిరంతర హనుమత వీరా**

నిరంతరము వీరహనుమానుని జపించినచో సమస్త రోగములు నశించును. సమస్త పీడలు తొలుగును.



**26. సంకట సే హనుమాన ఛుడావై**
**మన క్రమ వచన ధ్యాన జో లావై**

మనోవాక్కాయములచే నెవడు హనుమంతుని ధ్యానించునో వానినాతుడు సమస్త సంకటముల నుండి బయటపడవేయును.

**27. సబ పర రామరాయ సిరతాజా**
**తినకే కాజ సకల తుమ సాజా**

రాముడు రాజులందఱకు మకుటము వంటివారు. తాపసులందఱకు ప్రభువువంటి వాడు. ఆయన కార్యములన్నింటిని నీవు చక్కగా సవరించుచుందువు.

**28. ఔరా మనోరథ జో కోయి లావై**
**తాసు అమిత జీవన ఫల పావై**

ఎవ్వరేయే మనోరథము కలిగియున్నను వానికి జీవనఫలిత మమితముగ లభించును.

**29. చారోం యుగ పరతాప తుమ్హారా**
**హై పరసిద్ధి జగతి వుజియారా**

నీ ప్రతాపము నాలుగు యుగములలోను గలదనుట ప్రసిద్ధము. దానిచే జగత్తు ఉజ్జ్వలమైనది.

**30. సాధు సంతుకే తుమ రఖవారే**
**అసుర నికందన రామ దులారే**

సాధుసజ్జనులను నీవు రక్షించుచుందువు. అసురలను జంపి, రామునకు బ్రియుడవైతివి.

**31. అష్టసిద్ధి నవనిధికే దాత**
**అస వర దీన్హ జానకీమాతా**

అష్టసిద్ధులు, నవనిధుల నొసంగువాడవను వరమును జానకీదేవి యొసంగెను.

**32. రామరసాన తుమ్హరే పాసా**
**సాదర తుమ రఘుపతికే దాసా**

రామరసాయనము నీయొద్ద గలదు. నీవు రామచంద్రునకు శ్రద్ధాళువైన దాసుడవు.

**33. తుమ్హరే భజన రామకో భావై**
**జన్మ జన్మ కే దుఖ బిసరావై**

నిన్ను (మేము) భజించుట రామ చంద్రునకా నందదాయకము. జన్మ జన్మాంతర ద్ణుఖములను మరపింప జేయును.

**34. అంతకాల రఘుపతిపుర జాయీ**
**జహాంజన్మి హరిభక్త కహాయీ**

ఎచ్చట జన్మించినను హరిభక్తులని పిలుమబడుదురు శ్రీరాముని పురము నకు అంత్యకాలమున బోవుదురు.

**35. ఔర దేవతా చిత్త న ధరయీ**
**హనుమత సేయి సర్వసుఖకరయీ**

ఇంకొక దేవతను చిత్తమున ధరింపక హనుమంతుని సేవించిన సర్వసుఖముల నాతు డొనగూర్చును.

**36. సంకట హటై మిటై సబ పీరా**
**జో సుమిరై హనుమత బలవీరా**

బలవీరుడగు హనుమంతుని స్మరించిన సంకటములన్నియు తొలుగును. పీడలన్నియు నశించును.

**37. జైజైజై హనుమాన గొసాయీ**
**కృపా కరో గురుదేవ కీ నాయీ**

హనుమత్ప్రభువునకు జేజేలు.
శ్రీ గురుదేవునివలె గృపజూడుము.

**38. యహ శతవార పాఠ కర జోయీ**
**ఛూటహిబంది మహాసుఖహోయీ**


దీనిని నూఱుసార్లెవరు పఠనము చేయుదురో వారికి బంధములు వీడి మహాసుఖము కలుగును.

**39. జో యహ పఢై హనుమానచాలీసా**
**హోయ సిద్ధి సాఖీ గౌరీసా**

హనుమాన్ చాలీసా యను నీ స్తోత్రము నెవరు పఠించెదరో వారికి పార్వతీ పరమేశ్వరులసాక్షిగా సిద్ధి కలుగును.

**40. తులసీదాస సదా హరిచేరా**
**కీజై నాథ హృదయ మహం డేరా**

తులసీదాసు ఎల్లప్పుడు హరిదాసే. ఓ నాథా ! నీవు నాహృదయములో నుండుము.



# శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి కీర్తనలు



1 శ్రీలక్ష్మీ నరసింహుల బువ్వము
మేలగు వైభవము మునులకు - మే - సురులకు
మే - నరులకు - మేలగు వైభవము
చాలగ సేవించే వారికి - సౌభాగ్య ప్రదమూ ॥శ్రీ॥

2 అప్పడా ల్వడియంబులు చాలుగ
నేర్పుతో వడ్డించి - చాలుగ - నే - వడ్డించి
తప్పక దధిమధు ఘృత మిశ్రిత
మొప్ప మధుపర్కముంచి ॥శ్రీ॥

3 మేలైన యన్నము పప్పు - పాలుపాయసము - పప్పు
వాలుగా వడ్డించిరి వరుసను - వైభవ మలరగనూ ॥శ్రీ॥

4 భక్ష్య భోజ్య చోష్యంబులు, సువి
లక్షణముగ నునచి - సువి - ల
లక్షణముగ భక్తులు పాటలు బాడి
భక్షణ సేయగను ॥శ్రీ॥

5 సారములగు నానా విధముల కాయ
కూరలు వడ్డించి - కాయ కూరలు - వడ్డించి
పూరగాయ పెరుగు నెయ్యి - కోరినట్లుంచి ॥శ్రీ॥

1 మేలుకో సద్గుణజాల కృపాశీల
శ్రీలక్ష్మీ నరసింహ మేలుకో
పాలకడలి శయన - పాలాక్షనుత హేమ
చేల జగత్పాల మేలుకో ॥మే॥

2 వాగీశా ద్యమరులు - బాగుగ నిల్చిరి
భోగి భోగశయన మేలుకో
యోగ నిదుర మాని - రాగ రహిత నిగ
మాగమ వేద్యా మేలుకో ॥మే॥

3 ప్రహ్లాద నారద శ్రీ - పరాశరాదులు
పం క్తిగా నిలిచిరి మేలుకో
పరమ భాగవతుల - పరిపాలనము సేయ
పరమపురుష వేగ మేలుకో ॥మే॥

4 గంగాధరాదులు - ప్పొంగుచు శ్రీ శుభ
మంగళమనిపాడ - మేలుకో
శృంగారమగు దివ్య - సంగీతములు విని
సింగర గిరి హరి - శృంగార శేఖర మేలుకో ॥మే॥

5 దాసులందరు ద్వార - మాసించి యున్నారు
మీ సేవ దయసేయ మేలుకో
వాసుదేవ శ్రీ ని - వాస శ్రీ నరసింహ
దాస పోషక కృష్ణా - మేలుకో ॥మే॥

# రచయిత పరిచయ దృశ్యాలు



2004 లో ప్రకాశం జిల్లా టూరిస్టు గైడ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి పురంధ్రీశ్వరి



2005 లో సింగరకొండ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దేవస్థానం సిబ్బంది



సిని నటుడు కాంతారావు గారితో రచయిత కొండలరావు



వార్త ఛైర్మన్ గిరీష్ సంఘీతో రచయిత కొండలరావు



రచయిత కొండలరావును సన్మానిస్తున్న పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు




నాగభైరవచే వార్త జిల్లా ఉత్తమ విలేకరి అవార్డు అదుకుంటున్న రచయిత కొండలరావు




అన్న నల్లూరి వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న రచయిత కొండలరావు



2002లో అద్దంకి సీమ మాస పత్రిక ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న రచయిత కొండలరావు




గుండ్లకమ్మ పత్రిక మూడవ వార్షిక సంచికను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి పనబాకలక్ష్మి




గుండ్లకమ్మ పత్రిక ఆసక్తిగా చదువుతున్న ముఖ్యమంత్రి డా॥ వై.యస్. రాజశేఖరరెడ్డి



జిల్లా టెలికం అడ్వైజరికమిటి సమావేశంలో ప్రసంగిస్తున్న రచయిత కొండలరావు



సింగరకొండకు వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో రచయిత కొండలరావు